RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 163, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 23 - సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-



## బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతోంది

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై బుల్డోజర్లతో దాడులు చేస్తోందని, ఇది పూర్తిగా హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సెలవు దినాల్లో ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినా, ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మిగతా.. 2లో

కాంగ్రెస్ మనస్తత్వంతోనే

## ఈశాన్యానికి హాని

### అరుణాచల్‌పై ఎందుకు దృష్టి పెట్టాలి?

కాంగ్రెస్ లాంటి పార్టీలు..
ఇక్కడ కేవలం రెండు లోక్‌సభ సీట్లు మాత్రమే ఉన్నాయి

'సూర్యకిరణాలు ముందుగా పడే ప్రదేశం అరుణాచల్ ప్రదేశ్

వేగవంతమైన అభివృద్ధి కిరణాలు
ఇక్కడికి చేరుకోవడానికి చాలా దశాబ్దాలు పట్టింది

'2014లో నాకు దేశానికి సేవ చేసే అవకాశం కలిగినప్పుడు, దేశాన్ని కాంగ్రెస్ మనస్తత్వం నుండి విముక్తి చేయాలని నిర్ణయించుకున్నా



ఇటానగర్: 'సూర్యకిరణాలు ముందుగా పడే ప్రదేశం అరుణాచల్ ప్రదేశ్ అయినప్పటికీ, వేగవంతమైన అభివృద్ధి కిరణాలు ఇక్కడికి చేరుకోవడానికి చాలా దశాబ్దాలు పట్టింది. ఆ సమయంలో ఢిల్లీ నుంచి దేశాన్ని నడిపిన వారు అరుణాచల్ అభివృద్ధిని విస్మరించారు.

# 'స్థానిక' అడుగులు...!

## తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు!



➤బీసీ రిజర్వేషన్లపై కసరత్తు షురూ..

ఓటర్ల జాబితాలపై కులాలవారీగా మార్కింగ్

➤రెండు రోజుల్లో కులాల మార్కింగ్ పూర్తి

➤సీఎస్ నుంచి గ్రామ కార్యదర్శి వరకు ఏర్పాట్లలో నిమగ్నం

రిజర్వేషన్లు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బూత్‌లు తదితరాలపై సూచనలు

హైదరాబాద్: ఎంత వీలుంటే అంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే దిశలో వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నుంచి సానుకూల సంకేతాలు వెలువడిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి గ్రామ కార్యదర్శి వరకు అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఎన్నికల తేదీలను ప్రభుత్వం ఏ క్షణంలో ఖరారు చేసినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, ఈ మేరకు యుద్ధ ప్రాతిపదికన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సీఎస్ కె. రామకృష్ణారావు ఆదేశాలతో పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్లు, జెడ్పీ సీఈవోలు, డీపీవోలు, గ్రామ కార్యదర్శులందరూ తాము నిర్వహించాల్సిన బాధ్యతల్లో మునిగిపోయారు. ఒకట్రెండు రోజుల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో విడుదలవుతుందని, ఆ తర్వాత వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలుస్తోంది.

రెండు రోజుల్లో కులాల మార్కింగ్ పూర్తి

సీఎస్ ఆదివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రిజర్వేషన్ల ఖరారు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బూత్‌లు, ఇతర అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మరోవైపు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ సృజన ఆదేశించారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత మిగతా.. 2లో

సింగరేణి ఉద్యోగులకు దసరా బోనస్

## ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

### మొత్తంగా రూ. 819 కోట్లు విడుదల




71 వేల మంది శాశ్వత, కాంట్రాక్టు కార్మికులకు లబ్ధి

సంస్థ లాభాల్లో 34 శాతం వాటాగా బోనస్ చెల్లింపు

దీపావళికి కార్మికులకు మరో బోనస్ ఉంటుందన్న భట్టి విక్రమార్క

హైదరాబాద్: దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు భారీ శుభవార్త అందించింది. సంస్థకు వచ్చిన లాభాల్లో వాటాగా ప్రతి కార్మికుడికి రూ. 1,95,610 చొప్పున బోనస్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో సుమారు 71 వేల మంది కార్మికుల కుటుంబాల్లో పండగ శోభ ముందుగానే వచ్చినట్లయింది. మిగతా.. 2లో



ప్రతిపక్షాల విమర్శలపై

## అమిత్ షా స్పందన

- 4 శ్లాబుల స్థానంలో ఇకపై 5%, 18%తో రెండే శ్లాబులు
- కారు, టీవీ, నిత్యావసరాలు సహా అనేక వస్తువుల ధరల చౌక
- నమ్మకంపై ఆధారపడిన పన్నుల వ్యవస్థగా అభివర్ణించిన అమిత్ షా

## రూ. 50 వేల కోట్ల విలువైన భూములను రక్షించాం

హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయన్న కమిషనర్



హైదరాబాద్: హైడ్రా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి విడిపించామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని అన్నారు. ఆరు చెరువులకు పూర్తిస్థాయిలో పునరుజ్జీవం కల్పించామని మిగతా.. 2లో



## పన్నుల వ్యవస్థలో ఇదొక విప్లవాత్మక పరిణామం

అమరావతి: దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) శ్లాబులపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. జీఎస్టీలో చేపట్టిన క్రమబద్ధీకరణను ఆయన స్వాగతించారు. సరళమైన, న్యాయమైన పన్నుల వ్యవస్థను రూపొందించే దిశగా ఇది ఒక విప్లవాత్మక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కొత్త విధానం వల్ల వస్తువులు, సేవలు ప్రతి పౌరుడికి మరింత సులభంగా, అందుబాటు ధరల్లో లభించేందుకు మార్గం సుగమం అవుతుందని జగన్ పేర్కొన్నారు. "జీఎస్టీ పునర్నిర్మాణం సరళమైన, న్యాయమైన పన్ను వ్యవస్థ వైపు ఒక విప్లవాత్మక అడుగు. వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా, సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు ఎంతో తోడ్పడతాయి"

మిగతా.. 2లో

## తిరుమల శ్రీవారికి రూ.1.80 కోట్ల విలువైన కానుకలు



# ఏపీలో సరికొత్త డిజిటల్ శకం...




- ★ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో చంద్రబాబు కీలక ప్రసంగం
- ★విశాఖలో 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సును ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ★వాట్సాప్ ద్వారా 751 పౌరసేవలు అందిస్తున్నట్లు వెల్లడి
- ★సాంకేతికతతోనే ప్రజల జీవితాల్లో మార్పు సాధ్యమని స్పష్టీకరణ
- ★ఐబీఎం, టీసీఎస్‌లతో కలిసి ఏపీలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన
- ★సంజీవని ప్రాజెక్టును దేశవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఉందని వ్యాఖ్య

అమరావతి: సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకురావడమే లక్ష్యమని, డిజిటల్ పరివర్తన ద్వారానే ఇది సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలను ప్రజల మొబైల్ ఫోన్లకే చేర్చేలా రాష్ట్రంలో 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటికే 751 రకాల పౌర సేవలను అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. సోమవారం విశాఖపట్నంలో కేంద్ర ఐటీ, సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 'సివిల్ సర్వీసెస్ - డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అనే ప్రధాన ఇతివృత్తంతో రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐటీ, ఈ-గవర్నెన్స్‌పై దృష్టి సారించడం వల్ల పాలనలో గణనీయమైన మార్పులు వచ్చాయని, కమ్యూనికేషన్ రంగంలో వచ్చిన సంస్కరణలు ప్రజా జీవితంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని గుర్తుచేశారు. మిగతా.. 2లో

నా రీల్స్ చూడటం తగ్గించండి సారూ..

## ఢిల్లీ సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు



సొంత పార్టీపై దృష్టి పెట్టాలి

కేజ్రీవాల్ పంజాబ్ ప్రజలపై దృష్టి పెట్టాలి

ఆ రాష్ట్రంలో బాధితులను ఆయన ఎప్పుడూ పరామర్శించలేదు




ప్రాథమిక విద్యకు నష్టం కలిగించిన జీఓ 117, 85లను రద్దు చేశామన్న మంత్రి

'ప్రతి తరగతికి ఒక టీచర్' విధానం అమలుకు కొత్త జీఓలు తెచ్చామని వెల్లడి

'మన బడి - మన భవిష్యత్తు'తో మౌలిక వసతుల కల్పన అన్న లోకేశ్

బడి దూరంగా ఉంటే విద్యార్థులకు నెలకు రూ.600 రవాణా భత్యం ఇస్తున్నామన్న మంత్రి

అమరావతి: రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల ముందు 'నో అడ్మిషన్స్' బోర్డును చూడటమే తన లక్ష్యమని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఏడాది 100 పాఠశాలల్లో ఈ పరిస్థితిని సాధించామని, త్వరలోనే రాష్ట్రంలోని 42 వేల ప్రభుత్వ బడులను అదే స్థాయికి తీసుకెళ్తామని ఆయన మిగతా.. 2లో

# అమెరికాతో దౌత్యంలో కేంద్రం విఫలం

హైదరాబాద్: అమెరికాతో దౌత్య సంబంధాలను సమర్థంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాలోని కఠిన నిబంధనల వల్ల ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం వెళుతున్న మన దేశ విద్యార్థులు, యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మన దేశానికి చెందిన సుమారు 100 మంది ప్రముఖులు ఇతర దేశాల్లోని కంపెనీలకు సీఈఓలుగా పనిచేస్తున్నారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. వారి తెలివితేటలు, సేవలు మన దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ పరుస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా, విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు తిరిగి రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందు, మంత్రి పొన్నం ప్రభాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులతో పాటు, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు.

## సింగరేణి లాభాలకు ఎసరు..

# కార్మికుల వాటాను మళ్లిస్తున్నారు: హరీశ్

హైదరాబాద్: సింగరేణి కార్మికులకు చెల్లించే బోనస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని, కానీ చేతలు గడప కూడా దాటవనే విషయం మరోసారి రుజువైందని ఆయన ఎద్దేవా చేశారు. దసరా పండుగ వేళ కార్మికులకు తీపి కబురు చెప్పాల్సింది పోయి, చేదు వార్తతో వారిని తీవ్ర నిరాశకు గురిచేశారని సోమవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. సంస్థకు వచ్చిన మొత్తం లాభం రూ. 6,394 కోట్లు కాకుండా, కేవలం రూ. 2,360 కోట్ల నుంచి మాత్రమే బోనస్ లెక్కించడం దారుణమని హరీశ్‌రావు ఆరోపించారు. పెంచాల్సిన వాటాను తగ్గించి, శాతాలు పెంచి చూపడం ద్వారా కార్మికులను ప్రభుత్వం వంచిస్తోందని అన్నారు. గతేడాది కూడా ఇదే పద్ధతిలో 50% వాటాకు కోత విధించారని ఆయన గుర్తుచేశారు. కష్టపడి పనిచేసి సంస్థకు లాభాలు తెచ్చిపెట్టిన కార్మికుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం అడియాశలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ నికర లాభం నుంచి కార్మికులకు వాటా ఇచ్చామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం లాభంలో మూడో వంతు పక్కనపెట్టి మిగిలిన దానిలో వాటా ఇవ్వడం దుర్మార్గమని హరీశ్‌రావు విమర్శించారు. గతేడాది భవిష్యత్ ప్రణాళికల కోసం ఉంచినట్లు రూ. 2,283 కోట్లు ఏమయ్యాయో తెలియదని, ఇప్పుడు మరో రూ. 4,034 కోట్లు సింగరేణి సొమ్ముకు ఎసరు పెట్టారని ఆరోపించారు. కార్మికుల హక్కుగా రావాల్సిన వాటాను ఎవరి జేబుల్లోకి మళ్లిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించినట్లుగానే మొత్తం నికర లాభంపై 34 శాతం బోనస్‌ను ప్రకటించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, వారి తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

## పరకామణిపై సిట్..

# జగన్ నాటకాలకు దేవుడే శిక్ష వేశాడు

అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి విభాగంలో జరిగిన అవకతవకలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కేసును నీరుగార్చారని, అసలైన దొంగను అరెస్ట్ చేయకుండా కేవలం 41ఏ నోటీసులు ఇచ్చి వదిలేశారని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ ప్రాంగణంలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన లోకేశ్.. జగన్ బృందం దేవుడి దగ్గర నాటకాలు ఆడటం వల్లే, ఆ దేవుడే వారికి తగిన శిక్ష వేశాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కేసులో మరిన్ని వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని, తిరుపతి కల్తీ నెయ్యి వ్యవహారంలోనూ కీలక ఆధారాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజా-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో అభివృద్ధి పనులు చేపడుతుంటే, వాటిని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని లోకేశ్ విమర్శించారు. సామాన్యులకు వేగంగా, మెరుగైన సేవలు అందించేందుకే వైద్య కళాశాలలు, విమానాశ్రయాలు, రోడ్ల నిర్మాణంలో పీపీపీ విధానాన్ని అనుసరిస్తున్నామని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏ పనీ చేయని జగన్, ఇప్పుడు తాము చేస్తుంటే అడ్డుకోవడం సరికాదన్నారు. తన అనుచరులకు ఇచ్చిన కాంట్రాక్టులు చేజారిపోతున్నాయనే కడుపుమంటతోనే జగన్ ఇలా ప్రవర్తిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అక్టోబరు నుంచి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు. జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటర్ అందుబాటులోకి వస్తుందని, తాత్కాలికంగా దాని కార్యకలాపాలను విట్ యూనివర్సిటీ నుంచి నిర్వహిస్తామని తెలిపారు.

# పాలస్తీనా దేశం అనేదే ఉండదు

## తేల్చిచెప్పిన ఇజ్రాయెల్

ఇజ్రాయెల్: పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రభుత్వం సంచలన ప్రకటన చేసింది. జోర్డాన్ నదికి పశ్చిమ ప్రాంతంలో పాలస్తీనా దేశం అనేదే ఉండబోదని తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా వెల్లడించింది. పాలస్తీనా దేశ ఏర్పాటుకు అంతర్జాతీయంగా మద్దతు పెరుగుతున్న తరుణంలో ఇజ్రాయెల్ ఈ ప్రకటన చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన మారణహోమం తర్వాత, తమ దేశం మధ్యలో బలవంతంగా ఒక ఉగ్రవాద రాజ్యాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాలను ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వబోమని నెతన్యాహు ప్రభుత్వం స్పష్టం చేసింది. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న దేశాలకు ఇది తమ నుంచి స్పష్టమైన సందేశం అని పేర్కొంది. ఈ నెలాఖరులో జరగనున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు నెతన్యాహు అమెరికా వెళ్లనున్నారు. ఈ పర్యటన నుంచి తిరిగి వచ్చాక దీనిపై పూర్తిస్థాయిలో స్పందిస్తామని, కీలక ప్రకటన ఉంటుందని ప్రధాని కార్యాలయం తెలిపింది. ఆసక్తికరంగా, ఈ పర్యటన సందర్భంగా వైట్‌హౌస్‌కు రావాల్సిందిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి నెతన్యాహుకు ఫోన్ కాల్ ద్వారా ఆహ్వానం అందింది. మరోవైపు, ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనా దేశ ఏర్పాటుకు మద్దతుగా తీర్మానం ప్రవేశపెట్టేందుకు పలు దేశాలు ప్రయత్నిస్తున్న సమయంలో ఇజ్రాయెల్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తున్నట్టు బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా ఇప్పటికే బాహాటంగా ప్రకటించాయి. గత ఏడాది అక్టోబర్‌లో హమాస్ జరిపిన దాడిలో అనేక మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోగా, 250 మందిని బందీలుగా తీసుకెళ్లారు. అప్పటి నుంచి హమాస్‌ను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ గాజాపై భీకర దాడులు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.

# వంద ఎలుకలు తిన్న పిల్లితో మోదీ చర్యలు

అమరావతి: కేంద్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ తీరు "వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా ఉంది" అని ఘాటుగా విమర్శించారు. ఇన్నాళ్లు పన్నుల భారంతో సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, ఇప్పుడు సంస్కరణల పేరుతో కంటితుడుపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, గత 8 ఏళ్లలో మోదీ ప్రభుత్వం 'గబ్బర్ సింగ్ ట్యాక్స్' రూపంలో ప్రజల నుంచి ఏకంగా రూ.55.44 లక్షల కోట్లు వసూలు చేసిందని ఆరోపించారు. ఇప్పుడు 2.%ూ% సంస్కరణల ముసుగులో కేవలం రూ.2.5 లక్షల కోట్ల మేరకే ఉపశమనం కల్పిస్తోందని అన్నారు. "జీఎస్టీతో దోచింది కొండంత అయితే, ఇప్పుడు ఇస్తున్న తగ్గింపు గోరంత మాత్రమే" అని ఆమె విమర్శించారు. జీఎస్టీ పేరుతో ప్రజలకు లోతైన గాయం చేసి, ఇప్పుడు దానికి ఆయింట్‌మెంట్ రాయాలని బీజేపీ ప్రయత్నిస్తోందని షర్మిల వ్యాఖ్యానించారు. బీజేపీవి 'బ్యాండ్-ఎయిడ్ రాజకీయాలు' అని, వీటిని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరని ఆమె స్పష్టం చేశారు. ప్రధాని మోదీ ఇప్పుడు నవశకం, ఆత్మనిర్భరత వంటి మాటలు మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉందని అన్నారు. జీఎస్టీ విషయంలో మోదీవి జిత్తులమారి వేషాలని దుయ్యబట్టిన షర్మిల, ఈ తాజా సంస్కరణలు కేవలం బీజేపీ చేసిన ఆర్థిక గాయాలను కప్పిపుచ్చుకునేందుకేనని విమర్శించారు. సామాన్యులను గుల్ల చేసి, ఇప్పుడు ఉపశమనం కల్పిస్తున్నట్లు మాట్లాడటం మోసపూరితమని ఆమె పేర్కొన్నారు.

# బీహార్ ఎన్నికల ప్రచారంలోకి ప్రియాంక గాంధీ...

# ఎన్డీయే అడ్డా నుంచే ప్రచార శంఖారావం

ఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమరానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. ఆ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా 26న తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. అధికార ఎన్డీయే కూటమికి కంచుకోటగా భావించే చంపారన్‌లోని మోతిహారిలో భారీ ర్యాలీతో ఆమె ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ ఏడాది చివర్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రియాంక నిర్వహించనున్న తొలి ర్యాలీ ఇదే కావడం గమనార్హం. ప్రియాంక ర్యాలీకి కేవలం రెండు రోజుల ముందు, అంటే బుధవారం పాట్నాలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం జరగనుంది. ఈ కీలక భేటీకి పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ రాహుల్ గాంధీ సహా పలువురు అగ్రనేతలు హాజరుకానున్నారు. ఈ పరిణామాలను బట్టి చూస్తే, బీహార్ ఎన్నికల్లో ఎన్డీయేను గట్టిగా ఢీకొట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం పట్టుదలగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. ప్రస్తుతం బీహార్‌లోని ప్రతిపక్ష 'మహాఘట్‌బంధన్' కూటమిలో సీట్ల పంపకాలపై చర్చలు జరుగుతున్నాయి. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి అధికారానికి కొద్ది దూరంలో నిలిచిపోయింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పేలవ ప్రదర్శన కనబరచడమే కూటమి ఓటమికి ప్రధాన కారణమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అప్పుడు ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేసి 75 సీట్లు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించగా, కాంగ్రెస్ మాత్రం 70 స్థానాల్లో పోటీ చేసి కేవలం 19 సీట్లతో సరిపెట్టుకుంది. గత అనుభవాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఈసారి తన వ్యూహాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. మిత్రపక్షాలైన ముఖేశ్ సహానీకి చెందిన వికాశ్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) వంటి చిన్న పార్టీలకు సీట్లు సర్దుబాటు చేసేందుకు కాంగ్రెస్ ఈసారి సుమారు 60 నుంచి 62 స్థానాల్లోనే పోటీ చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఓటర్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ ఇటీవల రాష్ట్రంలో 14 రోజుల పాటు 1,300 కిలోమీటర్ల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించడం కూడా ఆ పార్టీ సన్నద్ధతకు అద్దం పడుతోంది.

# బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతోంది

మొదటి పేజి తరువాయి

ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గాజులరామారంలో నిన్న పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "హైకోర్టుకు సెలవు ఉన్న రోజు చూసి మరీ పేదల ఇళ్లను కూల్చివేశారు. ఈ హైడ్రా బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతుంది తప్ప, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న పెద్దల జోలికి వెళ్లదు" అని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి సోదరుడితో పాటు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి వంటి వారు ప్రభుత్వ భూముల్లో, చెరువు శిఖంలలో నిర్మాణాలు చేసినా వాటిని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు. గాజులరామారంలో జరిగిన కూల్చివేతల్లో తమ పార్టీ కార్యకర్త సర్దార్ ఇంటిని కూడా పడగొట్టారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేసిన ఆ ఇంటిని తిరిగి నిర్మించి ఇచ్చే పూర్తి బాధ్యత తాను స్వీకరిస్తున్నానంటూ ఆయన భరోసా ఇచ్చారు. "గాజులరామారంలో ఇళ్లు కూల్చారు, రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకి కూడా రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే మన ఇళ్లను కూలగొట్టడానికి లైసెన్స్ ఇచ్చినట్లే" అని ఆయన వ్యాఖ్యానించారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, ఇక ఆ పార్టీ సినిమా అయిపోయిందని కేటీఆర్ విమర్శించారు.

# రూ. 50 వేల కోట్ల విలువైన భూములను రక్షించాం

మొదటి పేజి తరువాయి

ఆరు చెరువులకు పూర్తిస్థాయిలో పునరుజ్జీవం కల్పించామని వెల్లడించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆయన తెలిపారు. ఆదివారం అక్కడ ఉన్న ఆక్రమణలను తొలగించామని వెల్లడించారు. నకిలీ పట్టాలు సృష్టించి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించామని ఆయన అన్నారు. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, త్వరలోనే వాటి సంఖ్యను 72కు పెంచుతామని అన్నారు. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు ఉన్నాయని తెలిపారు. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నట్లు హైడ్రా కమిషనర్ తెలిపారు. వాటిలో పూడికతీత పనులను ముమ్మరం చేశామని అన్నారు. అధిక కాలుష్యం కారణంగా నగరాల్లోనే ఎక్కువగా వర్షాలు కురుస్తున్నాయని రంగనాథ్ తెలిపారు. భవిష్యత్తు అంతా యువతదే కాబట్టి, జెన్ జెడ్ తరం పార్కులు, చెరువుల గురించి ఆలోచించాలని సూచించారు.

# 'స్థానిక' అడుగులు...!

మొదటి పేజి తరువాయి

రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత నాలుగు రోజుల్లోనే రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీ ఓటర్ల జాబితాల్లో ఎస్టీ, ఎస్సీ, బీసీ కులాలను మార్క్ చేసుకునేలా జిల్లా పంచాయతీ అధికారుల (డీపీవో)ను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా ఆదివారం అన్ని జిల్లాల్లో పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీగా ఓటర్ల జాబితాలపై కులాల వారీగా మార్కింగ్ మొదలుపెట్టారు. రెండురోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తికావొచ్చునని అధికారుల ద్వారా తెలిసింది. అయితే ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసేందుకు కనీసం వారం, పదిరోజులు పట్టొచ్చుననే అభిప్రాయంతోనూ కలెక్టర్లు ఉన్నట్టు తెలుస్తోంది.

తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు!

రాజకీయ పార్టీల గుర్తులపై జరిపే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలే మొదట జరిగే అవకాశాలున్నట్టుగా తెలుస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం చర్చనీయాంశమైనందున దాని ద్వారా ఈ ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చునని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తుండటమే ఇందుకు కారణం. ఇవి ముగిశాక కొన్ని రోజుల అంతరంతో అంటే 2, 3 వారాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్టుగా చెబుతున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జీవో జారీ తదితర అంశాలపై 2,3 రోజుల్లోనే జరిగే సీఎం, మంత్రుల సమావేశంలో అధికారిక నిర్ణయం వెలువడవచ్చుననే ప్రచారం ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది.

# పన్నుల వ్యవస్థలో ఇదొక విప్లవాత్మక పరిణామం

మొదటి పేజి తరువాయి



ఈ చర్యలు ఎంతో తోడ్పడతాయి" అని ఆయన అన్నారు. అమలు ప్రక్రియలో తొలినాళ్లలో కొన్ని ఫిర్యాదులు, నిర్వహణలో లోపాలు ఉండవచ్చని అభిప్రాయపడుతూనే, ఇదొక నిరంతర ప్రక్రియ అని జగన్ తెలిపారు. అంతిమంగా దీని ప్రయోజనాలు సామాన్య వినియోగదారులకు కచ్చితంగా చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇది కచ్చితంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి, మరింత పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది" అని ఆయన తన పోస్టులో వివరించారు.

# ఏపీలో సరికొత్త డిజిటల్ శకం...

మొదటి పేజి తరువాయి

ప్రజా జీవితంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తన హయాంలోనే ఈ-సేవ, మీ-సేవ వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లామని, ఇప్పుడు ఈ-ఫైల్స్, ఈ-కేబినెట్ వంటి విధానాలతో నిర్ణయాలు వేగవంతం అయ్యాయని వివరించారు. అయితే, సాంకేతికతను వినియోగించుకుంటున్న క్రమంలో సైబర్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.

రాష్ట్రంలో క్వాంటం వ్యాలీ, సంజీవని ప్రాజెక్టు

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ హబ్‌గా మార్చే దిశగా అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్రంలో "క్వాంటం వ్యాలీ"ని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీని ద్వారా క్వాంటం కంప్యూటింగ్ సేవలను ప్రభుత్వ, విద్య, వైద్య రంగాలకు అందుబాటులోకి తీసుకురావచ్చని, ఇక్కడ ఒక బలమైన ఎకో సిస్టం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్వాంటం కంప్యూటర్ల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. మరోవైపు వైద్య రంగంలో టెక్నాలజీని అనుసంధానిస్తూ 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించామని, బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అమలు కావడానికి ఆస్కారం ఉందని ఆయన అన్నారు.

దేశాభివృద్ధిలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుంది

రానున్న పదేళ్లు దేశానికి అత్యంత కీలకమని, సాంకేతికత కారణంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదక రంగాల్లో వేగంగా మార్పులు వస్తున్నాయని చంద్రబాబు విశ్లేషించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'స్వదేశీ ఉత్పత్తుల' నినాదాన్ని స్వాగతిస్తున్నామని, దేశంలో తయారైన ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి ఒక సెమీ కండక్టర్ పరిశ్రమను కేటాయించినందుకు ప్రధానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గతంలో బీపీఓ విధానం ద్వారా యువతకు ఉద్యోగాలు లభించాయని, కానీ ఇప్పుడు కొన్ని యాప్‌ల ద్వారా వస్తున్న ఆర్థిక ప్రయోజనాలు విదేశాలకు తరలిపోతున్నాయని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్‌టెక్ పార్కుల ద్వారా జాతీయ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ప్రధాన భాగస్వామి అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం, సదస్సులో భాగంగా 'డిజిటల్ ఏపీ' సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల ముందు

# 'నో అడ్మిషన్స్' బోర్డులే నా లక్ష్యం: మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే ఈ ఏడాది 100 పాఠశాలల్లో ఈ పరిస్థితిని సాధించామని, త్వరలోనే రాష్ట్రంలోని 42 వేల ప్రభుత్వ బడులను అదే స్థాయికి తీసుకెళ్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సోమవారం శాసనసభలో నర్సరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెం.117, 85లను ఈ ఏడాది మే 13న రద్దు చేసినట్లు లోకేశ్ తెలిపారు. ఈ జీవోలు ప్రాథమిక విద్యావ్యవస్థకు గొడ్డలిపెట్టుగా మారాయని, దీనివల్ల సుమారు 10 లక్షల మంది పేద విద్యార్థులు ప్రభుత్వ బడులకు దూరమయ్యారని ఆయన అన్నారు. తన పాదయాత్ర సమయంలో పలువురు ఉపాధ్యాయులు ఈ జీవోను రద్దు చేయాలని కోరారని గుర్తుచేశారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉన్నతాధికారులతో 33 సమావేశాలు నిర్వహించి, ఆ జీవోలను రద్దు చేసి, వాటి స్థానంలో కొత్త జీవోలు 19, 20, 21 తీసుకొచ్చామని వివరించారు. కొత్త విధానం ప్రకారం, 'ప్రతి తరగతికి ఒక టీచర్' ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం రాకముందు కేవలం 1398 పాఠశాలల్లో ఈ విధానం అమల్లో ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్యను 9620కి పెంచామని చెప్పారు. అదేవిధంగా, గతంలో 124గా ఉన్న అప్పర్ ప్రైమరీ స్కూళ్లను 729కి అప్‌గ్రేడ్ చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం 'మన బడి %-% మన భవిష్యత్తు' కార్యక్రమాన్ని ప్రారంభించామని లోకేశ్ తెలిపారు. దాతల నుంచి పారదర్శకంగా నిధులు సేకరించి, పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. బడులకు ఇప్పటికే స్టార్ రేటింగ్ విధానం ప్రవేశపెట్టామని, వాటిని మెరుగుపరిచే బాధ్యత స్థానిక శాసనసభ్యులపై ఉందని సూచించారు. దీంతో పాటు, నివాసానికి కిలోమీటరు కంటే ఎక్కువ దూరంలో పాఠశాల ఉన్న విద్యార్థులకు రవాణా ఖర్చుల కింద నెలకు రూ.600 చొప్పున పది నెలల పాటు అందిస్తామని ప్రకటించారు. ఈ ఏడాది సుమారు 70 వేల మంది విద్యార్థులకు ఈ ప్రయోజనం అందుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలలను మించి ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతామని మంత్రి హామీ ఇచ్చారు.

## సింగరేణి ఉద్యోగులకు దసరా బోనస్

# ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

రూ. 1,95,610 చొప్పున బోనస్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో సుమారు 71 వేల మంది కార్మికుల కుటుంబాల్లో పండగ శోభ ముందుగానే వచ్చినట్లయింది. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం వెల్లడించారు. సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో అద్భుతమైన పనితీరు కనబరిచిందని ఆయన తెలిపారు. సంస్థ మొత్తం రూ. 6,394 కోట్లు ఆర్జించగా, అన్ని ఖర్చులు పోను నికరంగా రూ. 2,360 కోట్ల లాభం వచ్చిందని వివరించారు. ఈ లాభాల్లో 34 శాతం వాటాను కార్మికులకు బోనస్ రూపంలో పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ బోనస్ పంపిణీ కోసం ప్రభుత్వం మొత్తంగా రూ. 819 కోట్లను విడుదల చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయోజనం సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... "సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ఆత్మలాంటిది. ఇది కేవలం బొగ్గు గని మాత్రమే కాదు, వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఒక ఉద్యోగ గని" అని అన్నారు. భవిష్యత్తులో సింగరేణిని కేవలం బొగ్గుకే పరిమితం చేయకుండా, కీలక ఖనిజాల మైనింగ్ రంగంలోకి కూడా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దసరా బోనస్‌తో పాటు దీపావళి సందర్భంగా కూడా కార్మికులకు మరో బోనస్ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రతిపక్షాల విమర్శలపై అమిత్ షా స్పందన

ఢిల్లీ: దేశవ్యాప్తంగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో కీలక మార్పులు నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. 2017లో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత చేపట్టిన అతిపెద్ద సంస్కరణల్లో భాగంగా పలు వస్తువుల ధరలు గణనీయంగా తగ్గనున్నాయి. ఈ మార్పుల ద్వారా దేశంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పరస్పర విశ్వాసంతో కూడిన సరికొత్త శకం ప్రారంభమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. కొత్త విధానం ప్రకారం, ప్రస్తుతం ఉన్న 5%, 12%, 18%, 28% శ్లాబుల స్థానంలో కేవలం 5%, 18% అనే రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. ఈ మార్పుల వల్ల నిత్యావసరాలు, ఆహార పదార్థాలు, ఆరోగ్య బీమా, విద్యుత్, సిమెంట్, కార్లు, ట్రక్కులు, ట్రాక్టర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వంటి అనేక ఉత్పత్తులు చౌకగా లభించనున్నాయి. అత్యంత విలాసవంతమైన వస్తువులపై 40% పన్ను విధించనుండగా, పొగాకు ఉత్పత్తులు మాత్రం పాత 28% ప్లస్ సెస్ పరిధిలోనే కొనసాగుతాయి. ఈ సంస్కరణలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ, "ఇది దేశంలో నమ్మకంపై ఆధారపడిన పన్నుల వ్యవస్థకు నాంది పలుకుతుంది. ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడానికే పన్నులు విధిస్తారనే భావనను ఇది తొలగిస్తుంది. దేశాన్ని నడపడానికే పన్నులు వసూలు చేస్తారనే నమ్మకాన్ని 130 కోట్ల ప్రజల్లో కలిగిస్తుంది" అని వివరించారు. ఈ నిర్ణయంతో దేశంలో ఉత్పత్తి, వినియోగం రెండూ పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ సంస్కరణలను 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా వేసిన పెద్ద అడుగుగా అభివర్ణించారు. నవరాత్రుల మొదటి రోజున దేశంలో 'జీఎస్టీ పొదుపు పండుగ' ప్రారంభం కాబోతోందని ఆయన పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలతో పాటు యువత, మహిళలు, వ్యాపారులకు ఈ సంస్కరణలు ఎంతో మేలు చేస్తాయని ఆయన అన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలపై అమిత్ షా విమర్శలు చేశారు. "కొందరు రాజకీయ నాయకులు జీఎస్టీని అపఖ్యాతి పాలు చేశారు. అది విజయవంతమవడం చూసి, ఆ ఆలోచన మాదేనంటూ ముందుకు వచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వాళ్లు ఎందుకు అమలు చేయలేకపోయారు?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రాలు రాజ్యాంగ హామీ కోరగా, వారు ఇవ్వలేకపోయారని, కానీ మోదీ ప్రభుత్వం ఆ హామీ ఇచ్చి రాష్ట్రాల నమ్మకాన్ని చూరగొన్నందునే జీఎస్టీ విజయవంతమైందని షా స్పష్టం చేశారు.

# తిరుమల శ్రీవారికి రూ.1.80 కోట్ల విలువైన కానుకలు

## తిరుమల శ్రీవారికి భారీగా అందిన విరాళం

తిరుపతి: కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. తాజాగా శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగాళి జీవోత్తమ మఠం తరఫున స్వామివారికి భారీ విరాళం అందింది. సుమారు రూ.1.80 కోట్ల విలువైన 15 బంగారు పతకాలు, రెండు వెండి పళ్లాలను మఠాధిపతి శ్రీమద్ విద్యాధీశ తీర్థ స్వామీజీ సోమవారం శ్రీవారికి కానుకగా సమర్పించారు. ఈ కానుకల స్వీకరణ కార్యక్రమాన్ని తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మఠాధిపతి శ్రీమద్ విద్యాధీశ తీర్థ స్వామీజీ, ఆలయ పేష్కార్ రామకృష్ణకు ఈ విలువైన కానుకలను అందజేశారు. తిరుమలకు విచ్చేసే భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటూ నగదు, బంగారం, వెండి రూపంలో కానుకలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే గోకర్ణ మఠం పీఠాధిపతి ఇంతటి భారీ విరాళాన్ని అందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ బొక్కసం ఇంఛార్జ్ గురురాజ్ స్వామితో పాటు ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలకు భక్తుల రద్దీ పెరుగుతుండటంతో పాటు, స్వామివారికి విరాళాలు ఇచ్చే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది.

# కాంగ్రెస్ మనస్తత్వంతోనే ఈశాన్యానికి హాని

మొదటి పేజి తరువాయి

ఆ సమయంలో ఢిల్లీ నుంచి దేశాన్ని నడిపిన వారు అరుణాచల్ అభివృద్ధిని విస్మరించారు. కాంగ్రెస్ లాంటి పార్టీలు.. ఇక్కడ కేవలం రెండు లోక్‌సభ సీట్లు మాత్రమే ఉన్నాయని..అలాంటప్పుడు అరుణాచల్‌పై ఎందుకు దృష్టి పెట్టాలి? అని భావించాయని ప్రధాని ఆరోపించారు. కాంగ్రెస్ మనస్తత్వం కారణంగానే అరుణాచల్‌తో పాటు ఈశాన్య ప్రాంతాలకు తీవ్రమైన హాని జరిగిందన్నారు. సోమవారం ఇటానగర్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని ప్రసంగించారు. '2014లో నాకు దేశానికి సేవ చేసే అవకాశం కలిగినప్పుడు, దేశాన్ని కాంగ్రెస్ మనస్తత్వం నుండి విముక్తి చేయాలని నిర్ణయించుకున్నాను. మా మార్గదర్శక సూత్రం.. ఏ రాష్ట్రంలోనైనా ఓట్ల సంఖ్య లేదా సీట్ల సంఖ్య కాదు.. 'తొలుత దేశం'. మా ఏకైక మంత్రం నాగరిక్ దేవో భవ (పౌరుడే దేవుడు). కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన అరుణాచల్ ప్రదేశ్ 2014 నుండి తమ పాలనలో అభివృద్ధి ప్రాధాన్యతా కేంద్రంగా మారింది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాగా అరుణాచల్ ప్రదేశ్‌లో రూ. 5,125.37 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇటానగర్‌లోని ఇందిరా గాంధీ పార్క్‌లో జరిగిన కార్యక్రమంలో రెండు ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టులకు, తవాంగ్‌లోని ఒక కన్వెన్షన్ సెంటర్‌కు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. యార్జెప్ నదిపై అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టులు.. అరుణాచల్ ప్రదేశ్ జలవిద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించనున్నాయని, ప్రాంతీయ ఇంధన భద్రతకు గణనీయంగా దోహదపడనున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. కనెక్టివిటీ, ఆరోగ్యం, అగ్నిమాపక భద్రతతో సహా వివిధ రంగాలకు సంబంధించిన రూ. 1,290 కోట్లకు పైగా విలువైన అనేక ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో గవర్నర్ కేటీ పర్నాయక్, ముఖ్యమంత్రి పెమా ఖండు, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తదితరులు పాల్గొన్నారు.

# నా రీల్స్ చూడటం తగ్గించండి సారూ..

ఢిల్లీ: తన రీల్స్ చూడటం ఆపండంటూ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పై ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఈవీఎంల పై రేఖా గుప్తా మాట్లాడుతున్నట్లుగా ఓ ఎడిటెడ్ వీడియోను సామాజిక మాధ్యమంలో నిన్న(ఆదివారం) కేజ్రీవాల్ షేర్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన రేఖా గుప్తా.. తన వీడియోలు, రీల్స్ చూడటం తగ్గించి.. తన సొంత పార్టీపై దృష్టి పెట్టాలంటూ కేజ్రీవాల్‌కు చురకలు అంటించారు. ఎలక్ట్రిక్ బస్ డిపోకు శంకుస్థాపన చేసిన రేఖాగుప్తా.. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ.. "నేను కేజ్రీవాల్‌కు ఒకటి చెప్పాలనుకుంటున్నాను.. దయ చేసి నా వీడియోలు, ఇంటర్వ్యూలు, రీల్స్ చూడటం తగ్గించండి" అంటూ హితవు పలికారు. కేజ్రీవాల్ పంజాబ్ ప్రజలపై దృష్టి పెట్టాలి. అత్యంత ఘోరమైన వరద విపత్తును ఎదుర్కొన్న ఆ రాష్ట్రంలో బాధితులను ఆయన ఎప్పుడూ పరామర్శించలేదంటూ ఆమె విమర్శలు గుప్పించారు. "ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలను వక్రీకరించినందుకు మీరు సిగ్గుపడాలి. మీరు 11 సంవత్సరాలు ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్నారు. మీరు ఢిల్లీ అభివృద్ధిపై దృష్టి సారించి ఉంటే, ప్రజలు బాధలుపడేవారు కాదంటూ కేజ్రీవాల్‌పై రేఖాగుప్తా ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీపై కూడా ఢిల్లీ సీఎం తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ గెలిస్తే అది ప్రజల తీర్పు, మేము గెలిస్తే ఈవీఎంలు హ్యాక్ అయ్యాయా? ఈ ఫార్ములా ఎక్కడ రాసుంది? అంటూ ఆమె ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఆయన చెప్పేవన్నీ అబద్ధాలే" అంటూ రేఖా గుప్తా మండిపడ్డారు.

## అద్భుతంగా ఎదగాలి.. అందరి వాడివి కావాలి..

### వైద్య విద్యార్థి వంశీకృష్ణకు జర్నలిస్ట్ కేపీ ఆశీస్సులు..
### విద్యార్థికి దాతల సహకారంతో చదువుకు సాయం..
### మర్యాదపూర్వకంగా కలిసిన వంశీకృష్ణ, అతని కుటుంబ సభ్యులు..
### నువ్వు కూడా ఎదిగి చేయూతనివ్వాలి:జర్నలిస్ట్ కేపీ



షాద్ నగర్,సెప్టెంబర్22 (శుభోదయం): అంకితభావంతో చదవాలి.. అత్యున్నతికి ఎదగాలి.. సాయం పొందడం మాత్రమే కాదు.. జీవితంలో ఎదిగాక నువ్వు కూడా పదిమందికి సాయం చేయాలి.. అని జర్నలిస్ట్



కేపీ సూచించారు. ఎంబిబిఎస్ చేయడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థి వంశీకృష్ణ కు హలో షాద్ నగర్ కథనం ద్వారా వెలుగులోకి తెచ్చి దాతలు భారీ సాయం అందించేందుకు సహకరించిన జర్నలిస్టు కేపీని విద్యార్థి వంశీకృష్ణ, విద్యార్థి పెదనాన్నలు భీమయ్య, యాదమ్మ, బాబాయ్ రమేష్, గ్రామ కార్యదర్శి మహేష్, గ్రామస్తులు పట్లోళ్ల జగన్మోహన్ రెడ్డి, అప్పలరాజు, పాఠశాల హెచ్ఎం నరేష్, గ్రామస్తులు రమేష్, యాదయ్య మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తన వద్దకు నేరుగా వచ్చిన కొంత నగదును విద్యార్థికి అందజేసిన జర్నలిస్టు కేపీ అనంతరం మాట్లాడుతూ చిత్తశుద్ధితో చదివి భవిష్యత్తులో అత్యంత ఉన్నతికి ఎదగాలని ఆశీస్సులు అందించారు. ఒకరి సాయంతో చదువు వైపు సాగుతున్నట్లే భవిష్యత్తులోనూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి 10 మందికి సహకారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కె.పి సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలుపగా, తన కథనం ద్వారా విద్యార్థికి సాయం అందించినందుకు వంశీకృష్ణ, అతని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కేపీకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం ప్రజా ఆరోగ్యం ప్రశ్నార్థకమేనా...

### కూనవరం సిపిఎం పట్టణ కమిటీ



కూనవరం: నేటి శుభోదయం :- సెప్టెంబర్ 22: మండలంలోని వరదలకు 20 రోజులుగా ధూబుసలాడిన వరద ఓ పక్క వర్షాలు మరోపక్క వరదలు కారణంగా పాములు విపరీతంగా పెరిగాయని విశ్వ జ్వరాల బారిన పడుతున్నారని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి కూనవరం పంచాయతీ పరిధిలోని ప్రబలుతున్న విష జ్వరాలను అధ్యయనం చేసి వారు గుర్తించిన బెస్ట్ బజారు దళిత వాడల నందు వర్షాలకు పిలిచిన నీరు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాలకు కారణమవుతున్నాయని వాటిని పంచాయతీ అధికారులు తక్షణమే యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టి ప్రజా ఆరోగ్యానికి సహకరించాలని సోమవారం సచివాలయం నందు దరఖాస్తు ఇవ్వటం జరిగినది ఈ సందర్భంగా కూనవరం మండల సిపిఎం కమిటీ సభ్యులు తాళ్లూరి శ్రీనివాసరావు సచివాలయ సిబ్బందికి శానిటేషన్ సిబ్బందికి ప్రజల పడుతున్న ఇబ్బందులను వివరించిచారు ప్రజా ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కుడగట్టి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## స్వస్థ నారి స శక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం...



కూనవరం: సెప్టెంబర్22: నేటి శుభోదయం : మండలంలో కరకగూడెం గ్రామపంచాయతీ పరిధి గ్రామాలలో ప్రజలకు సోమవారం కూనవరం.పిహెచ్ సి డాక్టర్ రాజీవ్ అధ్యక్షతన స్వస్థ నారి స శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా డాక్ట రాజీవ్ మాట్లాడుతూ వైద్య శిబిరం నిర్వహించి మహిళలకు గర్భిణీలకు బాలింతలకు వైద్య పరీక్షలు ఆరోగ్య భద్రతలపై అవగాహన ఆరోగ్యంపై పలు సూచనలు ఇచ్చామని భారతదేశ అభివృద్ధిలో మహిళల ఆరోగ్యం పోషణ కీలక పాత్ర పోషిస్తాయని మహిళాలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సురక్షితంగా సమాజం బలంగా దేశం శక్తివంతంగా ఉంటుంది







ఈ సత్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 2025 సెప్టెంబర్ 17న స్వస్థ నారి స శక్తి కుటుంబ పరివార్ అభియాన్ అనే జాతీయ ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ అభియాన్ గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా అమలవుతుంది దేశ వ్యాప్తంగా లక్షల కు పైగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి. అనీమియా. రక్తపోటు. దయాబెటిస్ .టీబి. సికిల్ సెల్ స్థన క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ వంటి రోగాలపై స్త్రీలకు వైద్య పరీక్షలు. పిల్లలకు టీకాలు యువతులకు పోషకాహార సలహాలు మాసిక రుతు క్రమ. శుభ్రతలా పై అవగాహనలు. ప్రధానంగా ఉన్నాయి.... మొత్తం మీద ఆరోగ్యం వంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం అనే నినాదాలు సహకార లక్ష్యం గా మహిళలు శక్తివంతం అయితే కుటుంబం సమాజం దేశం శక్తవంతం అవుతుంది అని మోడీ ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా .. స్పష్టిగా చూపిస్తుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ డి. శ్రీను హెల్త్ అసిస్టెంట్ .రామకృష్ణ. ఏఎన్ఎం. వెంకటమ్మ. హెల్త్ సిబ్బంది స్థానిక సర్పంచ్ నూప. వెంకన్న బాబు కూటమి నాయకులు టి.డి.పి నాయకులు కరక సాంబయ్య. తదితరులు పాల్గొన్నారు

## ఐదు సంవత్సరాల విగ్రహ దాత..
## మొదటి పూజ కార్యక్రమం... బూర్గుల నవీన్ కుమార్

### పెద్దపులి నాగారం గ్రామంలో మొదటి రోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు.. బూర్గుల నవీన్ కుమార్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూరుగుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... గ్రామంలో గత సంవత్సరం నుంచి అంబేద్కర్ కాలనీలోని దుర్గామాత అమ్మవారిని పెట్టడం జరుగుతుంది . అందులో భాగంగా రెండో సంవత్సరం దుర్గామాత అమ్మవారిని ఇప్పించడం జరిగింది అదేవిధంగా ఐదు సంవత్సరాలు ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం మొదటి పూజ చేయడం జరిగింది ప్రస్తుత సంవత్సరంలో కూడా మొదటి పూజ నిర్వహించడం జరిగింది అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామ ప్రజలందరికీ ఉండాలని బూర్గుల నవీన్ కుమార్ తెలియజేయడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో... మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం ముదిరాజ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, తెలంగాణ జాగృతి నాయకులు పల్నాటి నరేష్, ఆయిలా శివ గౌడ్, బొమ్మ దేవేందర్, కుండే వెంకటేష్, గాజులపల్లి నరసింహ మాజీ వార్డ్ సభ్యులు, తోట్ల నరసింహ, తోట్ల శ్రీకాంత్, గణపురం రాజు, గాజులపల్లి రాజు, మహేశ్వరం హరేందర్, నత్తి నరేందర్, గొల్లూరి నరేందర్, హరేందర్, మైలా నరేష్, మహేశ్వరం శ్రీకాంత్, దారా సిద్ధులు, కొమ్ము అనిల్, దారా సురేష్, పసుపుల వెంకటేష్, మరియు మహిళా భక్తులు చిన్నారులు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టుగా... బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు

# తెలుగు రాష్ట్రాల నుంచే 35 వేల మంది

స్టూడెంట్ వీసాదారులపైనా తీవ్ర ప్రభావం

హైదరాబాద్, నేటి శుభోదయ ::: హెచ్1-బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో భారతీయుల డాలర్ డ్రీమ్స్ చెదిరిపోనున్నాయి. తెలుగు రాష్ట్రాల యువతపైనే అధిక ప్రభావం ఉండనుంది. అగ్రరాజ్యం ఏటా మొత్తం 85 వేల హెచ్1-బీ వీసాలు జారీ చేస్తుండగా ఇందులో దాదాపు 73శాతం(62 వేలు) భారతీయులే దక్కించుకుంటున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లేవారి సంఖ్య దాదాపు 35వేలు. మిగతా 27 శాతంలో 12 శాతం చైనా, ఇతర దేశాల పౌరులు ఉంటున్నారు. ట్రంప్ నిర్ణయంతో ఈ వీసాలపై అమెరికాకు వెళ్లే ఆశలు వదులు కోవాల్సిందేనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు అమెరికాలోని కంపెనీలు విదేశీ నిపుణులకు హెచ్1-బీ వీసాలతో కొలువులు ఇస్తున్నాయి. ముందుగా మూడేళ్ల కాలానికి జారీ చేసి ఆ తర్వాత కొనసాగిస్తున్నాయి. స్థానికులతో పోలిస్తే తక్కువ జీతాలే వస్తున్నా.. కొలువుల కోసం విదేశీయులు భారీగా వెళ్లేవారు. అమెరికాలోని ఐటీ, వైద్య రంగాల్లో విదేశీ నిపుణుల్లో 73 శాతం భారతీయులే. గత ఐదేళ్లలో దాదాపు 4 లక్షల మంది భారతీయులు హెచ్1-బీపై అమెరికాలో ఉద్యోగాలు పొందారు. ఇప్పటివరకు కొత్తగా వచ్చిన హెచ్1-బీ వీసాదారులకు అమెరికాలోని కంపెనీలు ఏడాదికి సరాసరి లక్ష డాలర్ల జీతం ఇస్తున్నాయి. తాజా నిబంధనలతో ఏడాదికి కనీసం 1.50 లక్షల డాలర్ల వేతనం చెల్లించాలని ట్రంప్ ఆదేశాలిచ్చారు. లక్ష డాలర్లు వీసా ఫీజు పోతే, మిగతా 50వేల డాలర్ల కోసం వెళ్లేందుకు విదేశీ నిపుణులు ఆసక్తి చూపించరు. దీంతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పేర్కొంటున్నారు. సుంకాలపై భారత్-అమెరికా మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్న నేపథ్యంలో భారతీయ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకునే ట్రంప్ పొమ్మనలేక పొగబెట్టారని అక్కడి తెలుగు సంఘాలు పేర్కొంటున్నాయి.

### ఉన్నత చదువులపైనా ప్రభావం

ట్రంప్ తాజా నిర్ణయంతో హెచ్1-బీ వీసాదారులపైనే కాదు. ఉన్నత విద్య కోసం వెళ్లే వారిపైనా తీవ్ర ప్రభావం పడనుంది. ప్రతి ఏటా దాదాపు లక్ష మంది విద్యార్థులు ఎంఎస్, ఎంబీఏ, మెడిసిన్ కోసం స్టూడెంట్ వీసా (ఎఫ్-1)పై అమెరికా వెళుతున్నారు. గతంలో చదువుతూ ఉద్యోగం చేసుకునే వెసులుబాటు ఉండగా ట్రంప్ సర్కారు ఇప్పటికే అలా ఉద్యోగం చేయడంపై నిషేధం విధించింది. దీంతో ఎలాగోలా వెళ్తే చాలు ఏదో ఒక పనిచేసుకుంటూ చదువుకోవచ్చన్న మధ్యతరగతి విద్యార్థుల ధీమా ఇప్పటికే సడలిపోయింది. తాజా ఆదేశాలతో స్టూడెంట్ వీసాపై వెళ్లే వారికి అక్కడ భవిష్యత్తు ఉంటుందన్న ఆశ లేకుండా పోయిందని నిపుణులు పేర్కొంటున్నారు. ఎఫ్-1 వీసా తర్వాత కోర్సులను బట్టి విద్యార్థులకు 12-36 నెలల వరకు ఓపీటీ (ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) గడువు ఉంటుంది. అప్పటిలోగా హెచ్1-బీ వీసా సాధిస్తే అక్కడ ఉద్యోగం చేసుకోవచ్చు. తాజా నిబంధనలతో ఓపీటీ గడువులో ఉన్నవారు పూర్తయిన వెంటనే స్వదేశానికి రావాల్సిందే. హెచ్1-బీ వీసా లక్ష్యంతోనే అనేక మంది ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లేవారు. ఇప్పుడా ఆశలు ఆవిరయ్యాయని అమెరికా తెలుగు అసోసియేషన్ మాజీ అధ్యక్షులు భువనేష్ 'నేటి శుభోదయ ' తో పేర్కొన్నారు. ట్రంప్ ఆదేశాలపై స్థానికంగా యువతలో హర్షం వ్యక్తమవుతోందని, హెచ్1-బీ లక్ష్యంగా పెట్టుకున్న భారతీయులు ఇక అమెరికా వచ్చే అవకాశాలు లేవని ఆయన అభిప్రాయపడ్డారు.

# సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



వైరా, నేటి శుభోదయ ::: సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని ఎర్ర దండు పోరుబాట పట్టారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో చేసిన సర్వేలో ప్రజలు తెలిపిన పలు రకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం వైరా మున్సిపాలిటీ వద్ద వందల సంఖ్యలో ప్రజలు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ ఎర్పడిన తర్వాత అన్ని రకాల పన్నులను పెంచి వసూలు చేస్తున్నారు. కానీ కనీస మౌలిక సదుపాయాలు కూడా అభివృద్ధి చెయ్యటం లేదని, ప్రధానమైన రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, పారిశుద్ధ్యం, కనీసం శ్మశాన వాటికల లాంటి సమస్యలు కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించిన 100 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం వేంటనే విడుదల చేయాలని, అదికారులు వెంటనే స్పందించి వైరా మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ప్రజలను సమీకరించి పోరాటాలు





ఉధృతం చేస్తామని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం హెచ్చరించారు. అనంతరం సర్వేలో గుర్తించిన సమస్యలు మధిర, తల్లాడ ఆర్ అండ్ బి రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించాలి, ఇందిరమ్మ కాలనీ వద్ద వాగుకు కరకట్ట నిర్మించాలి, పల్లిపాడు డబల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద శాశ్వత సైడ్ డ్రైనేజీ నిర్మించాలి, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి, సత్రం బజార్ రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ నిర్మించాలి, కమ్యూనిటీ హాల్ నిర్మించాలి, గిరిజన భవన్, షాదిఖానా నిర్మాణం పూర్తి చేయాలి, హనుమాన్ బజార్ శ్మశాన వాటికకు రహదారి ఏర్పాటు చేయాలి, సోమవారంలో శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి, గండగలపాడులో శ్మశాన వాటికను నిర్మించాలని, సొసైటీ వద్ద పార్క్ ఏర్పాటు చేయాలి, కరెంటు లైన్లు, మిడిల్ పోల్స్ ఏర్పాటు చేయాలి, పెండింగులో ఉన్న రేషన్ కార్డులు, వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని, ప్రధానమైన డ్రైనేజీలు, అంతర్గత రోడ్లు నిర్మించాలని, నివాస గృహాలు అన్నింటినీ అన్ లైన్ లో నమోదు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని మున్సిపాలిటీ కమిషనర్ గురులింగంకు వినతి పత్రాన్ని అందజేశారు. అదికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం కమీషనర్ గురులింగం స్పందిస్తూ తన పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని, మిగిలిన సమస్యలను పై అదికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, కొణిజర్ల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరావు, తూము సుధాకర్, నాయకులు గుడిమెట్ల రజిత,



గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, రాచబంటి భత్తిరన్న, బాజోజు రమణ, అనుమోలు రామారావు, కామినేని రవి, షేక్ నాగుల్ పాషా, మల్లెంపాటి రామారావు, సంక్రాంతి పురుషోత్తమరావు, ఓర్సు సీతారాములు, యనమద్ది రామకృష్ణ, భూక్యా విజయ, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి చంద్రశేఖర్, షేక్ జమాల్ సాహెబ్, అమరనేని కృష్ణ, కురుగుంట్ల శ్రీనివాసరావు, కొత్త సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలి

### - తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
### గుడిసెల్లో ఉండే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
### రఘునాథపాలెం మండలం లచ్చిరాం తాండ లో పర్యటించి వంతెన, రోడ్డు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండా గ్రామంలో సోమవారం మంత్రి పర్యటించి, 2.15 కోట్ల రూపాయలతో లచ్చిరాం తాండ నుండి ఈర్లపూడి వరకు బీటీ రోడ్డు మరమ్మత్తు నిర్మాణం, 80 లక్షల రూపాయలతో లచ్చిరాం తండా నుండి దోనబండ మధ్య వంతెన నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు పామాయిల్, వక్క వంటి పంటలు సాగు చేసుకోవాలని వీటికి మిర్చి, పత్తి, కూరగాయలు వంటి అంతర పంటలు వేసుకోవచ్చని అన్నారు. పామాయిల్ సాగు చేస్తే ఎకరానికి 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు, అంతర్ పంటలకు, డ్రిప్ ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని అన్నారు. పామాయిల్ పంట సాగు చేస్తే ఎకరానికి 2 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో కూడా రఘునాథపాలెం మండలంలో చెరువుల నింపే బాధ్యత తీసుకుంటానని, మంచి లాభ సాటి పంటలు రైతులు సాగు చేయాలని మంత్రి అన్నారు. గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రెండో విడతలో రేకుల ఇండ్లలో ఉంటున్న వారికి, మూడవ విడతలో ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వనున్నట్లు, ఎవ్వరు ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. గ్రామంలో విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ కు అవకాశాలు పరిశీలించాలని







మంత్రి విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మట్టి కి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటూ, ఆర్వోఏఫార్ పట్టాలు పొందిన వారిని అధికారులు ఇబ్బంది పెట్టొదన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పామాయిల్ సాగులో ఖమ్మం జిల్లాను ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రివర్యులు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి, రైతులకు చేస్తున్న మార్గదర్శనంను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు, విద్యుత్ శాఖ డిఇ రామారావు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## కాలేజీ యూనిఫామ్ నోటు బుక్స్. అందించిన రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 22: పెనుబల్లి మండలం పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో. ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్స్ సుమారు 200 మందికి నోటుబుక్స్ మరియు కాలేజీ యూనిఫార్మ్ అందించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉంటూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల



ప్రజలకు అందజేస్తూ మా కుటుంబం ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజా సేవా కార్యక్రమాలు ఆశ స్వచ్ఛంద సంస్థ తరపున మా ప్రాణం ఉన్నంతవరకు కొనసాగిస్తూనే ఉంటాం అని తెలియజేసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. ఈ మధ్యకాలంలో సత్తుపల్లి మండలం లో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు సుమారు 250 మందికి సైకిళ్లు అందించడం మరియు 15 00 మంది ప్రభుత్వ కాలేజీ స్టూడెంట్స్ కు నోటుబుక్కు యూనిఫామ్ అందించడం మరియు సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేటు ప్రభుత్వ కాలేజీ స్టూడెంట్స్ సుమారు 30 వేల మందికి మోటివేషన్ క్లాసులు ఇప్పించటం జరిగింది అని తెలిపారు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పెనుబల్లి ప్రభుత్వ కళాశాల స్టూడెంట్స్ కు మంచి చక్కని సందేశం అందించిన పెనుబల్లి సిఐ గారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి సీఐ. ముత్తు లింగం కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్., - స్టాఫ్ సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డికి గ్లోబల్ పీస్ అవార్డు-2025



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:): అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి కి గ్లోబల్ పీస్ అవార్డు-2025 లభించింది.ఆదివారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జంగారెడ్డికి ఈ అవార్డు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ప్రసంగించిన జంగారెడ్డి విద్యార్థులు,యువత హింసను విడిచి శాంతి మార్గంలో నడిచి దేశ సమైక్యత,రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.హైదరాబాద్ నగరం శాంతి,సామరస్యానికి ప్రతీక.కుల మత భేదాలు మరచి అందరూ ఐక్యంగా ముందుకు సాగాలి అని అన్నారు.అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డా. రాజనారాయణ ముదిరాజ్ తన సందేశంలో గాంధీ ఆలోచనలను అనుసరించడం ద్వారానే సమాజం పురోగమిస్తుందని పేర్కొన్నారు.మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్రీ కృష్ణ నాయక్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి,కాంగ్రెస్ నాయకులు రాకేష్ గౌడ్,జి.వేణుగోపాల్,బిచ్చుకారి సూర్య,ఢిల్లీ శివకుమార్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.వివిధ మండలాల నుంచి విద్యార్థి, యువజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై జంగారెడ్డిని శాలువా, పూలమాలతో సన్మానించి అభినందించారు.

## విద్యార్థుల హక్కుల కోసం అశోక్ సార్ నిరాహార దీక్ష - ప్రభుత్వం నిర్లక్ష్యం

### ఉద్యోగాల సమస్యలపై ప్రభుత్వం ఎందుకూ స్పందించలేకపోతోంది.



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:): అశోక్ సార్,ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన వ్యక్తి,ఈ రోజు తన విద్యార్థుల హక్కుల కోసం నిరాహార దీక్ష ప్రారంభించారు.ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగాలేదు అని ఉస్మానియా హాస్పిటల్లో అడ్మిట్ చేశారు.అశోక్ నిరాహార దీక్షకు కారణం ప్రభుత్వం విద్యార్థుల,నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోకపోవడం. విద్య, ఆరోగ్యం,పవర్, ప్రభుత్వ సెక్టార్లకు చెందిన విద్యార్థులు, నిరుద్యోగులు అశోక్ సార్‌ను కలుసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, అధికారులు వారిని అడ్డుకుంటున్నారు.నిరుద్యోగులు,విద్యార్థులు ఆరోపిస్తున్నట్లు, తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష కొనసాగుతున్నా ప్రభుత్వ పరిష్కారం లేదు.ప్రస్తుతం డీఎస్సీలో ఖాళీగా ఉన్న ఉద్యోగ భర్తీలు పూర్తి చేయాలి, ఉన్నవాళ్లకి ప్రమోషన్లు ఇచ్చి మేము ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటున్నారు కానీ కొత్త ఉద్యోగాల్ని ఎక్కడ??? మళ్లీ నోటిఫికేషన్లు వేయాలని డిమాండ్ చేస్తున్నారు.పలు స్కూల్‌లలో టీచర్ల కొరత కారణంగా విద్యార్థులకు సరైన విద్య అందడం కష్టమవుతోంది.ప్రస్తుత ప్రభుత్వం వైద్య ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చినప్పటికీ, ఖాళీ ఉద్యోగ భర్తీలను పూరించడంలో విఫలమవుతోంది. గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను ఇప్పుడు ఇచ్చినట్లు ప్రస్తుత ప్రభుత్వం స్వయంగా గొప్పలు చెప్పడం మాత్రమే జరుగుతోందని నిరుద్యోగులు విమర్శించారు.అశోక్ సార్ మాట్లాడుతూ,విద్యార్థులు,నిరుద్యోగులు కోసం నిలబడడం తప్ప,ప్రభుత్వం ఏదీ చేయడం లేదు. నోటిఫికేషన్లు ప్రకటించబడకపోవడం,అధికారులు నిర్లక్ష్యం తీరడం వల్ల నిరుద్యోగులు,విద్యార్థులు కష్టాల్లో ఉన్నారు అని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం,విద్య, ఉద్యోగ భర్తీలలో తక్షణ పరిష్కారం తీసుకోవాలని, విద్యార్థుల హక్కులను రక్షించమని అశోక్ సార్ కోరుతున్నారు.

## అమీర్‌పేట్‌లో ఘనంగా దుర్గామాత ప్రతిష్ఠా

### - ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో.. ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత ప్రతిష్ఠా పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి వారికి గ్రామ పెద్దలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ:-గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐకమత్యాన్ని పెంచుతాయి,యువత సంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలి అని అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలి

### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ రహదారులపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రాధాన్యత క్రమంలో జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి







కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర సిఎస్ కె. రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి జాతీయ రహదారుల అంశంపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్. 65 ఆరు లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్-డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు, ఎన్.హెచ్. 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ - మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్.హెచ్. అధికారులు, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారులకు మొదటి ప్రాధాన్యతగా భూ సేకరణ పూర్తి చేయాలని అన్నారు. ఎన్.హెచ్. 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ఈ రోడ్డు పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ భూ బదలాయింపు వేగవంతం చేయాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్.హెచ్. 163జి లో భాగంగా ఖమ్మం జిల్లాలో 12 కిలోమీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉందని అన్నారు. కొదుమూరు గ్రామంలో రైతులతో చర్చలు జరుపుతున్నామని, వారిని ఒప్పించి పెండింగ్ ఉన్న 2.6 కిలో మీటర్ల భూ సేకరణ సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అన్నారు. 42 హెక్టార్లు 5 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్నాయని, వీటిలో 3 రెవెన్యూ గ్రామాల రైతులకు పరిహారం వచ్చిందని, ఈ భూములను సెప్టెంబర్ చివరి నాటికి బదలాయింపు చేస్తామని, మల్లెమడుగు, రేగులచలక రెవెన్యూ గ్రామాలకు సంబంధించి ఎన్.హెచ్ నుంచి పరిహార చెల్లింపులు పెండింగ్ లో ఉన్నాయని, సదరు గ్రామస్తులతో మాట్లాడి బ్యాంకు వివరాలు తీసుకుని అక్టోబర్ 15 నాటికి ఈ గ్రామాలలో భూ బదలాయింపు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నేషనల్ హైవే ఈఈ యుగేందర్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

### : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కారుణ్య నియామకాల కోసం జూనియర్ అసిస్టెంట్, ఓఎస్ పోస్టుల ఖాళీల జాబితా అందించాలి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.







ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టేందుకు జిల్లా కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సబార్డినేట్ ఖాళీ పోస్టుల వివరాలను వారం రోజులలో పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ప్రకారం విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్ లేని పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని, అక్కడ ఆ వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా సంక్షేమ వసతి గృహాల తనిఖీ ప్రతి వారం నిర్వహించి, భోజన నాణ్యత వివరాలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం పాకబండ బజార్ కు చెందిన ఎం. హరి శ్రావణ్ కుమార్ తనకు రేషన్ షాపులలో ఏదైనా డీలర్ షిప్ ఇప్పించి జీవన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన రత్నకుమారి, పుష్ప, భద్రమ్మ తమకు సర్వే నెంబర్ 1123 లో భూ పంపిణీ పథకం క్రింద కేటాయించిన భూమికి ఇతరులు బాటను కబ్జా చేశారని, ఆ బాటను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామ రైతులు తాము పండించిన పెసర్ల పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మార్కెటింగ్ అధికారికి రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది ఆవుల యాదయ్య

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆవుల యాదయ్య

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని..డబిల్ గూడ గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్ ఆధ్వర్యంలో..చెక్కుల పంపిణీ కార్యక్రమం అల్వాల బాల్రాజ్ కు ఇవ్వడం జరిగినది పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంతో ఆరోగ్యశ్రీని నాటి వైఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే వైద్య సేవలను నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ... చికిత్సకు అయ్యే ఖర్చులను రూ.10 లక్షలకు పెంచింది. అత్యవసర ఆరోగ్య చికిత్సలు చేయించుకున్నమధ్య, పేద తరగతికి సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరంగా మారింది. మహేశ్వరం నియోజకవర్గంలో ఇవాళ డబ్లుగూడ గ్రామం లో చెక్కులను రోగులు, కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నేతల సమక్షంలో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్యం బాగు చేసుకునేందుకు అనేక మంది పేదలు ఉన్న ఆస్తులు, బంగారం అమ్ముకోవటం, తనఖా పెట్టడం లాంటి పనులు చేస్తున్నారని కేఎల్ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి డబ్బులు రోగులకు కొంత ఉపసమనం కలిస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జబ్బు బారిన పడి ఇంటికి వచ్చిన రోగుల కుటుంబాల్లో సీఎంర్ఫ్ సాంత్వన చేకూర్చుతుందని లబ్ధిదారులు, రోగుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవలకు అందించే సీఎంర్ఫ్ అప్లై చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసిన కిచ్చెన్నకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డబ్లుగూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్ మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుకందుల సమత ప్రకాష్,నడికుడ శివమహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు ఇంద్రమ్మ కమ్మటి అధ్యక్షులు,బొర్రా జనార్ధన్ ,గ్రామ సెక్రటరీ పుష్పలత ,మరియు మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు గ్రామ పెద్దలు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత



మంథని, సెప్టెంబర్- 22 (నేటి శుభోదయ) : మంథని పట్టణానికి చెందిన ఆచి బుచ్చమ్మ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే స్పందించి సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేయించి శ్రీధర్ బాబు సహాయకులు హైదరాబాదు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. 2 లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## సింగరేణి కార్మికులకు లాభాల వాటా కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి. సెప్టెంబర్ 22.: హైదరాబాద్ సెక్రటేరియట్ మీడియా హాల్ లోని 2024.25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాల్లో కార్మికులకు లాభాల వాటా కార్యక్రమంలోతెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు






శ్రీరేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క. రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శ్రీధర్ బాబు కోమటిరెడ్డి వెంకటరెడ్డి శ్రీ వివేక్ వెంకటస్వామి మరియు తెలంగాణ రాష్ట్రం మంత్రివర్యులు మరియు ఉమ్మడి జిల్లాల శాసనసభ్యులు మరియు రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ చైర్మన్లు కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ విజయ్ కుమార్.

## మానవత్వాన్ని చాటుకున్న సమతా ప్రకాష్

### పార్టీ కార్యకర్త మరణం తీరని లోటు సమత ప్రకాష్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో... కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్త మరణ వార్త తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ మాట్లాడుతూ.. అమీర్పేట్ గ్రామానికి చెందిన కల్వకోలు మైసమ్మ కల్వకోల్ మైసమ్మ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అంటూ కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయం చేసి మహిళ అధ్యక్షురాలు తన మానవత్వాన్ని చాటుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... మహేశ్వర్ మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది

## అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన రామనుజం



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి.: సెప్టెంబర్ 22.: ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బి. రామానుజం సోమవారం బాధ్యతలు స్వీకరించారు అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# కల్లూరు టీటీడీ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.







నేటి శుభోదయ దినపత్రిక కల్లూరు ప్రతినిధి. పాలకుర్తి. సెప్టెంబర్ 22.: కల్లూరు పట్నం మెయిన్ రోడ్ లో గల టీటీడీ ఫంక్షన్ హాల్ మరమ్మత్తులు అనంతరం ఈరోజు టిటిడి ఫంక్షన్ హాల్ ను పున ప్రారంభించిన మట్టా దయానంద్ విజయకుమార్. టిటిడి ఫంక్షన్ హాల్ లో సామాన్య మధ్య తరగతి కుటుంబ సభ్యులు సాధారణ బడ్జెట్ మంచి చక్కని ఫంక్షన్ లు చేసుకోవటానికి వీలుగా ఈ టీటీడీ ఫంక్షనాలు ఉంది అని ప్రజలకు తెలియజేశారు. డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. కల్లూరు పట్టణ టిటిడి ఫంక్షన్ హాల్ బాధ్యతలు నిర్వహిస్తున్న కల్లూరు పట్టణ వాసులు ఎనుముల రాము యాదవ్ వృక్షిని యాదవ్ గారికి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ మట్టా దయానంద్. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ యూత్ కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు అల్లకుంట నరసింహారావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండపాలలో కొలువైన అమ్మపారు

## తొలిరోజు అంగరంగం వైభవంగా ప్రత్యేక పూజలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని వివిధ గ్రామాలలో దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతీ గ్రామంలో దాదాపు రెండు విగ్రహాల చొప్పున మండపాలలో కొలువైయ్యాయి. విగ్రహాలను ఊరేగింపు తో ఆటా, పాటలతో సందడి తో మండపాలకు చేర్చారు. తొలి రోజు బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చారు. అప్పలనరసింహాపురంలో జరిగిన కార్యక్రమంలో తోట వీరభద్రయ్య, శీలం సూర్యప్రకాష్ రావు, వెంకటనర్సయ్య, కోటేశ్వరరావు, పెద్ద వెంకటనర్సయ్య, బీ.రాంబాబు, బొమ్మకంటి ఏడుకొండలు, పర్వత రాంబాబు, చింతకాయల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం పెద్దపులినాగారం

# రోడ్డు బాగు చేయాలని జాగృతి వినతి

## తెలంగాణ జాగృతి నాయకులు పల్నాటి నరేష్ నేత




తెలంగాణ జాగృతి
రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం
పల్నాటి నరేశ్ నేత M.A
తేది.22/09/2025
శ్రీయుత గౌరవనీయులైన కలెక్టర్ రంగారెడ్డి జిల్లా గారికి,
విషయం:- రోడ్డు బాగుచేయుట గురించి.
అయ్యా,
మహేశ్వరం మండలం నాగారం గ్రామ ప్రధాన చౌరస్తా లో కొన్ని నెలలుగా రోడ్డు పూర్తిగా చెడిపోవటంతో వాహనదారులు మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలలో నీళ్ళు నిల్చిపోవటంతో వాహనదారులు క్రింద పడి గాయాలపాలు అవుతున్నారు. ఈ సమస్య పై సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదుచేసిన పట్టించుకోవడం లేదు. కావున ఈ యొక్క సమస్యను పరిష్కరించగలరని కోరుతున్నాము.
ఇట్లు
పల్నాటి నరేశ్ నేత
తెలంగాణ జాగృతి నాయకులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులినాగారం ప్రధాన చౌరస్తా రహదారి బాగు చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి నాయకులు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కి వినతిపత్రం సమర్పించారు.పల్నాటి నరేష్ నేత మాట్లాడుతూ:-గ్రామంలో రోడ్డు డామేజ్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జాగృతి తరఫున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.అతను మాట్లాడుతూ ప్రజలు పన్నులు చెల్లిస్తున్నా కనీస సదుపాయాలు కూడా అందకపోవడం దారుణం. వర్షాకాలం వచ్చేసరికి పరిస్థితి మరింత దారుణంగా మారి,ప్రమాదాలకు దారి తీస్తుంది.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మేము కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు వెంకటేష్ యాదవ్,శ్రీకాంత్,సాయికిరణ్ యాదవ్ పాల్గొన్నారు.

# నేటి శుభోదయ ఎఫెక్ట్...

## కోలాన్ గూడా.. గ్రామస్తులతో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

## పేపర్లో వచ్చే వార్తలకు స్పందించి..

### అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి


నేటి శుభోదయ
అధికారులల్లో మార్పు వచ్చేది ఎప్పుడు ...
గ్రామానికి రోడ్డు వచ్చేది ఎప్పుడు
కోలాన్ గూడా నుండి ఎలిమినేడు రోడ్డు పట్టించుకోని అధికారులు
గత పది సంవత్సరాల నుండి పట్టించుకోని అధికారులు
www.netishubhodaya.com
29 Aug 2025 - Page 6

( నేటి శుభోదయ మహేశ్వరం సెప్టెంబర్ 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా నుండి ఎలిమినేట్ వరకు రహదారి పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత పది సంవత్సరాల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కంకర పైకి తేలి మూలమలుపులలో బైకులు బోల్తా పడుతున్న రహదారి మరమ్మతులు చేయకపోవడం వల్ల ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎన్నిసార్లు ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు చెప్పిన పట్టించుకో లేదు ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపించాలి అని గ్రామస్తులు డిమాండ్ చేశారు ఫ్యూచర్ సిటీ పేరుతో అభివృద్ధి చెబుతున్న ప్రాంతానికి ఆనుకొని ఉన్న గ్రామ రహదారి ఈ విధంగా ఉండడం దారుణమని ఇకనైనా అధికారులల్లో మార్పు వచ్చి వెంటనే రోడ్డు వేయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ పేపర్లలో వచ్చిన వార్తలకు గ్రామంలో ఉన్న పెద్దలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే





స్పందించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.. కొలాన్ గూడా... గ్రామస్తులతో అక్కడ ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుని వెంటనే దీనికి శాశ్విత పరిష్కారం చూపిస్తానని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి.. ఒక నెల రోజులలో.. ఈ యొక్క రోడ్డు వేయిస్తానని మాట ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు మాజీ సర్పంచ్ గీతా గణేష్, బీసీ సెల్ అధ్యక్షుడు గురికల బీరప్ప, కర్రె బాలకృష్ణ, బండ వేణు, వెంకటేష్, రవీందర్, వి కుమార్ శ్రీకాంత్ రమేష్ ప్రవీణ్ విక్రం శ్రీనివాస్ సేలం రాజశేఖర్ నరేష్ విజయ్ శంకర్ అరవింద్ పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

## ప్రేమ్ కుమార్ గౌడ్ చేసిన సేవలు.. అంభినందనీయం

## మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం కొండారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ మహిళలకు ఉచితంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ మహిళల హక్కులు, సాంస్కృతిక



ఐక్యత, స్త్రీ శక్తిని ప్రతిబింబించే ఒక గొప్ప ఉత్సవమని అన్నారు.తరతరాల నాటి నుంచి మన తెలంగాణ ప్రాంతాల మహిళలకు ప్రత్యేకంగా గౌరవించుకోవడం మన సంప్రదాయం,మన గౌరవానికి సూచిక అని, ముఖ్యంగా బోనాలు, బతుకమ్మ పర్వదినాలలో మహిళలను పండుగ ప్రధానంగా ప్రకృతి, స్త్రీ శక్తి, సంతాన సాఫల్యతకు సంబంధించినది. బతుకమ్మ ద్వారా తెలంగాణ మహిళలు తమ జీవితం ప్రకృతి వరాల తో గల అనుబంధాన్ని బతుకమ్మ రూపంలో పూజలు చేస్తామని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర పర్వదినాలలో ముఖ్యమైన దసరా పండుగ రోజు తెలంగాణ ఆడపడుచులంత సంతోషంగా బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలని ఆకాంక్షతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఆడపడుచుకు ఉచితంగా బతుకమ్మ చీరలు అందజేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరమే మన ప్రాంత పర్వదినాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు. ఎక్కడైతే మహిళలు సంతోషంగా, స్వేచ్ఛగా ఉంటారో ఆ ప్రాంతంలో లక్ష్మీ కళకళలాడుతుందని, దేవతలు సంచరిస్తారని నానుడి ఉందని గుర్తు చేశారు. గ్రామ మహిళల సంతోషం కోసం ప్రేమ్ కుమార్ గౌడ్ సొంత ఖర్చులతో బతుకమ్మ చీరలను ఉచితంగా అందజేయడం పట్ల ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైసచైర్మన్ ఈట గణేష్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, కేశంపేట్ మాజీ సర్పంచ్ వెంకటట్ రెడ్డి, శ్రీశైలం గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, పాపిరెడ్డి కూడ లక్ష్మీనారాయణ, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు, అల్వాల సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్, సీనియర్ నాయకులు సాజిద్, మాజీ కో ఆప్షన్ నెంబర్ జమాల్ ఖాన్, పీఎసిఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పి. అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు బాలరాజ్, నవీన్ వెంకటేష్, దశరథం, యాదయ్య, శ్రీను, రాజు, రామ్ రెడ్డి, కంచుకోట బాలరాజు తదితరులు మరియు గ్రామ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ మిత్ర బృందం ఉదయ్ కుమార్, దశరథం, అరవింద్, శేఖర్, రామకృష్ణారెడ్డి ,శ్రీశైలం, లింగం, రాములు, ఆసిఫ్ , శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ గౌడ్, కర్ణాకర్ ,ఆగం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరంసెప్టెంబర్ 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపిన సందర్భంగా,అమ్మవారికి మొదటి పూజ అనంతరం మాజీ మేయర్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి దర్శించుకున్నారు.ఉత్సవంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,ఎర్ర జైహింద్,మరియు నాయకులు టేకుల శశిధర్ రెడ్డి,వంగేటి కొండల్ రెడ్డి,టేకుల సుధాకర్ రెడ్డి,తూళ్ళ నరహరి గౌడ్,ఇక్కడే కొండల్,గండికోట యాదయ్య,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఉత్సవం సాంప్రదాయ రీతిలో,భక్తిభావంతో జరగడం విశేషం.

# చిరు ప్రస్థానానికి 47 ఏళ్లు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: కొణిదెల శివ శంకర వర ప్రసాద్, చిరంజీవిగా మారి నేటికి 47 ఏళ్లు. సరిగ్గా 47 ఏళ్ల క్రితం ఇదే రోజు 'ప్రాణం ఖరీదు' సినిమా విడుదలైంది. చిరంజీవిని వెండి తెరకు పరిచయం చేసిన చిత్రమది. ఆ తరవాత చిరంజీవి అంచలంచెలుగా ఎదిగి సుప్రీం హీరోగా, మెగాస్టార్ గా ఎదిగిన వైనం అందరికీ చిరపరిచితమే. ఒక్కో అడుగూ వేసుకొంటూ ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఒక్కో ఇటుకా పేర్చుకొంటూ, ఇప్పుడు ఏకంగా ఓ సామ్రాజ్యాన్ని స్థాపించారు మెగాస్టార్. ఇండస్ట్రీ రికార్డులు ఎలా కొట్టాలో, వాటిని ఎలా తిరిగరాయాలో చిరంజీవికి తెలిసినంతగా ఇంకెవ్వరికీ తెలీదేమో..? నటనలో, స్టైల్ లో, డాన్స్ లో, ఎంటర్టైన్‌మెంట్ పంచడంలో చిరు ఓ ప్రత్యేకమైన దారి ఏర్పాటు చేసుకొన్నారు. ఆ దారే చాలామంది హీరోలకు రహదారిగా మారి స్ఫూర్తిని పంచింది. మాస్ హీరో ఎలా ఉండాలో, ఎలా ఉంటాడో వెండి తెరకు చూపించిన స్టార్ చిరంజీవి. నేల, బెంచి, బాల్కనీ ఈ కేటగిరీలన్నీ ఏకం చేసి అందర్నీ అభిమానులుగా మార్చుకొన్న స్టార్ చిరంజీవి. అందుకే 47 ఏళ్ల ఈ ప్రస్థానం ఇంకా దిగ్విజయంగా సాగుతూనే ఉంది. ఈ ప్రయాణంలో 155 చిత్రాల్ని పూర్తి చేసుకొన్నారు. రాబోయే మూడేళ్లలో కనీసం మరో 5 సినిమాలైనా చేయగలరు. మెగాస్టార్ 50 ఏళ్ల పండగను ఇండస్ట్రీ అంతా ఘనంగా జరుపుకోవాల్సిన అవసరం ఉంది. ఆ తరుణం కోసం మెగాఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తన నటనా ప్రస్థానంలో 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తన అభిమానులకు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు చిరంజీవి. ప్రేక్షకుల ఆశీస్సుల వల్లే ఈ ప్రయాణం సాధ్యమైందని, తనకొచ్చిన అవార్డులు, రివార్డులూ, పేరు ప్రఖ్యాతులూ ఇవన్నీ అభిమానుల ఆశీర్వాదబలం వల్లే అని, ఇక ముందు కూడా ఈ అభిమానం, ప్రేమ ఇలానే కొనసాగాలని ట్వీట్ చేశారు చిరంజీవి.

# అబూజ్ మడ్ దండకారణ్యం లో ఎదురు కాల్పులు

## ఇద్దరు మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యులు మృతి

## ఎ కే 47 స్వాధీనం, ఇన్సాస్ రైఫిల్ స్వాధీనం



KOSA @ Kadari Satyanarayan Reddy
Central Committee Member (CCM)
CPI (Maoist)

ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: చతిస్గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా సరిహద్దుల్లోని అబుజ్ మడ్ అటవీ ప్రాంతంలో సోమవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు ఎదురు కాల్పులు జరిగాయి. అబుజ్ మడ్ అడవిలో భారీ సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందుకున్న నారాయణపూర్ ఎస్పీ రాబిన్ సన్ , భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాలని భద్రత దళాలను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు భద్రత దళాలు అబూజ్మడ్ దండకారణ్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. మావోయిస్టులు అలికిడితో ఆగి ఆగి కాల్పులు జరపటం జరిగింది. ఈ కాల్పులలో ఒక అగ్ర నేతతో పాటు, మరో మావోయిస్టు మృతి చెందినట్లు సమాచారం. కాల్పుల అనంతరం ఘటన స్థలంలో పరిశీలించగా రెండు మావోయిస్టు మృతదేహాలు కనుగొన్నారు. వారి వద్ద ఉన్న ఏకే 47, మరోఇన్సాస్ రైపిల్, బి జి ఎల్ లాంచర్ , భారీ సంఖ్యలో ప్రేలుడు సామాగ్రి, విప్లవ సాహిత్యం, ప్రచార సామాగ్రి, ప్రతి రోజు ఉపయోగించే వస్తువులు భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను గుర్తించారు. ఒకరు సెంట్రల్ కమిటీకి చెందిన తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ కు చెందిన కట్టా రామచంద్రారెడ్డి (63) కాగా, మరొకరు, సెంట్రల్ కమిటీ సభ్యులు, ఇతని పై 40 లక్షల రివార్డు కలదని, మరొకరు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ నెంబర్ కడారి సత్యనారాయణరెడ్డి(67) ఎలియాస్ గోపన్న, (ఇతనిపై 40 లక్షలు రివార్డ్ ) తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ గా గుర్తించినట్లు భస్తర్ రేంజ్ ఐ జి పి సుందర్ రాజ్ పట్వా తెలిపారు. .



KOSA @ Kadari Satyanarayan Reddy
Central Committee Member (CCM)
CPI (Maoist)



RAJU @ Katta Ramachandra Reddy
Central Committee Member (CCM)
CPI (Maoist)



RAJU @ Katta Ramachandra Reddy
Central Committee Member (CCM)
CPI (Maoist)

# మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా

## జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి

మంథని/పెద్దపల్లి, సెప్టెంబర్ -22 (నేటి శుభోదయ) : అక్టోబర్ 6 లోపు మైనార్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పేద మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన, రేవంతన్న కా సహారా అనే పథకాలను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద పేద మైనారిటీ (ముస్లిం, సిక్, బుద్ధిష్టు, జైన్స్, పార్సి) లకు 50 వేల రూపాయలు, రేవంతన్న కా సహారా యోజన పథకం కింద ఫకీర్ , దూదెకులు, పేద ముస్లిం అభివృద్ధికై మోపెడ్ లు, బైకులు, ఈ-బైక్ లో కొరకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు https://tgobmms.cgg.gov.in ద్వారా అక్టోబర్ 6 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, రేషన్ కార్డు చిరునామా రుజువుగా తప్పనిసరిగా జత పరచాలని అన్నారు. దరఖాస్తుదారుడి వయో పరిమితి 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, ఒక సంవత్సరంలో ఒకరికి మాత్రమే ఆర్థిక సహాయం ఇవ్వబడుతుందని, గత 5 సంవత్సరాల నుంచి టి.జి.ఎం.ఎఫ్.సి నుంచి ఆర్థిక సహాయం తీసుకున్నవారు అర్హులు కాదని అన్నారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పథకం కింద దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు తప్పనిసరిగా 5వ తరగతి ఉత్తీర్ణత ఆ పై చదివి ఉన్నవారు అర్హులని, జిల్లాలోని అర్హులైన మైనారిటీ అభ్యర్థులు గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్.హెచ్. హైవే నిర్మాణానికి భూ సేకరణ పూర్తి చేయాలి.....

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## జాతీయ రహదారుల భూ సేకరణ పురోగతిపై

## జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి



మంథని /పెద్దపల్లి, సెప్టెంబర్ -22, నేటిశుభోదయ: జాతీయ రహదారుల నిర్మాణానికి గడువు లోగా భూ సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం సోమవారం హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర సిఎస్ కె.రామ కృష్ణ రావు లతో కలిసి జాతీయ రహదారుల నిర్మాణం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 6 లైన్ల విస్తరణ, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్ డిండి ఎన్ హెచ్ 764 నాలుగు లైన్ల విస్తరణ, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల విస్తరణ, హైదరాబాద్ మంచిర్యాల కారిడార్ 4 లైన్లో గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనుల అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్ లు, ఇతర



ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్.హెచ్ అధికారులు , రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారులకు మొదటి ప్రాధాన్యతగా భూ సేకరణ పూర్తి చేయాలని అన్నారు.ఎన్.హెచ్ 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ఈ రొడ్డు పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ భూ బదలాయింపు వేగవంతం చేయాలని, ఆర్డీవో స్థాయి అధికారులకు ప్రత్యేక బాధితులు అప్పగించాలని సీఎం సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులనిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయ భూములు గుర్తించి అడవుల పెంపకం పనులు ప్రారంభించాలని, అటవీ శాఖ ద్వారా అవసరమైన అనుమతులు త్వరగా సాధించేందుకు అధికారులుసమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ. శివయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. పాలకుర్తి సెప్టెంబర్ 22.: ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం పండుగ అయినటువంటి అతిపెద్ద దసరా పండుగ సందర్భంగా సత్తుపల్లి పట్నంలో వాడ వాడ బతుకమ్మ ఉత్సవాల ఘనంగా జరుగుతున్నాయి దుర్గమ్మ అమ్మవారి సాక్షిగా మహిళలు పట్టణంలోని అన్ని కాలనీలలో వివిధ రకాలైన రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు జోహార్ నగర్ గుడిపాడు అంబేద్కర్ నగర్ ద్వారకాపూర్ కాలనీ జలగం నగర్ గాంధీనగర్ వెంగళరావు నగర్ ద్వారకాపురి కాలనీ విరాట్ నగర్ అయ్యగారి పేట ఎన్టీఆర్ నగర్ హనుమాన్ నగర్ విద్యానగర్ రాజీవ్ నగర్. పట్టణంలోని. వివిధ దేవాలయాల వద్ద బతుకమ్మ సంబరాలు చేసుకుంటూ పిల్లలు మహిళలు ఉత్సాహంగా పాల్గొంటారు.



# వెళ్లి రావమ్మ గౌరమ్మ..

## కోలాన్ గూడలో 2వ రోజు బతుకమ్మ వేడుకలు

### మొదటి రోజు ఎంగిలిపువ్వు బతుకమ్మ.. 2వ రోజు బతుకమ్మ సంబరాలు



(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గుడా గ్రామంలో.. ఆడపడుచులు.. రెండో రోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది . ఒకవైపు వర్షం వస్తున్న.. మహిళలు మాత్రం ఏ మాత్రం తగ్గకుండా మన సంస్కృతి గ్రామంలో ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ.. చిన్నలు పెద్దలు మహిళలందరూ కూడా గ్రామంలో కుల మతాలకు అతీతంగా.. ప్రతి ఒక్కరూ పాల్గొని రెండో రోజు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది

# ప్రభుత్వం ద్వారా భారీ సహాయం చేయిస్తా

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### వైద్య విద్యార్థి వంశీకృష్ణకు ఆర్థిక సహకారం, సన్మానం

### యువ నాయకుడు కేకే కృష్ణతో కలిసి పాతికవేల వితరణ



షాద్ నగర్,సెప్టెంబర్22(నేటి శుభోదయ):నిరుపేద వైద్య విద్యార్థి వంశీకృష్ణకు ప్రభుత్వం ద్వారా పెద్ద సాయం చేసేందుకు కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. చెగిరెడ్డి ఘనాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వైద్య విద్యార్థి వంశీకృష్ణకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో చదువుకునేందుకు ఆటంకాలు ఏర్పడ్డాయి ఈ విషయం హాలో షాద్ నగర్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరో యువ నాయకుడు కేకే కృష్ణ సోమవారం విద్యార్థికి పాతికవేల రూపాయలు నగదు అందజేశారు.అదేవిధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థి వంశీకృష్ణకు శాలువాతో సత్కరించారు.పేద విద్యార్థులు ఎంతో కష్టపడి గ్రామీణ స్థాయిలో బాగా చదువుకొని నేడు విద్యలు రాణిస్తున్నారని ఇది ఎంతో హర్షించదగ్గ పరిణామం అని అన్నారు.అతని చదువుకు ఇంకా ప్రభుత్వం ద్వారా ఏదైనా మంచి ఉపకారం జరిగేలా చూసే బాధ్యత తనదని ప్రకటించారు.తన అనుచరుడు కేకే కృష్ణ ద్వారా పాతికవేల రూపాయలు ఇస్తున్నందుకు ఆయనకు అభినందించారు ప్రతి సంవత్సరం పాతికవేల రూపాయలు ఆ విద్యార్థికి అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు.పేద విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలబడుతుందని అదేవిధంగా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కూడా ఎల్లవేళలా అండగా ఉంటారని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా కేకే కృష్ణ మాట్లాడుతూ..డబ్బుల కారణంగా పేదవాళ్ల చదువులు ఆగిపోకూడదని సమాజంలో మానవతా దృక్పథంతో నిరుపేద విద్యార్థులను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ అందరు ముందుకు వస్తారని గుర్తు చేశారు.ఈ విషయాన్ని సభ్య సమాజానికి తెలియజేసిన హాలో షాద్ నగర్ సంస్థకు కేకే కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో వైద్య విద్యార్థి వంశీకృష్ణకు తామంతా అండగా నిలబడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## గోకవరం ఎల్ఐసి కార్యాలయంలో

## లియాఫీ ఆధ్వర్యంలో పాలసీలపై జీరో జీఎస్టీ వేడుకలు



నేటి శుభోదయ గోకవరం: గోకవరం ఎల్ఐసి కార్యాలయం ఆవరణంలో ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్,లియోఫీ ఆధ్వర్యంలో సోమవారం పాలసీలపై జీరో జీఎస్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రెటరీ నాగారపు నాగరాజు మాట్లాడుతూ పాలసీదారులకు ప్రీమియం మీద జివెస్టి వేయడం వల్ల చాలా ఇబ్బందిపడి,మరల పాలసీ చేయడానికి పాలసీదారులు వెనుకాడేవారని.లియాపీ ఆధ్వర్యంలో బ్రాంచ్ స్థాయిలోనూ,డివిజన్ స్థాయిలోనూ,జోనల్ స్థాయిలోనూ చివరికి సెంటర్ స్థాయిలోనూ మా మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ ప్రోత్సాహంతో జీఎస్టీ పై పోరాటం చేసి ఈరోజు ఇన్సూరెన్స్ పాలసీల మీద జివెస్టి తొలగించడంతో డబ్బులు ఆదా అవుతాయని పాలసీదారులు,ఎక్కువ వ్యాపారం చేయొచ్చని ఏజెంట్లు సంతోషం వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు తలారి సూర్య ప్రకాశ రావు మాట్లాడుతూ లియాఫి పిలుపుమేరకు పోరాటం ఫలితంగా ఏజెంట్ మిత్రులు ఎన్నో లాభాలు పొందారని అందులో ముఖ్యంగా మెడి క్లైమ్, గ్రాడ్యుటి అని తెలియజేశారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీ గోపీనాథ్ గుప్తా మాట్లాడుతూ లియాఫీ వలననే పాలసీలపై జీరో జీఎస్టీ తగ్గించుకో గలిగామని, సహకరించిన మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కు,ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం కు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రచారం ద్వారా కార్పొరేషన్ కి,కేంద్ర ప్రభుత్వానికి,సమాజానికి తెలియజేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ,నాతోటి ఏజెంట్ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎల్ఐసి కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు నోరు తీపి చేసుకుని ఆనందోత్సవాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వాకచర్ల రామకృష్ణ, పట్నాయక్,పైడాడ రాజు,తాటికొండ సుబ్రహ్మణ్యం,పడమటి నాగేశ్వరరావు, కరిబండి నాగేశ్వరరావు,కరిబండి విష్ణుమూర్తి,మసి ముక్కుల రామకృష్ణ, అడపాశివ,పులపర్తి వరప్రసాద్,టి రామారావు,మెప్పెల్లి జయరాజు తదితర ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ పసుమర్తి జన్మదిన వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ఏకైక ఆర్యవైశ్య కార్పోరేటర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతూ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మన 36 డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం వాసవి క్లబ్



అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా అన్నదాన కార్యక్రమం వారి నివాసం పొట్టి శ్రీరాములు రోడ్డులో వారి ఇంటిముందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , ఎస్ బిఐటి విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ, విన్ డైమండర్, కేసిజిఎఫ్కే కడవెండి శ్రీనివాస్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ విసి పసుమర్తి నాగలక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకి పుట్టినరోజు నాడు అన్నదానం చేయడం, అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పది అని కొనియాడారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఖమ్మం సెక్రటరీ వెచ్చా కృష్ణమోహన్, ట్రెజరర్ పసుమర్తి శ్రీనివాసరావు, గాంధీ చౌక్ వాసవి క్లబ్ అధ్యక్షురాలు గన్నారం వాసవి, వెచ్చ వీణ, ధనారపు లక్ష్మీ భవాని, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్య అభివృద్ధికి తోడ్పడుతున్న చేతన ఫౌండేషన్ అభినందనలు -ఎస్సై రామారావు



వైరా సెప్టెంబర్ 22 నేటి శుభోదయ: వైరా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుష్పల రామారావు విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కృషి చేసి ఉన్నత విద్యను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. విద్యా అభివృద్ధి కోసం పనిచేస్తున్న చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు

# ఒక్కేసి పువ్వేసి చందమామ

### బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో

### చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా

### వైరాలో పట్టణంలో వెల్లీ విరిసిన బతుకమ్మ వైభవం

### సాయిబాబా మందిరం వద్ద బతుకమ్మ పాటలతో కోలాటాలతో మహిళల సందడి



వైరా.సెప్టెంబర్ 22 నేటి శుభోదయ: తెలంగాణ సంస్కృతి ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరం వైరాలో వాడ వాడల పల్లెల్లో మొదలైంది. తంగేడు గునుగు గుమ్మడి కట్ల గులాబీ బంతిపూల తో అందంగా పేర్చిన బతుకమ్మలు చుట్టూ ఏమేమి పువ్వప్పునే గౌరమ్మ ఏమేమి కాయప్పునే బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడిన మహిళ లు తొమ్మిది రోజులు పాటు సాగే బతుకమ్మ వేడుకలు ఆదివారం అట్టహాసంగా శ్రీకారం చుట్టింది





పల్లె నుంచి పట్టణం దాకా ప్రతి ఊర్లో ప్రతి వీధిలో పండుగ శోభ సంతరించుకోగా ఎక్కడికక్కడ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వైరా సాయిబాబా మందిరంలో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపువ్వు బతుకమ్మ బతుకమ్మ వేడుకలను ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తలపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి





లగడపాటి బోస్ మాదినేని దుర్గాప్రసాద్ మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు కోలాట బృందం రంగా వాసవి రాయల అన్నపూర్ణ సుగ్గల మాధవి మిట్టపల్లి రాజ్యలక్ష్మి మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి సంధ్య పాల్గొన్నారు మహిళలు ఇంటి వద్ద తీరక్క పూలతో అందమైన బతుకమ్మ లను పేర్చి అందులో పసుపుతో గౌరీదేవిని ప్రతిష్టించి ప్రత్యేక ఆరాధన లు చేసి తల్లి చల్లంగా చూడాలని ప్రణమిల్లారు.సాయంత్రం బతుకమ్మలను కూడళ్ళ వద్దఉంచారు.ఆటపాట లతో వైరా గాంధీ చౌక్ మహాలక్ష్మి అమ్మవారి గుడి సాయిబాబా మందిరం శ్రీ కోదండ రామాలయం లో మహిళలు పాటలు పాడుతూ కోలాటాలతో హొరెత్తించారు. ఆడపడుచులు అంతా సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ల చుట్టూ సామూహికంగా తిరుగుతూ బతుకమ్మ పాటలకు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఆడి పాడి పూల పండుగకు వన్నెతెచ్చారు. సాయిబాబా మందిరంలో ఈరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు మందిరంలో మిద్దె సుబ్బారావు వెంకటరమణ దంపతులు రంగా సింహాద్రి ఝాన్సీ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు

## కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ

### పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా సెప్టెంబర్ 22 నేటి శుభోదయ: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూవైరా నియోజకవర్గంలో పేద ప్రజల సంక్షేమం కోసం వారి యొక్క



అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తుంటే వాటన్నిటిని ఈ నియోజకవర్గాల్లో పరిపుష్టగా అమలుపరుస్తూ.దాంతో భాగంగా నియోజకవర్గ అభివృద్ధిని ప్రజల అవసరాల నిమిత్తం అభివృద్ధి పదాలలో నడుపుకుంటూ ప్రజల సంక్షేమమే ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుంటే మన నియోజకవర్గంలో ప్రతి ఒక్క పేదవారికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంలో మీ అందరి సహకారంతో నేను ఈరోజు మీ అందరికీ సేవ చేసే భాగ్యం నాకు కలిగింది ఈరోజు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు నియోజకవర్గంలో యొక్క అమూల్యమైన ఓటు నా కేసి నన్ను ఈ రోజు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మీ అందరికీ రుణపడి ఉంటానని మీ అందరి సంక్షేమమే నా లక్ష్యం అని సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను హాస్పటల్లో ఇబ్బంది పడి ఆర్థిక స్తోమత ఆరోగ్యం మెరుగుపరటానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయం అందిస్తాను అని అన్నారు ఆర్థిక సహాయాన్ని ఈ నియోజకవర్గంలో ఎంతోమందికి నిమ్స్ హాస్పటల్లో వైద్యం నిమిత్తం ఎల్ఓసిలు అందించి మరి ఆరోగ్యం మెరుగుపడటానికి సహకరించటం జరుగుతుంది. అని అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, దాసరి దానియేలు, దెబ్బల సౌజన్య, బోళ్ళ గంగారావు, మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చ బుజ్జి, పమ్మి అశోక్, దర్నా రాశేఖర్, జవ్వాజి నాగరాజు, తెళ్ళురి వీరయ్య, జయరాజు, నాగనబోయిన కృష్ణ, తోటకూర గోపి తదితర గార్లు పాల్గొన్నారు

## సంవత్సర క్రితం తప్పిపోయిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన వైరా పోలీసులు

### కృతజ్ఞతలు తెలిపిన హరికృష్ణ రెడ్డి కుటుంబం సభ్యులు



వైరా సెప్టెంబర్ 22 నేటి శుభోదయ:వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామానికి చెందిన బాదం హరికృష్ణ రెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేక రోడ్లు వెంబడి తిరిగేవాడు,గత సంవత్సర క్రితం వైరా పట్టణం నుండి తప్పిపోయినాడు. కుటుంబ సభ్యులకు కూడా హరికృష్ణా రెడ్డి గురించి వేతకడం మానవేశారు. ఈ క్రమంలో మంగళవారం ఖమ్మం అన్నం పౌండేషన్ నిర్వాహకులు అన్నేం శ్రీనివాసరావు ఓ పని విషయంలో విజయవాడ ఇబ్రహీంపట్నం వెళ్లిన అన్నేం శ్రీనివాసరావు బస్టాండ్ లో గడ్డం పెంచుకొని కుళ్ళిన పదార్థాలు తింటున్న వ్యక్తి చుసి అతని వద్దకు వద్దకు వెళ్లిన శ్రీనివాసరావు నీ పేరు ఏమిటి నీ ఊరు ఏమిటి అని అడగగా నా పేరు హరికృష్ణ మా ఊరు వైరా మండలం సోమవారం అని చెప్పాడు విషయం తెలుసుకున్న అన్నేం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నెం శ్రీనివాసరావు వైరా పోలీసులకు సమాచారం అందించడంతో పుష్పాల



రామారావు హరికృష్ణ వివరాలను స్వీకరించి వైరా పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. వైరా సీఐ సాగర్ ఎస్సై రామారావు సమక్షంలో అన్నం శ్రీనివాసరావు హరికృష్ణ రెడ్డిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.హరికృష్ణ రెడ్డి చాలా రోజులు కనిపించకుండా పోయి ఈరోజు కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించడం పట్ల వారు అన్నం శ్రీనివాసరావు వైరా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు

# గద్దెలో శరన్నవరాత్రులు ప్రారంభం

### గజమాలతో ఊరేగింపు



గోకవరం నేటి శుభోదయ.: గోకవరంలోని శ్రీ వీరభద్రుని గద్దెలో కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సోమవారం ప్రారంభమయ్యాయి



అమ్మవారు మొదటి రోజు బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారుఆలయ అర్చకుల కృష్ణ శర్మ మరియు బుజ్జి శర్మల ఆధ్వర్యంలో పేరూరు నాగ వెంకటాచారి దంపతుల చే అమ్మవారి కలశ స్థాపనతో పూజలు ప్రారంభమయ్యాయి అమ్మవారి ఆలయమంతా



ఒక భక్తుడు దంపతులు చే పుష్పాలంకరణ చేయబడింది ప్రతి సంవత్సరం మాదిరిగా రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ అడపా లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులచే అమ్మవారికి ఇచ్చిన గజమాలను గ్రామమంతా ఊరేగిస్తూ పూజలు అందించిన తర్వాత అమ్మవారికి అలంకరించారు. ఆర్యవైశ్య యూత్ సభ్యులు సుమారు 12 కేజీల లడ్డు నీ అమ్మవారికి అందించారు. పూజల అనంతరం గద్దె కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు అధ్యక్షులు వాక చర్ల రవి ఆధ్వర్యంలో నార్త్ జోన్ డిఎస్పి శ్రీ శ్రీకాంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ మరియు గోకవరం సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ లను ఉత్సవాలకు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆహ్వానించారు ఆర్యవైశ్య మహిళల ఆలయంలో లలితా సహస్ర పారాయణ నిర్వహించబడింది

## ఏపీఆర్ సినీ క్రియేటివ్ వర్క్స్ తొలి సినిమా షూటింగ్ విజయవంతం విజయ్, సీతల్ భట్ ప్రధాన పాత్రల్లో

### ఎస్వి ఇన్ఫ్రా చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 22:): రంగారెడ్డి జిల్లా: ఏపీఆర్ సినీ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై ప్రభు సూర్య దర్శకత్వంలో, శ్రీనివాస్ మేడిగ నిర్మిస్తున్న తొలి చిత్రం షూటింగ్ విజయవంతంగా పూర్తి అయ్యింది.ఈ చిత్రంలో విజయ్ హీరోగా,సీతల్ భట్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.అలాగే రవివర్మ,జ్యోతి,చిత్రం శ్రీను ప్రధాన పాత్రల్లో నటించారు.నిర్మాత సన్నిహితుడు ఎస్వి ఇన్ఫ్రా చైర్మన్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు,తెలుగు భాష పితామహుడు శ్రీ గిడుగు రామ్మూర్తి పంతులు ముని మనుమరాలు క్రాంతికృష్ణ హోం మినిస్టర్‌గా పవర్ఫుల్ పాత్రలో నటించారు.సినిమా టైటిల్ పోస్టర్ ప్రముఖ నటుడి చేతుల మీదుగా విడుదల కానుంది అని తెలిపారు.సాంకేతిక జట్టు:దర్శకత్వం:ప్రభు సూర్య,డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: కె.వి గోలంధర్రచయిత: రవితేజ కమ్మంపాటి,సంగీతం: మహావీర్,నిర్మాత: శ్రీనివాస్ మేడిగ

## దసరా శరన్నవరాత్రుల భాగంగా పెద్దమ్మ తల్లికి రాజరాజేశ్వరి దేవి అలంకారం



యాడికి సెప్టెంబర్ 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బందారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లో ఉన్న పెద్దమ్మ తల్లి



ఆలయంలోదసరానవరాత్రి ఉత్సవాలు ప్రారంభించడం జరిగింది. శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లికి ఆశ్వీజ మాస శుద్ధ పాడ్యమి సోమవారం మొదటి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం ఉదయం సుప్రభాత సేవ గంగా స్నానం పట్టు వస్త్రాల సమర్పణ పంచామృతాభిషేకం హోమాది కార్యక్రమాలు నైవేద్య సమర్పణ మహా మంగళహారతి శాస్త్రోపవేతంగా వేద పండితుల సమక్షంలో పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దాదాపుగా 600 మందికి పైగా భక్తులు రావడం తీర్థ ప్రసాద స్వీకరించడం జై పెద్దమ్మతల్లి అని నినాదాలతో ఆలయ ప్రాంగనమంతా మారు మోగింది. సాయంత్రం 6 గంటలకు కుంకుమార్చన మణిద్వీప వర్ణన భక్తి పాటలతో భజన కార్యక్రమం పంచహారతులు మొదలైన తీర్థ ప్రసాదాల కార్యక్రమాలు నిర్వహించారు . నవరాత్రుల్లో మొదటి రోజున పెద్దమ్మ తల్లికి 21 కేజీల కంచు గంట తయారు చేయించడం జరిగిందని పెద్దమ్మ తల్లి ఆలయ వృద్ధి కమిటీ వారు తెలియజేశారు...

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరి శంకర్ గౌడ్ నీ కలిసిన ఆనంద గౌడ్



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి పాలకుర్తి. సెప్టెంబర్ 22.: హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గౌడ జర్నలిస్టుల సంఘ అధ్యక్షుడు ఆనంద గౌడ్



నూతన పార్టీ అయినా టి ఆర్ పి పార్టీని బలోపేతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల బీసీ ఎస్సీ ఎస్టీ నిరుపేద ప్రజలకు న్యాయం చేయడమే ఈ పార్టీ ముఖ్య ఉద్దేశం అని జరిగిపోయిన ప్రభుత్వం ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ఏమి చేయలేదని ప్రజలు కష్టాలు వీరికి తెలవవు ప్రజలతో మమేకమైన మల్లన్న నూతనంగా పార్టీ స్థాపించి ఉత్తేజాన్ని బీసీ ప్రజలకు ముందుంటానని కష్టసుఖాలు తెలిసిన వాడు మన మల్లన్న ఈ కార్యక్రమంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర నాయకులు నర సాగౌడ్ అరుణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు మారగాని వెంకటేష్ నివాసాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు మారగాని వెంకటేష్ ( వెంకట్) కు చెందిన గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం అయైంది. ఈ ప్రమాదంలో సుమారు నలభై లక్షల రూపాయల మేర ఆస్తి దగ్ధం అయి నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. జరిగిన నష్టానికి పరిహారం అంచనా వేసి పరిహారం కోసం తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంట కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వడ్డే బోయిన నరసింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు యర్రగర్ల, కార్పొరేటర్ కమర్తపు మురళి తదితరులు పాల్గొన్నారు.

## రేఖ ముత్తయ్య ప్రథమ వర్ధంతి



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 ( నేటి శుభోదయ) : తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామంలో సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు రేఖ ముత్తయ్య ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జల్లేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ రేఖా ముత్తయ్య కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసి జల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అర్నిషలు కృషిచేసిన ఒక మహోన్నత వ్యక్తిఅని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బానోతు వెంకన్న, చిప్పరపల్లి రమేష్, చింతల వెంకన్న, తురక వేణు, రేఖ రామారావు, దడిదల అశోక్, గుగులోతు వీరన్న, తేజావత్ ఉపేందర్, దండ్యాల లక్ష్మణరావు, రేఖ యాదగిరి, తురక దినేష్, అనపర్తి రవి, సీతారాములు, వల్లభినేని మధు, కే వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి తగు ప్రశ్నావళి







తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ శీతాకాల ప్రత్యేక శిబిరం మూడవ రోజున వాలంటీర్స్ కు సమస్యల సాధనకు తగు పరిష్కారానికి వీలుగా ప్రశ్నావళి 50




ప్రశ్నలతో అందజేసి వారి నుండి పరిష్కారం మార్గ సమాధానాలు తీసుకోవడం జరిగింది. పగలు గ్రామ యువతతో కలిసి వాలంటీర్స్ గ్రామంలో వివిధ మార్గాలలో స్వచ్ఛభారత్ నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కు వెదుల చెరువు గ్రామస్తులు కాంపాటి బాబురావు 50 భోజన ప్లేట్స్ గ్లాసులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా శిబిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ఎన్ఎస్-ఎస్ పీవో నారాయణరావు ఆధ్వర్యంలో దాత చేతుల మీదగా వాలంటీర్లకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు కాంపాటి బాబు, నేరేడు సత్యం, కళాశాల సిబ్బంది హాజరయ్యారు.

## కోతి కరిచిన బాధితులకు అండగా రాజారం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు..



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 ( నేటి శుభోదయ): తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో ఇటీవల కోతుల దాడిలో గాయపడిన బాధితులకు చేకూరి జానమ్మ, నాగమ్మ లకు సోమవారం రాజారం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ?10,000/- (ఒక్కరికి ?5000/- చొప్పున)లి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బాధితులు గ్రామ బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కోతుల, కుక్కల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలి : గ్రామస్తుల డిమాండ్. రాజారం గ్రామంలో కోతులు కుక్కలు గుంపుగా తిరుగుతూ చిన్నపిల్లలు, వృద్ధులను ఇబ్బందులకు గురించేస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడి ఇంట్లో వున్నా ధాన్యన్ని, వస్తువులను చిందరావందర చేస్తూ గ్రామ ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురించేస్తున్నాయి. కావున అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్,రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 22 (నేటి శుభోదయ): జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను సోమవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,రాష్ట్ర ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈఓ హరిసింగ్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఈవీఎం నోడల్ అధికారి ప్రసాద్ తదితరులు పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ పరిశీలన జరిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్ లు,ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు.సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన కలెక్టర్,అవి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు.ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్లు,ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్,జితేందర్ తదితరులు ఉన్నారు.

# ‘ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటాము..

### సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు, ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలి.’

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

### తొలి సారిగా జిల్లా కలెక్టర్ హెూదాలో పి.జి.ఆర్.ఎస్ కు హాజరైన కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.) : జవాబుదారీతనం కలిగిన పౌర సేవలు అందించే క్రమంలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హామీ ఇచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో పిజి ఆర్ ఎస్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హెూదాలో తొలిసారిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా డివిజన్ మండల సచివాలయ స్థాయిలో పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామన్నారు. అర్హత కలిగిన అర్జీల పరిష్కారం చూపే దిశలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి వ్యయ ప్రయాసలకి లోనూ కాకుండా ఇంటి వద్దనే ఉండి తమ సెల్ ఫోన్లు ద్వారా 1100 టోల్‌ఫ్రీ నంబర్ ఫోన్ చేసి తమ అర్జీల స్థితి తెలుసుకునే అవకాశం ఉందని వివరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ శానిటేషన్ నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకూడదన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. వాటర్ ట్యాంకుల శుభ్రత, చెత్త నిల్వలు తొలగింపు వంటి చర్యలను పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ లను చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ రోజు పిజిఆర్ఎస్ లో మొత్తం 178 దరఖాస్తులు స్వీకరించగా ద్వారా శాఖల వారీగా రెవెన్యూ (64 అర్జీలు), పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (35 అర్జీలు), పోలీసు (19 అర్జీలు), వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాలు (11 అర్జీలు), మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ (10 అర్జీలు), విద్యుత్, హౌసింగ్, పాఠశాల విద్య, వ్యవసాయం, జలవనరులు, ఐ సీ డి ఎస్ , వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్లు , పరిశ్రమలు మరియు వాణిజ్యం రవాణా, రోడ్లు మరియు భవనాలు, పర్యావరణం, అటవీ, శాస్త్ర మరియు సాంకేతికత, మైనారిటీ సంక్షేమం తదితర శాఖల కి చెందిన 39 అర్జీలు స్వీకరించడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాలకు చెందిన అధికారులకి అందచెయ్యడం జరిగిందని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# రైతులకు అవసరమైన యూరియాను వెంటనే అందించాలని

### పత్తి క్వింటా10,075 లు నిర్ణయించాలి. ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు డిమాండ్




తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 ( నేటి శుభోదయ): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తున్నాయి. రెండు ప్రభుత్వాలు మేము రైతు పక్షపాతలమని, ఉత్తర కుమార ,"ప్రగల్భాలు"పలుకుతున్నారు. ప్రజల జీవనాధారమైన వ్యవసాయ రంగాన్ని నడ్డి విరచడానికి, చేసే ప్రయత్నాలన్నిటిని రైతాంగం పాలకవర్గ విధానాల్ని రైతాంగానికి స్పష్టంగా అర్థమవుతున్నాయి. అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) తిరుమలాయపాలెం మండల కమిటీ సోమవారం తిరుమలాయపాలెం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ప్రజావాణిలో డిప్యూటీ తాసిల్దార్ సుధీర్ గారికి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి రావలసిన 9.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా లో కేంద్ర ప్రభుత్వం కావాలని కోతలు విధిస్తూ వస్తుంది. ప్రస్తుతం పంటలన్నీ ఖాతాపూత దశలో ఉన్నాయి. ఇటువంటి తరుణంలో రైతాంగానికి యూరియా అందుకుంటే పంటల దిగుబడి తగ్గి రైతాంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోబూసలాటలతో రైతాంగాన్ని బలి చేయవద్దని, విజ్ఞప్తి చేస్తున్నాం. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమెరికా దేశంతో పరస్పర వాణిజ్య ఒప్పందాల పేరుతో చేసుకున్న 11% సుంకాన్ని ఎత్తివేయడాన్ని యావత్ రైతాంగం నిరసన తెలుపుతుంది. రైతులు కి అవసరమైన యూరియాని వెంటనే పంపిణీ చేయాలి. అమెరికా భారత్ పరస్పర వాణిజ్య ఒప్పందాల్లో భాగంగా పత్తిపై ఎత్తివేసిన 11% సుంకాన్ని పునర్ధించాలి. పత్తి పంటకు కనీసం మద్దతు ధర 10,0075 రూపాయలు నిర్ణయించాలి. రైతులు పండించిన అన్ని పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు రైతాంగం పండించిన అన్ని పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతాంగానికి ఎకారాకి ఒక్కంటికి 50,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. పోడు వేసయ్యదారులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలను ఆపాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలి. పంటలన్నిటికీ ఫసల్ బీమా యోజన వర్తింపజేయాలి. వరి ధాన్యానికి బోనస్ వెంటనే ఇవ్వాలి ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం తిరుమలాయపాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు పులుగుజు వెంకటస్వామి. గోకినపల్లి వెంకన్న. పాలేరు డివిజన్ అధ్యక్షుడు బానోతు శంకర్. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రేపాకుల శివలింగం. తిమ్మిడి హనుమంతరావు. ఏఐపీకే ఎంఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు.పి ఓ డబ్ల్యు పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని. రైతు సంఘం నాయకులు పుసులూరి గిరిబాబు. తాత హనుమంతరావు. బండి వీరయ్య. పోలే పొంగు ఉప్పలయ్య. సతీష్. మెట్టు రవి. వీరబాబు. తోకల సీతారాములు. సుభద్ర. పరిక పల్లి మధు. నరేష్. దారమల వెంకన్న. పప్పుల వెంకన్న. సర్దార్. కార్తీకు. ఊడుగుల మధు. తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయం త్వరలో మార్చడంలో తలమునకులైన అధికారులు పాత్రలని భద్రపరచండి

### బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ధూళిపాల.



రాజేంద్రనగర్,సెప్టెంబర్22(నేటి శుభోదయ): మణికొండ మునిసిపాలిటీకి సంబంధించిన ప్రతి ఫైల్,పత్రాన్ని భద్రపరచడం-కార్యాలయాన్ని మార్చడానికి లేదా కార్పొరేషన్‌లో విలీనం చేయడానికి ప్రతిపాదన-సంబంధించి వార్తలు పుకార్లు షికారులై వినిపిస్తున్న తరుణంలో అన్నిటి భద్రపరిచి లేకుంటే కంప్యూటర్ రైస్ చేసి భద్రపరచాలని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ధూళిపాల సీతారాం తెలిపారు..ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం,మణికొండను లాంకో హిల్స్ సమీపంలోని కొత్త భవనానికి మార్చే అవకాశం ఉంది లేదా ఈలోగా దానిని గ్రేటర్ మున్సిపల్ లేదా కొత్తగా ఏర్పడిన ఏదైనా కార్పొరేషన్‌లో విలీనం చేయవచ్చు.ఈ విషయంలో,మునిసిపాలిటీకి సంబంధించిన ప్రతి ఫైల్,పత్రాన్ని డిజిటల్ రూపంలో లేదా హార్డ్ కాపీలో భద్రపరచడం చాలా ముఖ్యం అని సమర్పించబడింది.ఎందుకంటే మీడియాలో మునిసిపాలిటీ గురించి అనేక అవకతవకలు జరిగాయి.అలాగే,అక్రమ నిర్మాణాలు,టి డి ఆర్ లు,ఓసిలు,బహిరంగ ప్రదేశాలలో అనుమతులు,డోర్ నంబర్లు,ఆస్తి పన్ను అంచనా,ఆర్టిఐలు,అవినీతి ఆరోపణలు మొదలైన వాటి గురించి నివేదికలు వచ్చాయి.గ్రామ పంచాయతీల నుండి మునిసిపాలిటీకి మార్చబడిన గత రికార్డులకు సంబంధించిన ఆర్టిఐలపై సరైన సమాధానాలు లేనందున,ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ తన పూర్వీకుల కాలానికి సంబంధించిన సమస్యలపై ఎటువంటి ఆసక్తి చూపడం లేదు,రికార్డుల సంరక్షణ తప్పనిసరి.అలాగే,నేటికీ మునిసిపాలిటీ ప్రత్యేక అధికారి నియంత్రణలో ఉన్నప్పటికీ,ఇప్పటికీ పూర్వ కౌన్సిల్ బాడీ మునిసిపాలిటీ వివిధ కార్యకలాపాలను నియంత్రిస్తోంది,ఇది మీడియా నుండి స్పష్టంగా తెలుస్తుంది.అందువల్ల,కార్యాలయాన్ని మార్చడం పేరుతో ఫైళ్ల,పత్రాలు తప్పుగా పోయే అవకాశం ఉంది.అందువల్ల, అన్ని ఫైళ్లు,పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని,ఏదైనా తప్పుగా స్థానభ్రంశం చెందితే,దానికి మున్సిపల్ కమిషనర్,ప్రత్యేక అధికారి బాధ్యత వహించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,కిరణ్ యాలాల,సంగం శ్రీకాంత్,భాను చందర్,సుమనళిని, గోరుకంటి విఠల్,బాబు రావు,దస్తగిర్ తది తరులు పాల్గొన్నారు.

# ‘ గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ఆరోగ్యకరమైన విత్తనాలు పంపిణీ ‘

### అడిషనల్ డిపిఎం మహబూబ్ వల్లీ





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లాలో 18 మండలాల్లో 18 రకాల ఆకుకూరలు కాయగూరలు ఆరోగ్యకరమైన విత్తనాలను పంపిణీ చేసేందుకు ప్యాకింగ్లు సిద్ధం చేస్తున్నామని జిల్లా ప్రకృతి వ్యవసాయం ఎడిషనల్ డిపిఎం మహబూబ్ వల్లీ పేర్కొన్నారు. సోమవారం ఈ కార్యక్రమాన్ని కోరుకొండ మండలం పశ్చిమగోనగూడెంలో ఎన్ ఎఫ్ ఏ కృపావతి ఆధ్వర్యంలో ఆత్మ సౌజన్యం రాజశేఖర్ ఆర్థిక సహాయంతో ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో కోరుకొండ డివిజన్,లోకోరుకొండ ,సీతానగరం మండలలకుసంబంధించిన రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజర్ నాచురల్ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్,తాతారావు,ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయ సాగు విధానం వ్యవసాయ భూమి లేని కుటుంబ సభ్యులకు ప్రకృతి వ్యవసాయ విధానంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా భూమిలేని నిరుపేద కుటుంబాలకు సాస కిచెన్ గార్డెన్ లోభాగంగాసామూహికంగా కోరుకొండ డివిజన్ ప్రకృతి వ్యవసాయ క్యాడర్ కిచెన్ గార్డెన్ గోంగూర పాలకూర తోటకూర చుక్కకూర మెంతికూరధనియాలు బెండ గోరుచిక్కుడు చెట్టు చిక్కుడుబిరా కాకర దోస అనభమునగముల్లంగి ,క్యారెట్ బీట్ రొట్టు,బొబ్బరపై రకాలు ,ప్యాకింగ్ చేయడం జరిగిందన్నారు. వీటిని పెరటి తోటల్లోనూ, డాబా గార్డెన్స్ లో, గాని వేసుకుని పండిస్తారు అన్నారు. ముఖ్యంగా క్రిమిసంహారక మందులు తినకుండా ఈ విధంగా సొంతంగా వారు పండించుకొని కొంత ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినడానికి ఈ ప్రకృతి వ్యవసాయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ఈ విధానాలను ప్రతి ఒక్కరు అనుసరించి ఆరోగ్య సూత్రాలు పాటించాలనిఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వరలక్ష్మి, యూనిట్ ఇంచార్జిసీతవెంకటేశ్వరరావు, తేజ,కృష్ణ, ప్రవీణ్ కుమార్,నాగమణి,ఐ సి ఆర్ పి ఎస్ లు అందరూ పాల్గొనడం జరి గిందన్నారు.

## సాగు భూమికి డీకే పట్టా ఇవ్వాలని తహసీల్దార్ కి వినతిపత్రం

### దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు కె ప్రసాద్




మాచర్ల ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ 22:( నేటి శుభోదయ): మాచర్ల పట్టణంలోని మాచర్ల తహశీల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో విజయపురి సౌత్ నాగార్జునసాగర్ గ్రామానికి చెందిన ఆరుముళ్ళ ఎలిశమ్మ వారి పూర్వీకుల నుండి సాగు చేస్తున్న భూమికి నాగులవరం రెవెన్యూ పరిధిలోనీ సర్వే నంబర్ 957 లోని 3 ఎకరములు ప్రభుత్వ భూమికి డీకే పట్టా ఇవ్వాలని కోరుతూ దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో అర్జిదారు రారైన ఎలిశమ్మతో కలిసి తహశీల్దర్ బందెల కిరణ్ కుమార్ కు అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అర్జిని వివరిస్తూ నాగులవరం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 957లో 3 ఎకరముల ప్రభుత్వ భూమిని మాచర్ల మండలం విజయపురి సౌత్ నాగార్జునసాగర్ గ్రామ నివాసి అయిన ఆరుముళ్ళ ఎలిశమ్మ వారి పూర్వీకుల నుండి సాగు చేస్తున్న ఈ భూమిని గత 15 సంవత్సరముల నుండి సాగు చేస్తూ పంట పండిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుందని ఈ భూమియే వీరికి జీవనాధారం అని, వీరికి స్థిర చరాస్తులు వేరే భూములు ఏమి లేవు అని ఎలిశమ్మ సాగు చేసుకుంటున్న ఈ భూమికి డీకే పట్టా మంజూరు చేయాలని, ఈ విషయంపై పీజీఆర్ఎస్ లో పలుమార్లు ఉన్నతాధికారులకు, క్రింది స్థాయి అధికారులకు దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని నేటికీ ఎలిసెమ్మ సాగు చేసుకుంటున్న భూమికి పట్టా ఇవ్వలేదని ఇప్పటికైనా సంబంధిత మాచర్ల తహశీల్దర్ వారు ఈ విషయంలో జోక్యం చేసుకొని దళిత కులానికి చెందిన దళిత మహిళల అయిన ఆరుముళ్ళ ఎలిశమ్మకు డీకే పట్టా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై తహశీల్దాలర్ బందెల కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందించి ఎలిశమ్మ సాగు చేసుకుంటున్నా భూమిని పరిశీలించి న్యాయం చేస్తానని తెలిపారు.




## మండపాలు ఏర్పాటు చేసే వారు జాగ్రత్తలు తీసుకోవాలి

### - కమీషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మ ఆడతారు కాబట్టి బహిరంగ ప్రదేశాలు అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.

## అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా భాధ్యతలు స్వికరించిన రామానుజం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బి.రామానుజం సోమవారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## నేటి శుభోదయ దినపత్రిక వార్త కథనానికి స్పందన

### కొత్వాల్ గూడ జేఎన్ఎన్ కాలనీ సమస్యల వెంటనే పరిష్కరించాలని రాసిన కథనానికి కదిలిన యంత్రాంగం.



రాజేంద్రనగర్,సెప్టెంబర్22(నేటి శుభోదయ): ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో నెలకొన్న సమస్యలను గాలికి వదిలేసి చేస్తున్నామని పొగడ్తలు తప్ప పనులు చేయడంలో నీలిమేఘాలలో తెలియాడుతున్నారని నేటి శుభోదయ దినపత్రిక ప్రచురించిన కథనానికి శంషాబాద్ మున్సిపాలిటీ అధికారుల స్పందించి అక్కడనెలకొన్నసమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. సోమవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్వాల్ గూడ జెఎన్ఎన్ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందించిన సమాచారం నేటి శుభోదయ దినపత్రిక వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు ఆగమేఘాలమీద పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాలనీలో విద్యుత్,అండర్ డ్రైనేజ్,రోడ్ల,సమస్య ఎక్కువ ఉండటం వల్ల ప్రజలు త్రీవ ఇబ్బందులకు గురవుతున్నారని ప్రచురించిన దానికి అధికారుల స్పందించి సమస్యను పరిష్కరించడం జరిగింది.







## అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం



గుడివాడ, సెప్టెంబర్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి. శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.ఉత్సవాల రెండో రోజు మంగళవారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిస్తారని దేవస్థానం ఈఓ కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పట్టపు చిన్నా తెలియజేశారు.

## ప్రారంభమైన దేవీ నవరాత్రులు ఉత్సవాలు



ఏన్కూర్ , నేటి శుభోదయం: హిందూమతంలో దేవీ నవ రాత్రులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. సోమవారం నుండి అక్టోబర్ రెండో తారీకు వరకు దేవీ నవరాత్రులు ఉత్సవాలలో అమ్మవారు వివిధ రూపాలలో దర్శనం ఇస్తారు. మొదటి రోజున బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరిస్తారు. ఏన్కూర్ మండల వ్యాప్తంగా దుర్గాదేవి మండపాలన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముందుగా అమ్మవారిని మేళ్ల తాళాలతో, కోలాట నృత్యాలతో భక్తులు ఘన స్వాగతం పలికారు. దుర్గాదేవి తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో దర్శనమిచ్చి భక్తులను అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదిస్తుంది. ఈ దేవీ నవరాత్రులు కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా జరుపు కుంటారు విశేషం. భక్తులు అమ్మవారి మాలను ధరించటం మరో విశేషం.



## ఆసుపత్రులన్నీ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ధ్రువ పత్రం తీసుకోవాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 22 (నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ జిల్లా సమన్వయ కమిటీ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఐ డి ఓ సి లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అన్ని రకాల ప్రభుత్వ,ప్రైవేటు




ఫెసిలిటీస్,ల్యాబ్లు,స్కానింగ్ సెంటర్లు,బ్లడ్ బ్యాంకులు,ఎక్స్రే క్లినిక్లు ఆసుపత్రులు సుమారు1000 వరకు రిజిస్టర్ అయి ఉన్నందున వాటన్ని%శీ%టి వద్ద నుండి తయారయ్యే బయో మెడికల్ వ్యర్థాలను నిర్వహించడానికి జిల్లా అథారిటీ డిఎంహెచ్ఓ వద్ద,మెడికేర్ నిర్వహణ సంస్థ వద్ద నుండి సర్టిఫికెట్ ను విధిగా పొందాలని సూచించారు.అట్లా పొందకుండా ఎవరైనా ఇంకా బయో మెడికల్ వ్యర్థాలను నిర్లక్ష్యంతో మున్సిపల్ వ్యర్థాల్లో కలిపేస్తే ప్రజారోగ్యానికి భంగం కలుగుతుందని



అనేక వ్యాధులు ప్రబలడానికి అవకాశం ఉందని అట్టివారిపై శాఖా పరమైన తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి ఆసుపత్రి నుండి ప్రతిరోజు బయో మెడికల్ వ్యర్థాలను మెడికేర్ వాహనాల్లో 24 గంటల్లో తరలించాలని ఒకవేళ దూరాన ఉన్నటువంటి ఫెసిలిటీస్ నుండి 48 గంటల్లో వెహికల్స్ ద్వారా జక్రాన్ పల్లి మండల్ పడకల్ లో ఉన్నటువంటి బయో మెడికల్ వేస్టేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కి తరలించాలని సూచించారు.బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియ దీనిని గాడిలో పెట్టడానికే ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఒకవేళ ఆసుపత్రులు మూసివేసినట్లయితే జిల్లా వైద్యాధికారికి సమాచారం అందించాలని ఇప్పటివరకు 130 ఆసుపత్రులు మూసివేసినట్లు సమాచారం ఉందన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు,మెడికేర్ నిర్వాహకులు ఐఎంఏ,తానా ప్రతినిధులతో తరచుగా మాట్లాడుతూ ఇంకా ఎవరైనా బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ ధ్రువపత్రం పొందని వారు ఉంటే వెంటనే నమోదు చేసుకునేలా మీ మీ సంఘాల్లో చర్చించాలన్నారు.అదేవిధంగా జిల్లా వైద్యాధికారి వద్ద నమోదై ఉన్న అన్ని రకాల ఫెసిలిటీసు,స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్లు,బ్లడ్ బ్యాంకులు,ఆసుపత్రులు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ద్రోవపత్రాన్ని పొందాలని తెలియజేశారు .కేవలం ఇప్పటివరకు 269 ఫెసిలిటీస్ మాత్రమే బయో మెడికల్ ధ్రువపత్రాన్ని పొందారని మిగతా వారందరూ వెంటనే తీసుకోవాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింతియాన్ మావి,సబ్ కలెక్టర్స్ బోధన్ వికాస్ మహాతో,ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ,డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్,జి జి హెచ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ ప్రసాద్,మెడికేర్ బయో మెడికల్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో లు డాక్టర్ రమేష్,డాక్టర్అంజన,డాక్టర్ సమత,ఐఎంఏ అధ్యక్షులు అజ శ్రీనివాస్,తానా సెక్రెటరీ,పిఓ సుప్రియ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్ట ఏర్పాట్లు

### సి. ఆర్. పి. ఎఫ్. డి. ఐ. జి. కమలేష్ సింగ్



మచిలీపట్నం, సెప్టెంబర్ 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : జిల్లాలో భారత ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు ఎలాంటి లోటు పాట్లు లేకుండా సమన్వయంతో పకడ్బందీగా చేయాలని సంపూర్ణ పర్యవేక్షణ అధికారి, సిఆర్ పి ఎఫ్ డిఐజి కమలేష్ సింగ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 24వ తేదీన నూతన గౌరవ ఉపరాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్ పర్యటన నేపథ్యంలో సోమవారం ఉదయం సిఆర్పిఎఫ్ డిఐజి కమలేష్ సింగ్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, రాష్ట్ర ఇంటలిజెన్స్ భద్రత విభాగం డిఐ జి. హాఫీజ్, గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్ కె రెడ్డి లతో కలిసి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో సంబంధిత అధికారులతో ముందస్తు భద్రత ఏర్పాట్లపై ( ఏ ఎస్ ఎల్) సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు ఉపరాష్ట్రపతి రాకపోకలు, స్వాగత కార్యక్రమాలపై చర్చించి విమానాశ్రయంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఉపరాష్ట్రపతి పర్యటించు మార్గాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సీఆర్పీఎఫ్ డీఐజీ కమలేష్ సింగ్ అధికారులకు సూచించారు.రాష్ట్ర పోలీసు విభాగంతో పాటు కేంద్ర భద్రతా దళాలు సమన్వయంతో పని చేయాలని, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ లు కూడా సిద్ధంగా ఉంచాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఈనెల 24వ తేదీన సాయంత్రం 4:20 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని, తదుపరి 5 గంటలకు విజయవాడకు చేరుకొని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుంటారని, అనంతరం 5:40 గంటలకు పున్నమి ఘాటును సందర్శించి 7:20 గంటలకు బయలుదేరి తిరుపతికి వెళతారన్నారు. ఉపరాష్ట్రపతికి ఆహ్వానం పలుకు ప్రముఖుల జాబితాను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వారు వరుస క్రమంలో ఉండేలాగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపరాష్ట్రపతికి పోలీసు గౌరవ వందనం పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. సురక్షిత ఆసుపత్రిగా పిన్నమనేని ఆసుపత్రిని, కంటిన్యూజెన్సీ ఆసుపత్రిగా గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిని సిద్ధంగా ఉంచాలన్నారు. ఉపరాష్ట్రపతి, వారి సతీమణి రక్తపు గ్రూపులను, అంబులెన్స్లను, కావలసిన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉపరాష్ట్రపతి, ప్రముఖులకు అందజేసే ఆహారాన్ని నిబంధన మేరకు పరీక్షించాలన్నారు. వాహన శ్రేణిలో ఉపయోగించే వాహనాల స్థితిగతులు సరిగా ఉన్నాయా లేదా గమనించాలన్నారు.ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికే ప్రముఖులకు మంచినీరు ఏర్పాటు చేయాలన్నారు ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి తదితర ప్రముఖుల కోసం గ్రీన్ రూములను ఏర్పాటు చేయాలన్నారు.పాములు పట్టే వారిని కూడా అందుబాటులో ఉంచి పాములు విమానాశ్రయం లోపలికి రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. గన్నవరం విమానాశ్రయం నుండి విజయవాడ వరకు రహదారి మార్గంలో రాకపోకలకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టాలని, గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఉపరాష్ట్రపతి ప్రయాణించు జాతీయ రహదారి మార్గంలో వీధి దీపాలు సరిగా వెలిగేలా చూడాలని, గుంతలు లేకుండా సరిచేయాలన్నారు. గన్నవరం విమానాశ్రయం చుట్టుపక్కల డ్రోన్లు ఎగరకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులకు డ్యూటీ పాసులను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఎల్ అధికారి సిఆర్పిఎఫ్ కమాండెంట్ ధర్మ బీర్ జకర్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ తేజ్ బహదూర్, డిపిఓ డాక్టర్ జే.అరుణ, డిఎస్ఓ మోహన్ బాబు, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ వెంకట్రావు, డిటిఓ శ్రీనివాస్, తాడిగడప మున్సిపల్ కమిషనర్ నజీర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గంగాధర్ రావు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం,గన్నవరం ఎంపీడీవో స్వర్ణలత, తహసిల్దారు శివయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా బతుకమ్మ సంబురాలు

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 22 (నేటి శుభోదయ): తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ సంబురాలను జిల్లాలో వైభోపేతంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆయన వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేపథ్యంలో,జిల్లాలోని అన్ని పట్టణాలు,మండల






కేంద్రాలు,గ్రామాలలో బతుకమ్మ శోభ ఉట్టిపడేలా వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేయాలని,ముఖ్య కూడళ్ళు,జన సంచారంతో రద్దీగా ఉండే ప్రదేశాలలో హోర్డింగ్స్,బతుకమ్మ నమూనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.బతుకమ్మ ఆడే ప్రదేశాలను,నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద లైటింగ్,సౌండ్ సిస్టమ్ వంటి వసతులను కల్పించాలని,పరిసరాలను శుభ్రం చేయించి ఆయా ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అన్నారు.బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు,నీటి వనరుల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని,గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ నెల 26న ఎడపల్లి మండలం అలీసాగర్ రిజర్వాయర్ వద్ద బతుకమ్మ ఉత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని,ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని,పెద్ద ఎత్తున మహిళలు,యువతులు,బాలికలతో పాటు మహిళా ఉద్యోగులు పాల్గొనేలా చూడాలని,ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు.ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగే బతుకమ్మ ఉత్సవాలలో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని,ప్రతీ రోజు ఒక శాఖ తరఫున బతుకమ్మ పండుగను నిర్వహించాలని,30వ తేదీన సద్దుల బతుకమ్మను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ,జిల్లాలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,మెప్మా పీ.డీ రాజేందర్,డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు,డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్,పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు కాలువలో.. డ్రెడ్జర్లను ఉపయోగించి విచ్చలవిడిగా ఇసుకను తవ్వి తరలింపు..

### డ్రెడ్జర్లతో ఇసుక తోడేస్తున్నాడంతో ఏలేరులో భారీ గోతులు.. కాలువలో స్నానానికి దిగిన భక్తులు మృత్యువాత పడిన సందర్భాలు ఎన్నో.. ఈ వ్యవహారంపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు..

కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు/ కిర్లంపూడి/ఏలేశ్వరం (నేటి శుభోదయ) కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం ఏలేరు ప్రధాన కాలువలో నిబంధనలు విరుద్ధంగా డ్రెడ్జర్లను ఉపయోగించి ఏలేరు కాలవలో అక్రమంగా ఇసుకను తోడేస్తున్నారు. కిర్లంపూడి, ఏలేశ్వరం మండలాలకు సంబంధించిన గ్రామాలైన సోమవారం, తిరుమాలి మధ్యలో ఏలేరు ప్రధాన కాలువ లోంచి బోటులో డ్రెడ్జర్ (ఇసుక తొడే యంత్రం )మిషన్ పెట్టి దాని ద్వారా ఒడ్డుకి అక్రమంగా ఇసుక





తరలిస్తున్నారు. దీంతో ఒడ్డునున్న ఇసుకను భారీ ప్రొక్లైన్ మిషన్ తో టిప్పర్లకు లోడింగ్ చేస్తున్నారు. దీనివల్ల పెద్దపెద్ద గోతులు ఏర్పడి ఏలేరు కాలవలోకి స్నానానికి దిగి అనేకమంది మృత్యువాత పడిన ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. అలాగే పశువులు కూడా నీళ్ల తాగడానికి వెళ్లి మృత్యువాత పడిన సంఘటనలు అనేకం. ఉదాహరణకి ఇటీవల కాలంలో ఎర్రవరంలో ప్రత్తిపాడు మండలం సంబంధించిన వాళ్ళు ఇద్దరు, అలాగే ఏలేశ్వరం మండలం మర్రివీడు లో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయి. ఏలేరు కాల్వ లో ఇసుక రిగ్గింగ్ అంటే నిబంధనలకు విరుద్ధంగా, భారీ యంత్రాలు, డ్రెడ్జర్లను ఉపయోగించి కాలువ లో అక్రమంగా ఇసుకను తవ్వడం. ఈ అక్రమ ఇసుక తవ్వకాలు పర్యావరణానికి, వంతెనలు మరియు ఆనకట్టల నిర్మాణాలకు హానికరంతో పాటు ఎవరైనా నదిలోకి స్నానానికి దిగితే బతికి బట్ట కట్టడం ప్రశ్నార్థంగానే ఉంటుంది. ఇలా డ్రెడ్జర్లను ఉపయోగించి ఇసుక తవ్వకాలను చేయకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఈ అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట పడటం లేదు, దీని వెనుక ఇసుక మాఫియా మరియు రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని వార్తలు వస్తున్నాయి.

### ఇసుక రిగ్గింగ్ ఎలా జరుగుతుంది..?

నిబంధనల ఉల్లంఘన: నిర్మాణాలకు తవ్వాల్సిన ఇసుక పరిమితి 500 మీటర్లకు దగ్గరగా కూడా తవ్వకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ, నదీ పరివాహక ప్రాంతాలలో భారీ యంత్రాలతో అక్రమంగా ఇసుక తవ్వుతారు. అక్రమ తవ్వకాలు: కార్మికులతో ఇసుక తీయాల్సి ఉండగా, భారీ యంత్రాలు, డ్రెక్టర్లు, డ్రెడ్జర్లను ఉపయోగించి విచ్చలవిడిగా ఇసుకను తవ్వి తరలిస్తారు.

### ఇసుక మాఫియా పాత్ర..?



కొన్నిచోట్ల చోటా నాయకులు, ట్రాక్టర్ల యజమానులు ఇసుక మాఫియాగా మారి అక్రమ తవ్వకాలకు సహకరిస్తారు. ఈ వ్యవహారం ఏలేరు ప్రధాన కాలువలో ఇసుక కూలీలతో కాకుండా కొత్త పద్ధతిలో తోడి తీస్తున్నారు.

### రాజకీయ జోక్యం..

అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ నాయకుల ప్రమేయం వల్ల కూడా ఈ అక్రమ తవ్వకాలు జరుగుతాయని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై సంబంధిత శాఖల అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## దసరా నవరాత్రుల ఉత్సవాలలో యాగంటి



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 22 నేటి శుభోదయ: దసరా నవరాత్రుల ఉత్సవాల ప్రారంభోత్సవ సందర్భంగా మాచర్ల పట్టణంలో కొలువైయున్న శ్రీదేవి - భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు ఈరోజు కలిశ స్థాపన మరియు అమ్మవారి కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పించిన మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు....

## భద్రాద్రి కొత్తగూడెం- అల్లూరి సీతారామరాజు కమిటీ పేరుతో ఇచ్చిన ప్రకటన బూటకం

### ఆ ప్రకటనకు మాకు ఎటువంటి సంబంధం లేదు : మావోయిస్టు పార్టీ కార్యదర్శి లచ్చన్న



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ
పత్రికా ప్రకటన తేదీ : 22-సెప్టెంబర్-2025

వారం రోజుల క్రితం భద్రాద్రి- కొత్తగూడెం కమిటీ పేరుతో ఇచ్చిన పత్రికా ప్రకటన బూటకం,ఆ ప్రకటనకు మాకు ఎలాంటి సంబంధం లేదు.

భద్రాద్రి కొత్తగూడెం -అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ పేరుతో ఒక ప్రకటన వచ్చింది.అది భూస్వామ్య పెత్తందారులారా ఖబడ్దార్ అని హెడ్ లైన్ పెట్టి అందులో భద్రాచలం, దుమ్ముగూడెం,చర్ల మండలాల్లోని రాజకీయ నాయకుల పేర్లు అందులో ప్రధానంగా చర్ల మండలానికి చెందిన వాళ్ల పేర్లు రాసినారు ,ఇంకా ఒక విలేఖరి పేరు కూడా పెట్టి ఒక ప్రకటన విడుదల చేశారు, ఈ లేక క్రింద విప్లవ పేరుతో సంతకం చేశారు.

ఈ ప్రకటనలో ప్రకటించిన వాళ్లలో కొంతమంది రాజకీయ నాయకులు, మరికొంతమంది ఇతరులు ఉన్నారు . రాజకీయ నాయకుల్లో కొంత మంది ప్రజలపై పెత్తనం ,అన్యాయం, అవినీతి, అక్రమాలు చేసే వున్నవారు ఉన్నారు. కొంత మంది పనిగట్టుకుని ప్రజలకు ఏది నిజమో ఏది అబద్దమో అనే ఒక గందరగోళం రావడానికి మా పేరుతో ఈ ప్రకటన ఇచ్చినారు, కాని ఆ ప్రకటకు మాకు ఎలాంటి సంబంధం లేదు.

విప్లవాభివందనాలతో
కార్యదర్శి
లచ్చన్న

Note: ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులారా ఈ పత్రికా ప్రకటన పూర్తి పాఠం ఇవ్వగలరు

ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కమిటీ పేరుతో ఒక ప్రకటన వారం రోజుల క్రితం వెలుగులోకి వచ్చిందని ఆ ప్రకటనకు తమ పార్టీకి సంబంధం లేదని కార్యదర్శి లచ్చన్న పేరుతో సోమవారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో భూస్వామ్య పెత్తందారులారా ఖబర్దార్ అని హెడ్ లైన్ తో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని రాజకీయ నాయకుల పేర్లు ప్రధానంగా చర్ల మండలానికి చెందిన వారి పేర్లు రాశారని, దానిలో ఒక విలేకరి పేరు కూడా ప్రస్తావించారని, కింద విప్లవ పేరుతో సంతకం చేశారన్నారు. ఆ ప్రకటనలో ప్రచురించిన వాళ్ల లో కొంతమంది రాజకీయ నాయకులు, ఇతరులు ఉన్నారన్నారు. రాజకీయ నాయకుల్లో కొంతమంది ప్రజలపై పెత్తనం, అన్యాయం, అక్రమం, అవినీతి, అక్రమాలు చేసిన వారు రన్నారు. కొంతమంది పనిగట్టుకొని ప్రజలకు ఏది అబద్ధమో ఏది నిజమో అనే ఒక గందరగోళం రావడానికి తమ పార్టీ పేరుతో ఆ ప్రకటన ఇచ్చారని, కానీ ఆ ప్రకటనకు తమకు ఎటువంటి సంబంధం లేదని మావోయిస్టు పార్టీ కార్యదర్శి లచ్చన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు పూర్తి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలు



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 22 :(నేటి శుభోదయ): స్థానిక ఓల్డ్ టౌన్ వద్దెర బజార్లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం దసరా శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారిని శ్రీ బాల త్రిపుర సుందరి దేవి గా ఆలయ ప్రధాన అర్చకులు భరత్ తేజ అలంకరించారు. ఆలయంలో గౌరీ పూజ నిర్వహించారు. అనంతరం మహిళలు కుంకుమపూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. మహిళలకు లక్కీ డ్రా ద్వారా చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పుతోళ్ల గోవిందరాజులు, కోశాధికారి ఒరుగంటి చెన్నకేశవరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించిన

### రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: శరన్నవరాత్రుల ప్రారంభోత్సవ సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సోమవారం దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ్ నారాయణరెడ్డిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ శరన్నవరాత్రులు ప్రారంభోత్సవ సందర్భంగా మొదటి రోజు శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి







అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అమ్మవారి అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలని కోరారు. అలాగే రాజానగరం నియోజకవర్గం ప్రజలందరికీ అమ్మవారి అనుగ్రహం ఉండాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆకాంక్షించారు. అమ్మవారి అనుగ్రహంతో దర్శన భాగ్యం కలిగడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే 'బత్తుల' పేర్కొన్నారు.

## వైరల్ హెపటైటిస్ పై ల్యాబ్ ప్రతినిధులతో సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 22 (నేటి శుభోదయ): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి.రాజశ్రీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ అన్ని బ్లడ్ బ్యాంకులు,ల్యాబ్లు హెపటైటిస్ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేసి లైన్ లిస్టును సబ్మిట్ చేయాలని కోరారు.అదేవిధంగా మీ మీ లాబ్లో బ్లడ్ బ్యాంకుల్లో తయారయ్యే



బయో మెడికల్ వ్యర్థాలను ట్రీట్మెంట్ ప్లాంట్ కు చెందిన వాహనాల ద్వారా పంపాలని సూచించారు. హెపటైటిస్ అనేది హెచ్ఐవి ఎయిడ్స్ కంటే అత్యంత ప్రమాద కరమైనదని ఇది ఒకరి నుండి ఒకరికి వ్యాపించ కుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని హెపటైటిస్ లో ప్రధానంగా సిర్రోసిస్ ఆఫ్ లివర్,లివర్ క్యాన్సర్ ఆంటీ ప్రమాదకరమైన లక్షణాలు కనిపిస్తాయి అన్నారు.మీ వద్ద జనరేట్ అయ్యే బయో మెడికల్ వ్యర్థాలను ఎల్లో బ్యాగులో ప్యాక్ చేసి పంపాలని తెలియజేశారు.అన్ని బ్లడ్ బ్యాంకుల్లో ఎవరికైతే బ్లడ్ అవసరమైన వారు నమోదు చేస్తున్న సమయంలో ఎందుకోసం బ్లడ్ తీసుకున్నరో నమోదు చేయాలని తెలియజేశారు అదేవిధంగా జరపీడితులకు ఎన్ని గర్భిణీ స్త్రీలకు ఎన్ని యూనిట్లు ఇచ్చారో నమోదు చేయాలన్నారు గణాంకాలను జనవరి నుండి డిసెంబర్ వరకు లెక్కించాలని ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు నమోదైన పాజిటివ్ కేసులను తెలియజేయాలని కోరారు.హెపటైటిస్ కు చికిత్స ఉందని పర్యవేక్షించాలని నెలవారి రిపోర్టును సబ్మిట్ చేయాలని కోరారు.ఇంకా ప్రోగ్రాం అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ వైరల్ హెపటైటిస్ ను 2030 సంవత్సరం కల్లా నియంత్రించాలని ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రుల మధ్య సమన్వయం ఉండాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు డాక్టర్ రమేష్,డాక్టర్ అంజన,డాక్టర్ సమత టీహబు వైద్యులు డాక్టర్ దివ్య బ్లడ్ బ్యాంక్ వైద్యులు,డిపియం సుధాకర్,డిహెచ్ఈ వెంకటేశ్వర్లు వివిధ బ్లడ్ బ్యాంకులు,ల్యాబ్ల ప్రతి నిధులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ డివిజన్ ను సందర్శించిన వాణిజ్య పన్నుల కమిషనర్ కే.హరిత

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 22 (నేటి శుభోదయ): వాణిజ్య పన్నుల కమిషనర్ కె.హరీత,ఐ.ఏ.ఎస్. సోమవారం నిజామాబాద్ డివిజన్‌ను సందర్శించి,రాష్ట్ర పన్నుల వివరాలు ఆదాయ లక్ష్య సాధన,జి.ఎస్.టి పన్ను రేట్లలో ఇటీవల జరిగిన మార్పులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

**ఆమె పర్యటనలో క్రింది కార్యక్రమాలు నిర్వహించబడి,సూచనలు జారీ చేయబడ్డాయి:**

**1. టాక్స్ ప్రాక్టీషనర్స్ తో సమావేశం**

నిజామాబాద్ జిల్లాలోని టాక్స్ ప్రాక్టిషనర్స్‌తో సమావేశమయ్యారు.రిటర్నులు సమయానికి,సక్రమంగా దాఖలు చేయాలని,అలాగే జి.ఎస్.టి రేట్ల మార్పులను పన్ను చెల్లింపుదారులకు సరిగా తెలియజేసి,వినియోగదారులకు ఆ ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. పన్ను చెల్లింపుదారులు తమ వ్యాపార ప్రాంగణాల్లో జి.ఎస్.టి రేటు తగ్గించిన వివరములు,తర్వాతి ధరల



వివరాలను బోర్డుల రూపంలో ప్రదర్శించాలని సూచించారు. రిటర్నులు సక్రమంగా ఫైల్ చేయడం,పన్నులు సమయానికి చెల్లించడం గురించి పన్ను చెల్లింపుదారులను మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

**2. బోధన్ చలాన్ స్కాం సమీక్ష**

బోధన్ చలాన్ స్కామ్‌కు సంబంధించిన పాత బకాయిలపై సమీక్ష జరిపారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై,వారి సభ్యులు తక్షణమే పెండింగ్ బకాయిలు క్లియర్ చేయాలని వారిని కోరారు,ఇప్పటికే నోటీసులు జారీ చేయబడ్డాయని తెలియజేశారు. కొంతమంది పన్ను చెల్లింపుదారులు జారీ చేసిన బౌన్స్ అయిన చెక్కుల కేసులను సర్కిల్ వారీగా సమీక్షించి,వసూలు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**3. ఫీల్డ్,దేవాలయ సందర్శన**

కమిషనర్ కాంతేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు. డివిజన్‌లోని అన్ని అధికారులను ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,మంత్రివర్గం ఆశయాలకు అనుగుణంగా కర్తవ్యనిష్ఠతో పనిచేయాలని సూచించారు.

**4. కార్యాలయాల సమీక్ష**

అన్ని సర్కిల్ కార్యాలయాల పనితీరును వివరణాత్మకంగా సమీక్షించారు.

## వైభవంగా ఖమ్మం కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: బతుకమ్మ సంబరాల్లో భాగంగా సోమవారం రెండోరోజు కలెక్టరేట్ లో సంక్షేమ శాఖలచే అటుకుల బతుకమ్మ



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో



పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మ లు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ శాఖ ఆర్సిఓ అరుణకుమారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

### మాజీ చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి.



రాజేంద్రనగర్,సెప్టెంబర్22 (నేటి శుభోదయ): బతుకమ్మ సంబరాలు అనేవి తొమ్మిది రోజుల పాటు జరిగే తెలంగాణ రాష్ట్ర పండుగ,ఇది "జీవిత పండుగ" అని అర్థం అని శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి తెలిపారు.సోమవారం శంషాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. దానికి శంషాబాద్ మున్సిపాలిటీలోని మహిళా మణులు అందరూ విచ్చేసి ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఈ పండుగలో స్త్రీలు వివిధ రకాల పూలను అందంగా పేర్చి,వాటిని గౌరమ్మ రూపంగా భావిస్తారన్నారు.ప్రతీ సాయంత్రం ఈ పూల



పళ్ళేల చుట్టూ మహిళలు పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ ఆనందంగా గడుపుతారని తెలిపారు.వ్యవసాయ పంటల కాలంలో,పల్లెల్లోని మహిళలు ఈ పండుగను జరుపుకుంటారని ఆమె సూచించారు.పంటల ఆశీర్వాదం కోసం దేవతకు కృతజ్ఞతలు తెలుపుతూ,తదుపరి పంటకు కూడా ఆశీర్వాదం కోరతారని ఆమె తెలిపారు.చివరి రోజున సద్దుల బతుకమ్మతో ఈ పండుగ ముగుస్తుందని ఆమె సూచించారు.అప్పుడు బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ కార్మికులు





తిరుమలాయపాలెం సెప్టెంబర్ 22 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం లో మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ కార్మికులు సోమవారం ధర్నాకు దిగారు. కుటుంబాలను పోషించుకోవడం కష్టమైపోగా, అద్దె, పిల్లల చదువు ఖర్చులు, వైద్య వ్యయాలు భరించలేని పరిస్థితి నెలకొన్నందున తక్షణ చర్యలు తీసుకుని జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తిరుమలాయపాలెం మండలంలో పనిచేస్తున్న మిషన్ భగీరథ వర్కర్లు ఆందోళన చేపట్టారు. ప్రతిరోజు కష్టపడి పనిచేస్తున్నా మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. ఇంట్లో చిన్న చిన్న పిల్లలున్నారు, అద్దెదారుల ఒత్తిడి ఉంది, బజార్లో సరుకులు కొనే స్థితి లేదు. మేము పని చేస్తున్నామా లేక ఉచిత సేవ చేస్తున్నామా అన్న సందేహం వస్తోంది" అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు శుద్ధమైన తాగునీరు సరఫరా అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తరచూ చెప్పుకుంటున్నా, దాన్ని నడిపిస్తున్న కార్మికులు మాత్రం వేతనాల కోసం ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం పట్ల కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కార్మిక సంఘం నేతలు దామల్ల భరత్, పల్లి ఉపేందర్, పసలాది అన్వేష్ మాట్లాడుతూ, "ప్రాజెక్ట్‌లో కష్టపడుతున్న వర్కర్లే జీతాలు లేక జీవనోపాధి కోసం రోడ్లపైకి రావడం దారుణం. తక్షణమే వేతనాలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం" అని హెచ్చరించారు. ధర్నా ప్రదేశానికి



చేరుకున్న కొందరు ప్రజా ప్రతినిధులు కూడా కార్మికుల సమస్యలను వినిపించారు. "మిషన్ భగీరథ ప్రాజెక్ట్ రాష్ట్ర గర్వకారణం. దాన్ని నిలబెట్టేది వర్కర్లే. వారికి జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదు. ప్రభుత్వమే వెంటనే జోక్యం చేసుకుని బకాయిలను చెల్లించాలి" అని వారు పేర్కొన్నారు. జీతాల సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది వర్కర్లు ఈ ధర్నాలో పాల్గొనగా, పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. మిషన్ భగీరథ జేఏసీ వర్కర్లు జీతాల ఇవ్వక పై అధికారులకు తెలియపరిచిన మూడు నెలలు కావస్తున్న కూడా ఇంతవరకు జీతాలు ఇవ్వలేదని, ధర్నాకు దిగిన వర్కర్లపై బెదిరింపులకు దిగుతున్నారు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు మిషన్ భగీరథ వర్కర్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దామెల్ల భరత్, పల్లి ఉపేందర్, ఎస్.కె సైదు మీరు, మల్లికార్జున్, రవి, పసలాది అన్వేష్, వెంకన్న, శ్రీను, నాగేశ్వరరావు, కిషన్, తదితరులు పాల్గొన్నారు,

## ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### – తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం

ఖమ్మం, ముదిగొండ, నేటి శుభోదయ ::: ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం డిప్యూటీ సీఎం ముదిగొండ మండలంలో పర్యటించి యడవల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, యడవల్లి ఎస్సీ కాలనీలో 68 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాదాపురం ఎస్సీ కాలనీలో 31 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, ముదిగొండ గ్రామం ఎస్సీ కాలనీలో 59.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ



మధిర నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి మౌలిక వసతులను పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గ ప్రజల కోరికలు అవసరాలు దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతాయని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల జమ, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం అర్హులైన నిరు పేదలందరికి రేషన్ కార్డు అందిస్తున్నదని, ఇప్పటి వరకు 11 లక్షల పైగా పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు, పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు మెరుగైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు





ఏన్కూరు, నేటి శుభోదయం:: ఏన్కూరు మండల పరిధిలోని తిమ్మరావుపేట గ్రామానికి చెందిన విసనపల్లి కృష్ణ దశదిన కర్మకు మండల బిఆర్ఎస్ నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, బాదావత్ బాలాజీ, రైలు, వెంకటేశ్వరరావు, పూర్ణ కంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల తో కలిసి పాల్గొన్న

### పాలెపు విజయ వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో సోమవారం పలు చోట్ల జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి కాంగ్రెస్ జిల్లా



నాయకులు పాలెపు విజయ వెంకటరమణ పాల్గొన్నారు. ఖమ్మం నగరంలో గల 12 వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ల నాగేశ్వరరావు ఆహ్వానం మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో కలిసి సిసి రోడ్డు, పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ నీరజ తో కలిసి 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కు చెందిన కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాత దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నేడు మొదటి దినము బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 22 (నేటి శుభోదయ): సోమవారం నిజామాబాదు పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు దుర్గా పరమేశ్వరి మాత మందిరము లో ఏర్పాటుచేసిన నవరాత్రుల ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరి అమ్మవారి అలంకరణ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపిఎస్., దుర్గా దేవి అమ్మవారి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రజలందరికీ ముందుగా దేవీ నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాల మొదటి దినం – బాల త్రిపుర సుందరి అలంకరణ సందర్భంగా " నవరాత్రులు నూతన శక్తి,భక్తి,విజయానికి ప్రతీకలు. ఈ పవిత్ర సందర్భంగా బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ కార్యక్రమంలో పాల్గొనడం మనందరికి దైవానుగ్రహంగా భావించగలము. ఈ ఉత్సవాలు సమాజంలోశాంతి, సమరసత,సద్భావనలకు దోహద పడతాయని ఆశిస్తున్నాను అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మాత అమ్మవారి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూనట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులకు పోలీస్ కమీషనర్ స్వయంగా ఒడ్డించడం జరిగింది. ఈ సందర్భముగా అదనపు డిసిపి(అడ్మిన్)బస్వారెడ్డి,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్(అడ్మిన్),ఎంటిఓ శేఖర్ బాబు,తిరుపతి(వెల్ఫేర్),సతీష్(హెూమ్ గార్డ్స్ ) దుర్గా పరమేశ్వరి మాత మందిరం ఆర్గనైజర్స్ సిబ్బంది,పోలీస్ కార్యాలయం సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది,ప్రధాన అర్చకులు జోషి వెంకటేష్ శర్మ తదితరులు పాల్గొనడం జరిగింది.



## కేజీబీవీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి టి యు సి ఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 22 (నేటి శుభోదయ): కేజీబీవీ నాన్ టీచింగ్ కార్మికుల కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని,తదితర డిమాండ్లపై సోమవారం నాడు 22.09.2025 చలో హైదరాబాద్ ఎస్పిడి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. కానీ ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసులతో అరెస్టులు చేయడాన్నీ టి యు సి ఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ తీవ్రంగా ఖండించారు. మహిళలు అని చూడకుండా అర్థరాత్రి నుండే నాన్ టీచింగ్ మహిళా వర్కర్స్,టియుసిఐ నాయకులను రాష్ట్రవ్యాప్తంగా నిజామాబాద్,అదిలాబాద్, నిర్మల్, నారాయణపేట్,పెద్దపల్లి,సూర్యపేట,నాగర్ కర్నూల్, మహబూబ్నగర్ జిల్లాలో అక్రమంగా అరెస్టు చేసి నేటి ఎస్పీడీ కార్యక్రమన్నీ విఫలం చేయడానికెనని స్పష్టమవుతుందన్నారు. ఈ ధర్నాను అడ్డుకోవడం అంటే రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో పోలీసులతో పాలన సాగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలతోపాటు ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు,మాట్లాడే హక్కు,పోరాడే హక్కులను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన కేజీబీవీ టి.యు.సి.ఐ నాయకులను బేసరత్తుగా విడుదల చేయాలని నెలసరి వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని,ఇతర డిమాండ్ల పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొలువుదీరిన మొట్టమొదటి అవతారం బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని ప్రతిష్టి



రాజేంద్రనగర్,సెప్టెంబర్22 (నేటి శుభోదయ): శరన్నవరాత్రులను పురస్కరించుకొని డైరీ ఫార్మ్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో కొలువుదీరిన మొట్టమొదటి అవతారం బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని ప్రతిష్టించన పూజలు నిర్వహించిన సూరిబాబు పంతులు. ఈ కార్యక్రమంలో శ్రీధర్,బిజెపి నాయకులు ఈ.వేణుగోపాల్,డి.యాదగిరి,శ్రీకాంత్,భక్తులు వందల సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీక్ష తీసుకొని పూజలు నిర్వహించారు.

## స్వస్థనారి స శక్తి పరివార్ అభయ కార్యక్రమం



యాడికి సెప్టెంబర్ 22 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఇ వి దేవి మేడం ఆదేశాను ప్రకారము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన స్వస్థనారి స శక్తి పరివార్ అభయ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రాయలచెరువు యాడికి నందు వేములపాడు సచివాలయము మరియు యాడికి టు సచివాలయం నందు సోమవారం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ డాక్టర్ పరమేశ్వర్ , డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి, డాక్టర్ దేవరాజన్ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు పైన తెలిపిన ప్రోగ్రామ్ నందు పాల్గొని జిజిహెచ్ నుండి వచ్చిన డాక్టర్ రామిరెడ్డి ఆధ్వర్యంలో ఫైలేరియా కేసు పేరం లక్ష్మీదేవి పరిశీలించడం జరిగినది. అలాగే ఆమెకు ప్రతి దినము కాళ్లను శుభ్రంగా ఉంచుకొనవలెనని తెలియజేయడం జరిగినది. అలాగే ఈ కార్యక్రమం కొచ్చిన గర్భవతులను బాలింతలను మరియు గ్రామ ప్రజలకు ఎన్ సి డి ఫోర్ బీపీ షుగరు హెచ్ బి క్యాన్సరు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అలాగే తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఇక్కడ వచ్చిన ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి మరియు గ్రామము నందు డ్రైడే ఫ్రైడే ప్రతి శుక్రవారం నిర్వహించాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు సి హెచ్ ఓ జుబేదా, మేల్ సూపర్వైజర్లు షబ్బీర్ అహ్మద్ రాంప్రసాద్ గౌడ్ ఫిమేల్ సూపర్వైజర్ శోభా కుమారి, సైదా బేగం, మేల్ హెల్త్ అసిస్టెంట్ మొయినుద్దీన్ ఏఎన్ఎంలు ఎంఎల్ఎచ్ పి లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

## వెల్జాల్ లో బతుకమ్మ సంబరాలు



నేటిశుభోదయ/తలకొండపల్లి: తెలంగాణలో అతిపెద్ద పండుగ.. బతుకమ్మ పండుగ. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో దేవీ నవరాత్రుల సందర్భంగా బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియజేయడం జరిగింది. ఈ పండుగలో మొదటి రోజు 'ఎంగిలిపూల బతుకమ్మ' అని పిలుస్తారు. ప్రకృతి, పూలను దైవంగా ఆరాధించడమే పండుగ బతుకమ్మ పరమార్థం. దేవీ నవరాత్రుల సంబరాలు ప్రారంభం కావడానికి ఒక్క రోజు ముందుగా,ఈ సారి సెప్టెంబర్ 21న ఆదివారం అమావాస్య రోజున తెలంగాణలో బతుకమ్మ సంబరాలు జరగనున్నాయి. 9 రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా జరిగే ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొంన్నారు. ఈ కార్యక్రమంలోతులసి,లలిత,సువర్ణ,మంజు, రమాదేవి, శివలీల,మౌనిక,హరిని,భవాని,సమన్విత,వరలక్ష్మి,పావని,అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధి

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్ల విస్తరణకు మార్కింగ్ చేయాలి**

**ఖాళీ స్థలాల పరిశుభ్రత బాధ్యత యాజమాన్యాలు తీసుకోవాలి**

**ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం అభివృద్ధి చేసేందుకు చర్యలు**

**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 12వ డివిజన్ లో పెట్ పార్క్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల సోమవారం



ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 12వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు 49.80 లక్షలతో నిర్మించనున్న పెట్ పార్క్ ను, 89 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు విస్తరణ, కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, మనం ప్రస్తుతం చేసే అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉండే విధంగా చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగర ప్రజల ఆరోగ్యం బాగా ఉండాలంటే ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త వేయకుండా చూడాలని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మన ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా కాలనీనీ క్లీన్ గా పెట్టుకోవాలని అన్నారు. రాజకీయ



అవసరాల కోసం పాలన జరగవద్దని అన్నారు. పేదలకు ప్రణాళిక ప్రకారం ఇంటి స్థలాలు కేటాయించి కాలనీలు కట్టాలని అంతే తప్ప ఎక్కడంటే అక్కడ భూ ఆక్రమణలు చేయకుండా మొదటి దశలోనే నిరోధించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రోడ్లపై ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని, దేవుడు ప్రజలకు ఇబ్బందులు కలిగించాలని చూడరని అన్నారు. ప్రజలు ఒప్పుకోవడంతో చెరువు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ చేస్తున్నామని అన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్ల విస్తరణ మార్కింగ్ చేయాలని, ప్రజలు ఒప్పుకుంటే వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో ఖమ్మం నగరం ట్రాఫిక్ ఫ్రీ అవుతుందని, గతంలో వేసిన బైపాస్ రోడ్డు నేడు సరిపోవడం లేదని, ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మంచి శాంతి భద్రతలు ఉన్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు అందరూ సంతోషంగా, ఆహ్లాదంగా గడిపేలా ఖమ్మం నగరం అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ఖమ్మం నగరం నలువైపుల అభివృద్ధి చెందుతుందని అన్నారు. రూ 250 కోట్లతో నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రూ 39 కోట్లతో ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి, రూ 155 కోట్లతో మార్కెట్ యార్డ్ నిర్మాణం, విలీన గ్రామాల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు జరుగు తున్నాయని అన్నారు. ఖమ్మం నగరంలో మట్టి రోడ్డు లేకుండా సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని, మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త బయట వేయవద్దని, రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంప్ నిర్మాణం చేయవద్దని అన్నారు. మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ కోటి 40 లక్షలతో 12వ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ నుండి ప్రేరణ తీసుకొని పెంపుడు జంతువుల కోసం ప్రత్యేక పార్కు ఖమ్మం నగరంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నగరంలోని అన్ని డివిజన్ లలో మంత్రి తుమ్మల సూచనల ప్రకారం అంతర్గత రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణ



పనులు, ప్రధాన రోడ్ల విస్తరణ జరుగుతున్నాయని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో పారిశుధ్యం, గ్రీనరీ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, దీనికి ప్రజల నుంచి సంపూర్ణ సహకారం అందాలని మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వర రావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి నిలువెత్తు నిదర్శనం మన బతుకమ్మ పండుగ

**తరతరాల నాటి నుంచి మహిళలను ప్రత్యేకంగా గౌరవించే సంస్కృతి మనది**

**తెలంగాణ సంప్రదాయానికి ప్రతిబింబంగా నాటి సీఎం కేసీఆర్ ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ:మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్**

**కొండారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ:మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

షాద్ నగర్,సెప్టెంబర్22(నేటి శుభోదయ):తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిలువెత్తు నిదర్శనం అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సోమవారం కొండారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ మహిళలకు ఉచితంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. తరతరాల నాటి నుంచి మన తెలంగాణ ప్రాంతాల మహిళలకు ప్రత్యేకంగా గౌరవించుకోవడం మన సంప్రదాయం,మన గౌరవానికి సూచిక అని,ముఖ్యంగా బోనాలు,బతుకమ్మ పర్వదినాలలో మహిళలను ఆరాధిస్తూ బోనం రూపంలో,బతుకమ్మ రూపంలో పూజలు చేస్తామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పర్వదినాలలో ముఖ్యమైన దసరా పండుగ రోజు తెలంగాణ ఆడపడుచులంతా



సంతోషంగా బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలని ఆకాంక్షతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఆడపడుచుకు ఉచితంగా బతుకమ్మ చీరలు అందజేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరమే మన ప్రాంత పర్వదినాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు. ఎక్కడైతే మహిళలు సంతోషంగా,స్వేచ్ఛగా ఉంటారో ఆ ప్రాంతంలో లక్ష్మీ కళకళలాడుతుందని,దేవతలు సంచరిస్తారనే నానుడి ఉందని గుర్తు చేశారు. గ్రామ మహిళల సంతోషం కోసం ప్రేమ్ కుమార్ గౌడ్ సొంత ఖర్చులతో బతుకమ్మ చీరలను ఉచితంగా అందజేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ ఈట గణేష్,మాజీ జడ్పీటీసీ నర్సింగరావు,మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్,కేశంపేట్ మాజీ సర్పంచ్ వెంకటట్ రెడ్డి,శ్రీశైలం గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ కుమార్,పాపిరెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ తోట ఆంజనేయులు,అల్వాల సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్,సీనియర్ నాయకులు వాజిద్, మాజీ కో ఆప్షన్ నెంబర్ జమాల్ ఖాన్,పీఏసిఎస్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్,సింగిల్ విండో వైస్ చైర్మన్ పి.అంజిరెడ్డి,మాజీ ఎంపిటిసిలు బాలరాజ్,నవీన్ వెంకటేష్,దశరథం,యాదయ్య,శ్రీను,రాజు,రామ్ రెడ్డి,కంచుకోట



బాలరాజు,గ్రామ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ మిత్ర బృందం ఉదయ్ కుమార్,దశరథం,అరవింద్, శేఖర్, రామకృష్ణారెడ్డి, శ్రీశైలం, లింగం,రాములు,ఆసిఫ్,శ్రీశైలం యాదవ్,శ్రీకాంత్ గౌడ్, కర్ణాకర్, ఆగం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల అభివృద్ధికి తక్షణ చర్యలు అవసరం

- **రాజ మార్గానికి సేవా,అనుసంధాన మార్గాలు నిర్మించండి**
- **సీఎం రేవంత్ ని కోరిన మంత్రి తుమ్మల**
- **ప్రధాన సమస్యలపై సీఎంకు మంత్రి తుమ్మల లేఖ**
- **రహదారుల అవసరాల దృష్ట్యా ప్రాధాన్యత కల్పించండి**
- **ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్డు కల్పించండి**
- **ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు 7 కిమీటర్ల అనుసందానించాలి**
- **జగ్గయ్యపేట కొత్తగూడెం నేషనల్ హైవే మంజూరుకు మంత్రి వినతి**
- **రహదారుల నిర్మాణంతో పరిశ్రమలు, పర్యాటక రంగం అభివృద్ధి**
- **కలెక్టర్లు నేషనల్ హైవే అధికారుల తో సమీక్షలో సీఎం రేవంత్ ను లేఖ ద్వారా కోరిన తుమ్మల**







ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో జాతీయ రహదారి అభివృద్ధి, అనుసంధాన రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లాలో రవాణా సౌకర్యాల మెరుగుదల,పారిశ్రామిక పురోగతికి రహదారుల విస్తరణ, అనుసంధానంతో సాధ్యమవుతుందని తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో కలెక్టర్లు, నేషనల్ హైవే అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో లేఖ ద్వారా ఈ అంశాలను తుమ్మల ప్రస్తావించారు. రహదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రి తుమ్మల లేఖలను అందించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను వారికి వివరించారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే (జాతీయ రహదారి)కి ఖమ్మం నియోజకవర్గ పరిధిలో రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు పూర్తి అయ్యేలా ఖమ్మం – కొరివి రోడ్డు నుండి నూతన కలెక్టరేట్ (అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే) వరకు7 కిలోమీటర్ల రహదారిని, రింగ్ రోడ్ కు అనుసంధానంగా తక్షణం మంజూరు చేయాలని సీఎంను కోరారు. జగ్గయ్యపేట-కొత్తగూడెం వయా బోనకల్, వైరా, తల్లాడ నేషనల్ హైవే ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కేంద్రానికి సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారులు పూర్తి చేస్తే ఖమ్మం జిల్లాలో పరిశ్రమలకు, వాణిజ్యానికి, పర్యాటక రంగాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం, పాల్వంచ, మణుగూరు, అశ్వాపురం వంటి పారిశ్రామిక పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాద్రి రామాలయం కొత్త శోభ సంతరించుకొని ఉందని పేర్కొన్నారు. అలాగే పలు ప్రముఖ పుణ్యక్షేత్రాలు సులభంగా అనుసంధానమవుతాయని పేర్కొన్నారు. దీంతో ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా సారపాక నుండి కాలేశ్వరం వరకు వయ అశ్వాపురం.ఎటూరి నాగారం జాతీయ రహదారిని మంజూరు చేయాలని, బూర్గంపాడు నుండి జంగారెడ్డిగూడెం వరకు వయా ములకలపల్లి, దమ్మపేట వరకు నూతన జాతీయ రహదారిని మంజూరు చెయ్యాలని కోరారు. రహదారుల విస్తరణ, బైపాస్ అనుసంధానం, కొత్త నేషనల్ హైవే మంజూరుపై దృష్టి సారించాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రజా రవాణా, పరిశ్రమలు, పర్యాటక రంగాల అభివృద్ధి కోసం ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ కేంద్రానికి పంపితేనే ప్రాంతీయ ప్రజలు నిజమైన లాభం పొందుతారని మంత్రి అభిప్రాయపడ్డారు. రహదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ తక్షణ ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## ఉప్పర్ పల్లి సొసైటీ భవనంలో ప్రతిష్టించిన దుర్గామాతకు తొలి పూజ:సామా ఇంద్రపాల్ రెడ్డి



రాజేంద్రనగర్,సెప్టెంబర్22(నేటి శుభోదయ):నవరాత్రులలో దుర్గామాత పూజలో ప్రత్యేకతలు ఏమిటంటే,తొమ్మిది రోజుల పాటు దుర్గామాత తొమ్మిది రూపాలను (నవదుర్గలు) పూజించడం



నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి తెలిపారు,సోమవారం ఉప్పర్ పల్లి సొసైటీ భవనంలో శ్రీ వీరాంజనేయ భక్త సమాజం సభ్యుల ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని పూజ పూజారులతో వేదమంత్రాల విచ్చరణతో ప్రతిష్టించడం జరిగిందని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దుర్గామాతను పూజిస్తే భక్తుల శ్రేయస్సు శాంతిని కోరుతూ ఉపవాసం ఉండటం,దుష్టుడైన మహిషాసురుడిపై ఆమె విజయాన్ని, అంటే చెడుపై మంచి సాధించిన విజయాన్ని ఆచరించడం జరుగుతుందన్నారు.ఈ పండుగలో ఘటాస్థాపన, తొమ్మిది రాత్రులు పూజలు,చివరి రోజున విజయదశమి నిర్వహించడం వంటివి ముఖ్యమైన ఆచారాలు ఉన్నాయన్నారు.

## బాధిత కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం అందజేత



నేటిశుభోదయ తలకొండపల్లి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి,మమ్మద్ అనారోగ్యాలతో మరణించడం జరిగింది.ఈ విషయం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకురాల అశోక్ గౌడ్ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కు తెలియజేయడంతో .వెంటనే స్పందించిన తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ.. తమ ట్రస్టు తక్షణ సహాయంగా బాధిత కుటుంబానికి ముకురాల అశోక్ గౌడ్ 3000 రూపాయలు ఆర్థిక సాయం మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బంగారుగడ్డ రాజశేఖర్,మాజీ వార్డ్ నెంబర్ దేశామోని రాములు, వడ్డే ఆంజనేయులు,జీన్నుకుంట్ల చంద్రశేఖర్, జనిల్,జిన్నుకుంట్ల దాస్,హైమద్, సమ్మద్ తదితరులు వివిధ నాయకులు పాల్గొన్నారు.

## బిఅర్ఎస్ పార్టీ హయాములో పెట్టిన శిలాఫలకాలను ధ్వంసం చేసిన ఇతర పార్టీల నాయకులపై కఠిన చర్యలు తీసుకోండి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.





షాద్ నగర్, సెప్టెంబర్ 22(నేటి శుభోదయం): కొందుర్గు మండల పరిధిలోని గంగన్నగూడ గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో గంగన్నగూడ నుంచి ఎదిర వరకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవ సందర్భంగా అప్పటి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,ఇప్పటి జడ్పిటిసి, ఎంపీపీ, పిఎసిఎస్ చైర్మన్,గ్రామ సర్పంచ్ మరియు రావిర్యాల,ఎదిర గ్రామాల అప్పటి ఎంపిటిసిలు అప్పటి సర్పంచుల పేర్లతో శిలాఫల్కం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధంగా ఆరోజుల్లోనే కొందుర్గు నుండి తంగేళ్లపల్లి వరకు బి.టి రోడ్డు అప్పటి ఎమ్మెల్యే ప్రారంభించిన శిలాఫలకం,అలాగే చెరుకుపల్లి,విశ్వనాథపూర్,తంగళ్ళపల్లి గ్రామాల అప్పటి ఎంపిటిసి సర్పంచుల ప్రోటోకాల్ పేర్లతో కూడిన శిలాఫలకాన్ని కూడా ధ్వంసం చేయడం జరిగిందన్నారు. రోడ్లకు సంబంధించిన సూచిక బోర్డులను కూడా తీసివేయడం జరిగింది.ఈ విషయం తెలిసిన వెంబడే మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేను కూడా గ్రామాన్ని సందర్శించి స్థానిక కొందుర్గు ఎస్ఐ రవీందర్ నాయక్ కు ఫిర్యాదు చేస్తూ శి లా ఫలకాలను ధ్వంసం చేసిన వ్యక్తులపై తగు చర్యలు తీసుకోమని,దావీదుగా శిలాఫలకాలను పునరుద్ధరించి మళ్లీ యధా స్థానంలో కట్టాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాజి జెడ్పీటీసీ కుమారుడు ఎదిర రామకృష్ణ,ఎదిర మాజీ ఎంపిటిసి సత్య ప్రమోదరావు,టి.గోపాల్ రెడ్డి,కుమ్మరి బాలరాజ్,యాదిరెడ్డి, తదితరులు ఉన్నారు.





## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చేసిన శ్రీనివాస్ యాదవ్



నేటిశుభోదయ తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన పులిజాల శ్రీను (40) అకస్మాత్తుగా బుధవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ, సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆ కుటుంబానికి ఆర్థిక సాయంగా రూ, 3000 వేల రూపాయలు సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్,పెంటయ్య గౌడ్,బొల్లు వెంకటయ్య,సుల్తాన్ ,జగన్,శ్రీశైలం,బాల్ చెన్నయ్య,బాలస్వామి,మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ వాసులకు న్యాయం చేస్తా

### - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్,సెప్టెంబర్22 (నేటి శుభోదయ): హనుమాన్ నగర్ వాసులకు పట్టాలు ఇప్పించడానికి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.హనుమాన్ నగర్ వాసులు సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి తమ స్థలాలను అధికారులు ఇటీవల పరిశీలించారని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..హనుమాన్ నగర్ లో నివసించే ప్రతి ఒక్కరికి పట్టాలు కేటాయించాలని, ఇప్పటికే పలుమార్లు అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని వారికి గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అందుకు సానుకూలంగా ఉన్నారని,అధికారులు పేదలకు న్యాయం చేయడానికే స్థలాలను పరిశీలించాలని వారికి వివరించారు.స్థానికులు ఎవరు ఆందోళన చెందొద్దని వారందరికీ నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఇల్లు పోతాయని ఎవరైనా చెప్పినా వదంతులు నమ్మొద్దని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు దక్కేలా తాను చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

## ప్రజా పాలనలో అక్రమానిస్టులు సిగ్గుచేటు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం



షాద్ నగర్,సెప్టెంబర్22(నేటి శుభోదయ): కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులుగా ఉంటూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే వైఖరి తీసుకున్న సోయం బాబురావు,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని కేషంపేట మండల లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు జరుపుల రాజు నాయక్ తెలిపారు.సోమవారం తెలంగాణ గిరిజన



సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ బిఆర్ఎస్ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ సీపీఎం నాయకులు శ్రీను నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జరుపుల రాజు నాయక్ మాట్లాడుతూ..గత 50 సంవత్సరాలుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని వారు అన్నారు.సోమవారం ఉదయం 6గంటల సమయంలో వారిని అక్రమంగా అరెస్ట్ చేసి షాద్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగా ఆనాడున్న సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధి పొందిందని అన్నారు. కొంతమంది బిజెపి పార్లమెంటు సభ్యులతో సంతకాలు చేయించి ప్రధాని నరేంద్ర మోడీకి మెమొరాండం సమర్పించారని గుర్తు చేశారు.బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని అన్నారు.అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం,ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారని ఆరోపించారు.వీరు వ్యక్తిగతంగా చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.గతంలో కూడా అనేకసార్లు సుప్రీంకోర్టు,హైకోర్టుల్లో కేసులు వేసి ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేశారని గుర్తుచేశారు.అయినా సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లాంటి కొంత మంది పరిష్కారం కానీ రాజ్యాంగ వ్యతిరేక డిమాండ్ ను పదే పదే ముందుకు తెస్తూ న్యాయస్థానాల్లో కావాలని కేసులు వేస్తూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు.వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కోట్లాదిమంది ఆదివాసి గిరిజనుల హక్కులను,షెడ్యూల్డ్ ప్రాంత రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 కు వ్యతిరేకంగా పోరాడాలని హితవుపలికారు.షెడ్యూల్ ప్రాంతంలో 100శాతం స్థానిక గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ గత 25 ఏళ్లుగా అమలైన జీఓ నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేసి ఐదేళ్లు గడుస్తున్నా కొత్త జీవో కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు పోరాడటం లేదని నిలదీశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1/70 చట్టం,పీసా చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల భూములు,అటవీ సంపదను బడా కార్పొరేట్లకు, భూస్వాములకు కట్టబెడుతున్నా ఆ పార్టీలోని గిరిజన ప్రజాప్రతినిధులు ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు.గిరిజన బంధు తరహాలో ప్రతి గిరిజన కుటుంబానికి12 లక్షలు ఇస్తాం,ప్రతి గిరిజన గూడెం,తండాల పంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ఇస్తాం,పోడు భూములకు హక్కులు కల్పిస్తాం,మైదాన ప్రాంతంలో ఐటిడీఏలను నిర్మిస్తాం,రిజర్వేషన్లను 10 నుండి 12 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 15 రకాల హామీలపై గిరిజనులు పోరాడకుండా దృష్టిని మళ్లించడానికే కుట్రపూరితంగా ఆ పార్టీ వ్యవహరిస్తుందనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేశామనే పేరుతో సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ,విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ సృష్టించే వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు, కాంగ్రెస్ పార్టీల మాయలో గిరిజనులు పడోద్దని విజ్ఞప్తి చేశారు.

## 'రాజానగరం నియోజకవర్గాన్ని ఉన్నత విద్యకు నిలయంగా.. అభివృద్ధి చేయండి'

### విద్యాశాఖ మంత్రి లోకేష్ కు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వినతి రాజానగరం, కోరుకొండలలో డిగ్రీ కాలేజీల ఏర్పాటు చేయాలి



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: రాజానగరం నియోజకవర్గాన్ని విద్యా నిలయంగా, ఉన్నత విద్యకు కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విద్యాశాఖ మంత్రి లోకేష్ను కోరారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొంటున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ' రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి రాజానగరం అభివృద్ధి, తన ప్రాంత ప్రజల సంక్షేమం కోసం వినతి పత్రాలను అందించిన విషయం తెలిసిందే. కాగా సోమవారం విద్యా శాఖ మంత్రి లోకేష్ ని కలిసి రాజానగరంలో పలు విద్యాసంస్థల ఏర్పాటు, అభివృద్ధి కొరకు వినతిపత్రం అందించారు. వీటిలో ముఖ్యంగా రాజానగరం, కోరుకొండ ప్రాంతాల్లో డిగ్రీ కాలేజ లను ఏర్పాటు చేయాలని కోరారు. వీటితోపాటు గాదరాడ, శ్రీకృష్ణపట్నం, దివాన్ చెరువు, రాజానగరం ప్రాంతాల్లో ఇంటర్ కాలేజీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేస్తే.. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు నియోజకవర్గంలోనే ఇంటర్, డిగ్రీ వంటి ఉన్నత విద్యలను అభ్యసించడానికి అవకాశం ఉంటుందన్నారు. పుణ్యక్షేత్రం, గాడాల, తుంగపాడు, వెదుళ్ళపల్లి గ్రామాల్లో ప్లస్ టు కాలేజీలను ఇంటర్ కాలేజీలుగా మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. అటు కాకినాడ .. ఇటు రాజమండ్రి నగరాలకు మధ్యన ఉన్న రాజానగరం ప్రాంతంలో 'ఐటీ హబ్' ఏర్పాటు చేస్తే యువతకు సాఫ్ట్ వేర్ రంగంలో చక్కటి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. వీటితోపాటు ఒక పాలిటెక్నిక్ కాలేజీ, ఐటిఐ కాలేజ లను మంజూరు చేయాలని కోరారు. రాజానగరంలో ఎస్టిపిఐ ఏర్పాటు చేయాలన్నారు. 'అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల' ను ఏర్పాటు చేస్తే.. యువతీ యువకులకు మేలు జరుగుతుందన్నారు. మనబడి, మన భవిష్యత్తు ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. రాజానగరం నియోజకవర్గంలోని ముక్కినాడ, రాధేయపాలెం గ్రామాల్లో సెల్ టవర్ల ఏర్పాట చేయాలని కోరారు. గతంలోనే ఈ సమస్యలకు సంబంధించి ఎమ్మెల్యే బలరామకృష్ణ.. మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రాలు సమర్పించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో అవినీతి అక్రమాలపై ప్రత్యేక విచారణ బృందంతో విచారణ జరిపించి.. కారకులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వీటితోపాటు ఆదికవి నన్నయ యూనివర్సిటీ, రాజమహేంద్రవరంలోని స్పోర్ట్స్ ప్రాజెక్టులను త్వరితగతను పూర్తి చేయాలని విన్నవించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వినతులపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడిగిన వాటిని మంజూరు చేయించడమే కాకుండా అవసరమైన సహకారాన్ని కూటమి ప్రభుత్వం నుంచి అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## పార్లమెంట్ సభ్యురాలు బాంసురి స్వరాజ్ కు ఘనంగా వీడ్కోలు పలికిన బిజెపి నేతలు..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యురాలు బాంసురి స్వరాజ్ కు రాజమండ్రి (మధురపూడి) విమానాశ్రయంలో ఆ పార్టీ నేతలు ఘనంగా వీడ్కోలు పలికారు. రాజమహేంద్రవరంలోని ఒక ప్రత్యేక వేదికపై భారీ స్థాయిలో నిర్వహించిన 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక.. కార్యక్రమంలో పాల్గొనేందుకు భాంసూరి ప్రత్యేకంగా విచ్చేశారు. ఈ సమావేశంలో ఆమె తన అభిప్రాయాలను, ఆలోచనలను బిజెపి నేతలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు బిజెపి సీనియర్ నేతలు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పరిమి రాధ, బొమ్ముల దత్తు, నీరుకొండ వీరన్న చౌదరి, మద్దిపాటి రజని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. పార్టీ సంస్థాగతంగా తీసుకున్న నిర్ణయాలపై క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్న విధి విధానాలపై ఎంపీ భాంసురితో కొద్దిసేపు చర్చించారు. సమావేశం ముగిసిన అనంతరం ఆమెకు విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాజానగరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిపాటి రజిని, తదితర నేతలు పాల్గొన్నారు.




## ధర్మవరంలో నూలు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన వైసిపి నేత ముదునూరి మురళి రాజు




కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు, (నేటి శుభోదయ): ఎంఎంఆర్ ట్రస్ట్ తరఫున ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణం రాజు అన్నారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో పర్యటించి నూలు భావన ఋషి ఇటీవల కాలంలో అనారోగ్యంకు గురికావడంతో వారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరఫున ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు అండగా ఉంటానని భరోసా కల్పిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో నానిపల్లి చంటి, కోలా తాత బాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, రాయుడు దొరబాబు, గుద్దటి రమేష్, గిడుతూరి రాంబాబు, నూలు రమణ, నూలు నూకరాజు, కేశవరపు శ్రీను, నల్ల వెంకటేష్, దాడి పుత్రయ్య, కదారి వీరబాబు, కదారి శ్రీను, తదితరులు పాల్గొన్నారు




## దైవమాత ఆశీర్వాదంతో భక్తులకు సంపూర్ణ స్వస్థత

### ఖమ్మంమేత్రాసనం ప్రోక్రేటర్ ఫాదర్ సూరేపల్లి ఐజక్



ఖమ్మం, నేటి శుభోదయ ::: దైవమాత మేరీ మాత ఆశీర్వాదంతో భక్తులందరికీ సంపూర్ణ స్వస్థత కలుగుతుందని ఖమ్మం మేత్రాసనం ప్రోక్రేటర్ ఫాదర్ సూరేపల్లి ఐజక్ తెలియజేశారు. అద్భుతాల మేరీ మాత దేవాలయంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోని ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఫాదర్ జయరాజు, ఫాదర్ థామస్, ఫాదర్ జోజి, సిస్టర్ సుజాత, బ్రదర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ ఐజక్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు తన నిత్యజీవితంలో చేసిన అద్భుతాలు, చేసిన సేవా కార్యక్రమాలు బోధించారు. యదార్థ జీవితం, ధనాపేక్ష లేని జీవితం, మనిషిని ఒక ఉన్నతునిగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. దేవ మాత మరియు తల్లి ఎంతోమంది భక్తుల కుటుంబాలలో గొప్ప గొప్ప అద్భుతాలు చేస్తూ ఆశీర్వాదాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ ప్రార్థన కార్యక్రమంలో మణుగూరు, జూలూరుపాడు, నల్గొండ, కోదాడ, విజయవాడ తదితర సుధూర ప్రాంతాల నుండే గాకుండా 50 గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోని ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.





## పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దుర్గామాత విగ్రహం ప్రతిష్ట: బాల్ రెడ్డి రవికాంత్ రెడ్డి



రాజేంద్రనగర్,సెప్టెంబర్22(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీలోని పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దేవీ నవరాత్రుల ప్రారంభమయ్యాయని మణికొండ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి రవికాంత్ రెడ్డి తెలిపారు.సోమవారం గణపతి పూజ పుణ్యాహవాచనం అంకురారోపణ అఖండ దీప స్థాపనతో అమ్మవారు బాలాత్రిపుర సుందరి గా పూజలందుకున్నారు.మొదటి రోజు కావున విశేషంగా భక్తుల కుంకుమార్చన కూడా పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందినారు రోజు కూడా ఇదే విధంగా సాయంకాల సమయంలో శ్రీ చక్రవర్చపార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దేవీ నవరాత్రుల ప్రారంభమయ్యాయి.గణపతి పూజ పుణ్యాహవాచనం అంకురారోపణ అఖండ దీప స్థాపనతో అమ్మవారు బాలాత్రిపుర సుందరిగా పూజలందుకున్నారు.సోమవారం మొదటి రోజు కావున విశేషంగా భక్తుల కుంకుమార్చన కూడా పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందినారు రోజు కూడా ఇదే విధంగా సాయంకాల సమయంలో శ్రీ చక్రవర్చన అభిషేకము కుంకుమార్చన జరుగుతాయి.కాబట్టి భక్తులందరూ కూడా పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్నిన అభిషేకము కుంకుమార్చన జరుగుతాయి.కాబట్టి భక్తులందరూ కూడా పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందగలరని కోరారు.





# ప్రత్తిపాడులో 33 ఏళ్లుగా సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ బాబురావుకు ఘన సన్మానం



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,(నేటి శుభోదయ) : ప్రత్తిపాడులో 33 ఏళ్లుగా జర్నలిస్టుగా సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టు కొత్తూరు బాబురావు సత్యవతి దంపతులకు సోమవారం రాచపల్లి అరుణాచలేశ్వర దేవస్థానంలో ఘన సన్మానం జరిగింది. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు రమణానంద స్వామి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్తిపాడు ఎస్ఐ ఎస్ .లక్ష్మీకాంతం ఆలయ నిర్వాహక కమిటీ మాతాజీ నిర్మల, సభ్యులు ఎల్ తాతాజీ, జక్కా త్రిమూర్తులు, కారే శ్రీరామచంద్ర, ధర్మవరం, రాచపల్లి గ్రామ పెద్దలు సానా నూకరాజు నాయుడు, ముత్యాల సత్యనారాయణ స్థానిక పాత్రికేయులు ప్రగడ రామకృష్ణ,



గళ్ళ కృష్ణమోహన్, గుబ్బల శివశంకర్, బూతుకూరి బాలకృష్ణ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ 33 ఏళ్ల పాటు మండలంలో సుదీర్ఘ పాత్రికేయ సేవలు అందిస్తున్న జర్నలిస్ట్ బాబురావు సేవలు ప్రశంసనీయమన్నారు. అన్నమయ్య కలా క్షత్రం జిల్లా అధ్యక్షుడు సానా నూకరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా పనిచేస్తూ అందరి మన్ననలు అందుకుంటున్న అందరివాడు జర్నలిస్టు బాబురావుని అభినందించారు.

# రైల్వే కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## ప్రముఖులను సన్మానించిన కాలనీవాసులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని రోడ్డు నెంబర్3, 4 ప్రధాన సెంటర్లోని బతుకమ్మ వేడుకలను మహిళలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మణులు పెద్ద ఎత్తున బతుకమ్మల పేర్చుకొని వైభవపేతంగా వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మా తల్లి బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడపడుచులు ఉత్సాహ భరత వాతావరణం లో నృత్యాలు చేస్తూ పాటల పాడుతూ ఆనంద కేరింతలతో బతకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రముఖులను దుస్సాల్వాతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ప్రముఖ సీనియర్ జర్నలిస్టు డాక్టర్ ఎట్ అవార్డు గ్రహీత ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ డాక్టర్



బాబురావు తో పాటు ఉపాధ్యాయ వృత్తి నుంచి పదవి విరమణ పొందిన కేశవతోపాటు ప్రశంస అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు సీతారాములను రైల్వే కాలనీ కమిటీతోపాటు మహిళా మణులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రముఖులు మాట్లాడి తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. మహిళా మణులు ఆడిన బతుకమ్మ వేడుకలలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నటువంటి మహిళలకు మొదటి రోజు ఐదో రోజు తొమ్మిదో రోజు వేడుకల్లో పాల్గొన్న మహిళలకు బతుకమ్మల యొక్కవేడుకల్లో బతుకమ్మను పూలతో పేర్చిన విధానాన్ని బట్టి కొందరు ప్రముఖుల ద్వారా పరిరక్షణ జరిపి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందించే విధంగా కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వంద పాటలు-వంద మంది గాయకులు

## వి ఎంఎన్ కల్చరల్ ఆర్గనైజేషన్ చే వినూత్న ప్రయోగం

### ప్రపంచ రికార్డు కై ఏర్పాట్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: వంద సినిమా పాటలు, ఒకే వేదికపై వందమంది గాయనీ గాయకుల ప్రదర్శన వీక్షించబోతున్నారు ఖమ్మం కళాభిమానులు. ఈ ప్రయోగం ఒకింత ఆశ్చర్యంగా అనిపిస్తున్నప్పటికీ ఇది నిజం. ప్రముఖ గాయని వంజా మాలతి ఆధ్వర్యంలోని వంజా మాలతి నాయుడు(వి ఎం ఎన్)కల్చరల్ ఆర్గనైజేషన్ ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం వేదికగా త్వరలో ఈ బృహత్ కార్యక్రమం నిర్వహించబోతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన వందమంది గాయనీ గాయకులచే ఈవెంట్ నిర్వహిస్తున్నామని ఒక్కో సింగర్ ఒక్కో పాట ఆలపిస్తారని ప్రపంచ రికార్డు సాధన కోసం ఈ వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు వి ఎంఎన్ కల్చరల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు వంజా మాలతి తెలిపారు.

# ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

## రాష్ట్ర ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీ బోర్డు డైరెక్టర్ కన్నబాబు

## ప్రత్తిపాడులో స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ అవగాహన సదస్సు



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీ బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు అన్నారు. సోమవారం నియోజవర్ కేంద్రమైన ప్రత్తిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన "స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్" (ఆరోగ్యకరమైన మహిళలు–బలమైన కుటుంబాల కోసం వైద్య శిబిరాలు) కార్యక్రమం లో కన్నబాబు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో రాచపల్లి పిహెచ్సి ప్రధాన వైద్యాధికారిని గీతా సుధ, కాకినాడ జిజిహెచ్ ప్రసూతి వైద్య నిపుణులు కృష్ణవేణిలు మహిళలలకు మరియు గర్భిణీలకు వైద్య సేవలు అందించినారు. క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించాలని, వైద్య పరీక్షలు మరియు స్క్రీనింగ్ ను ప్రతి మహిళ వినియోగించుకోవాలని డాక్టర్ గీత సుధా తెలిపారు. అలాగే ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్తికి నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగుల నాని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ టిడిఆర్ పద్మావతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, బిజెపి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ బొల్లు వెంకటేశ్వరరావు, వాకపల్లి సర్పంచ్ రోంగల నాగేశ్వరరావు, మదినే వెంకన్న దొర, జనసేన మండల యువ నాయకులు గోపిశెట్టి శ్రీను, పోలిశెట్టి శ్రీను, ముత్యాల రాంబాబు, రావూరి తాతాజీ, మొర్త లాజరు, హెల్త్ అసిస్టెంట్ చంద్రరావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# రాష్ట్రవ్యాప్తంగా వెల్లువలా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

- రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకు
- 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తెచ్చాం
- అధికారులు ప్రజల ప్రతి పైసాకు జవాబుదారీగా ఉండాలి
- ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వెల్లువలా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం ముదిగొండ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకత్వం మొత్తం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా



ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కే కాదు రాష్ట్ర ప్రగతికి వేస్తున్న పునాదులను చూసి జిల్లా స్థాయి నాయకులే కాదు శాసనసభ్యులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి వస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయి అంటే 10 సంవత్సరాలు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తాయని భావించి శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. దురదృష్టకరం 10 సంవత్సరాలు ఈ రాష్ట్రం కెసిఆర్ కుటుంబం చేతిలో బందీ అయింది అన్నారు. ఆర్థికంగా, పాలన వ్యవస్థ ను పది సంవత్సరాల్లో విధ్వంసం చేశారని అన్నారు. వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని తెలిపారు. వ్యవస్థలను ఎత్తివేసి, వారు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని చూస్తుంటే కడుపు తరుక్కుపోతుంది, 24 గంటలు పనిచేసిన ఈ వ్యవస్థలను సర్ ఇది ఎందుకు సమయం సరిపోని పరిస్థితి నెలకొంది అన్నారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రిని, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిసాం అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో నెలకు 11 వేల కోట్లు వడ్డీలు కట్టడానికే సరిపోయింది అన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలి ఆర్థిక వ్యవస్థ గాడిలో పడాలి అన్న సంకల్పంతో 26 వేల కోట్ల అప్పును గత పాలకులు 11.50 శాతంతో తీసుకువస్తే ఆ వడ్డీ రేటును 8 శాతానికి తగ్గించాం అన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసిన పన్ను చెల్లిస్తున్నారు వారి పన్నులతోనే అధికారులు ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నాం, గత పాలకులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం ఈ రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు, ఉద్యోగ వ్యవస్థ జవాబుదారీగా ఉండాలి అన్నారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన 15 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా పోయారు మా ప్రభుత్వం రాగానే నెలకు 700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు అభివృద్ధి అంటే ఏమిటో తెలియని పరిస్థితి ఉపాధి హామీలో భాగంగా 100 రోజుల పనిలో చేపట్టే కార్యక్రమాలకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించే వారిని విమర్శించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో ఒక బడి ఒక రోడ్డు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాష్ట్ర ప్రజలకు దక్కలేదు అన్నారు. కృష్ణా నదిపై నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలోనే నిర్మించాం కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టు కట్టలేదు, అటు గోదావరిపై లక్ష కోట్లు అప్పు తెచ్చి కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు కుంగి పోయింది అన్నారు. లక్ష కోట్ల అప్పు తెచ్చారు అవి ఏమైపోయాయో ఎవరికీ తెలియని పరిస్థితి రాష్ట్రంలో ఉంది అన్నారు. దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టు గత పాలకులు చంపేశారు, తిరిగి ఆ ప్రాజెక్టుకు ప్రజా ప్రభుత్వం జీవం పోస్తుందని తెలిపారు. మన ప్రభుత్వం వచ్చింది సరదాగా ఉందాం, నియోజకవర్గ ప్రజలతో సమయం కేటాయించి తిరుగుదాం అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే కడుపు తరుక్కుపోతుంది. ఏ ఒక్క నిమిషం వృధా చేసిన రాష్ట్రానికి నష్టం చేసిన వారం అవుతాం అని భావించి యావత్ క్యాబినెట్ సభ్యులు రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి



తో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నాను, అందుకే మధుర నియోజకవర్గ ప్రజలకు వారు కోరుకున్న మేరకు సమయం కేటాయించలేకపోతున్నానని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మధుర నియోజకవర్గ ప్రజల విలువైన ఓటును వినియోగిస్తున్నానని అన్నారు. తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా కార్యక్రమం కింద రైతుల ఖాతాల్లో జమ చేసి దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించింది అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 21 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించింది అన్నారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం, పేదవాని కళ్ళల్లో ఆనందం చూసి ఇందిరమ్మ ప్రభుత్వం తన్మాయం చెందుతుంది అన్నారు. పంటలకు మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యం సాగు చేసిన రైతులకు కింటాకు 500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత కలలను సాకారం చేసేందుకు సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 56వేల ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మరో 30 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించాలని నిర్ణయించి మొదటి సంవత్సరం లక్ష్యానికి మించి 21,635 కోట్లు పొట్టి లేని రుణాల మొత్తం మహిళా సంఘాలకు అందజేశామని తెలిపారు. రాష్ట్రంలోని లక్షలాది బిడ్డల చదువు ప్రజా ప్రభుత్వం బాధ్యత, రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి ఉచితంగా ప్రపంచ స్థాయిని విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఒక్కో పాఠశాలను 200 కోట్లతో నిర్మిస్తున్నామని రాష్ట్రంలో ఒకేసారి 14 పాఠశాలల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామని డిప్యూటీ సీఎం వివరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 'రాజమహేంద్రవరం నగరంలో జనసేన పార్టీకి పూర్వ వైభవం సాధించడం ఖాయం..'

## పవన్ కళ్యాణ్ కు, కష్టకాలంలో వెన్నంటి నిలిచిన పార్టీ క్యాడర్ కు కృతజ్ఞతలు

## అనుశ్రీ కి రాజకీయ పునర్జన్మ నిచ్చిన జనసేన నేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపిన కేడర్..

## మీడియా సమావేశంలో జనసేన పార్టీ ఇన్చార్జి అత్తి (అనుశ్రీ)సత్యనారాయణ



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి( ఏ.కె.): జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తామని అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ పేర్కొన్నారు. తనపై



వచ్చిన నిందలు , ఆరోపణలు సమీసీ పోవడంతో జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనను మళ్ళీ పార్టీలో ముఖ్య పదవి ఇచ్చి రాజకీయ పునర్జన్మ కల్పించడం పట్ల రాజమహేంద్రవరం నగర పార్టీ ఇన్చార్జిగా పునర్ నియామకం పొందిన అత్తి(అనుశ్రీ )సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. గత మూడు నెలల క్రితం పవన్ కళ్యాణ్ నటించిన హర హర వీరమల్లు సినిమా పంపిణీ, ప్రదర్శనలు సందర్భంగా ఏర్పడిన వివాదంలో సత్యనారాయణ ను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా జనసేన పార్టీ నుంచి తాత్కాలికంగా బహిష్కరించిన సంగతి విధితమే. ఆ వివాదం సమీసీ పోవడంతో పార్టీ అధిష్టానం మళ్లీ పార్టీలో చేర్చుకొని నగర ఇన్చార్జి బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ సమావేశ మందిరంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ అంటే సినీ హీరో అభిమానిగా, ఆ పార్టీ నాయకునిగా ఆయనకు విధేయుడునని పేర్కొన్నారు. తనను పార్టీ బహిష్కరించిన అనంతరం కష్టకాలంలో ఉన్న తనను పార్టీ పార్టీ క్యాడర్ వెన్నంటి ఉన్నారని వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో మళ్లీ చేర్చుకుని తనకు రాజకీయ పునర్జన్మ కల్పించిన సందర్భంగా రాబోయే కాలంలో నగరంలో పార్టీ బలోపేతానికి కష్టించి పని చేస్తానని అన్నారు. గతంలో ఏర్పడిన వివాదం వ్యాపారపరమైనదని, పార్టీకి సంబంధం లేదని అన్నారు. అయినప్పటికీ తాను ఏమైనా తప్పులు చేసి ఉంటే క్షమించాలని అన్నారు. పార్టీకి దూరమైనప్పటికీ పార్టీ నాయకత్వం, కేడరు తన వెంటే ఉందని అన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, జనసేన పార్టీలోకి సత్యనారాయణ ను మళ్లీ తీసుకోవడం ద్వారా ఆయన మీద ఉన్న నిందలన్నీ తొలగిపోయాయని హర్షం వ్యక్తం చేశారు. నగరంలో జనసేన పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలని, నగరంలోని 44 వార్డు కమిటీలను నియమించి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు వై వి డి ప్రసాద్ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ విజయ దుర్గ అమ్మవారిని దర్శించుకున్న..

## రాష్ట్ర ఖాది, గ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్ కొమ్ములు కన్నబాబు..



కాకినాడ జిల్లా,ప్రత్తిపాడు,(నేటి శుభోదయ): దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు అన్నారు. దేవీ నవరాత్రులను పురస్కరించుకుని సోమవారం ప్రత్తిపాడు గ్రామ పంచాయతీ సమీపంలో వేంచేసి ఉన్న విజయ దుర్గా అమ్మవారిని కన్నబాబు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్థానిక మునసీబు రామాలయం వద్ద దశమి నవరాత్రులు పురస్కరించుకుని ప్రతిష్టించిన దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారు ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువ నాయకులు అంబటి బుజ్జి, లంపకలోవ సొసైటీ డైరెక్టర్ మదినే వెంకన్న దొర, టిడిపి నాయకులు పోలిశెట్టి శ్రీను, మదినే స్వామి ఆలయ కమిటీ సభ్యులు, భవానీలు తదితరులు ఉన్నారు



# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు/కిర్లంపూడి (నేటి శుభోదయ): దసరా శరన్న నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా కిర్లంపూడి గ్రామంలో వేంచేసియున్న కనకదుర్గమ్మ ఆలయాల్లో మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం సతీమణి ముద్రగడ పద్మావతి, వైసిపి కోఆర్డినేటర్ గిరిబాబు దంపతులు కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిబాబు మాట్లాడుతూ దసరా శరన్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో కలిగి ఉండాలని ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620